

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 336, పేజీలు : 12 వెల : 6.50



కోర్టులోనే జడ్జిపై దాడిచేసిన నిందితుడు

బెయిలుపై వచ్చిన మోడల్ దారుణ హత్య 5లో


## రాష్ట్రంలో బిసి నాయకత్వాన్ని తయారు చేసింది టిడిపియే

### వైఎస్సార్సీ ప్రభుత్వంలో లబ్ధిపొందింది జగన్ కంపెనీలే

### 'జయహో బిసి' వర్క్‌షాప్‌లో చంద్రబాబు



గురువారం జయహో బిసి కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బిసి నాయకత్వాన్ని తయారుచేసిన ఫ్యాక్టరీ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. టిడిపి యూనివర్సిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలుగా దీర్ఘకాలిక నాయకత్వాన్ని టిడిపి తయారు చేసిందన్నారు.. వెనుకబడిన వర్గాలను పైకి తీసుకురావటమే తన లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ఉన్నతస్థాయిలో ఉండే ప్రతి వందమందిలో యాభై మంది బిసిలే ఉండేలా చేసే బాధ్యత నాది .. అని అన్నారు.. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన 'జయహో బిసి' కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పన్నులరూపంలో జగన్ బలహీన వర్గాల రక్తం తాగుతున్నారన్నారు.. జిఎస్టీనీ మించి అప్పులు చేస్తున్నారని అన్నారు. రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు.. ఈ అప్పులు జగన్ తీరుస్తారా? అని ప్రశినసంచారు.. ఈ అప్పులన్నీ మనమే కట్టాలని, జనాభాలో50 శాతం బలహీనవర్గాలే ఉన్నాయన్నారు.. కాబట్టి రూ.6.5 లక్షల కోట్లు బీసీలే కట్టాలన్నారు. బిసిలకు న్యాయం చేయకపోవటమే కాకుండా చేసిన అప్పులో 50శాతం బిసిల నెత్తిన పెట్టారన్నారు.. నాకు మంచి గుర్తింపు వచ్చింది ≫6



### పూర్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలు సహా అన్ని విద్యాసంస్థల్లో మెరుగైన చర్యలు తీసుకోవాలి

### ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణ: సిఎం జగన్

## విద్యార్థులకు బడులలో మంచి చదువు, ఆరోగ్యం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** పూర్వప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో సహా అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి దృష్టి పెట్టాలనిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు ప్రమాణాలతోకూడిన విద్యతో పాటుగా నాణ్యమైన ఆహారాన్ని,ఆరోగ్యాన్ని అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి సంస్కరణలోను ఉపాధ్యాయుల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలన్నారు. ఆర్థిక కారణాల వల్లనే ఉన్నత విద్యను అందుకోలేక పోయాననే మాట ఏ విద్యార్థి నోట రాకూడదన్నారు. విద్యాశాఖపై సిఎం జగన్ అధికారులనుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. విద్యాశాఖ ఉన్నత యాంత్రాంగంతో సిఎం జగన్‌మాట్లాడుతూ ఇంగ్లీషు మాధ్యమం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణకు అవకాశం కల్పించామన్నారు. ఈ విధానం మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. తద్వారా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు.

ఈ సంస్థలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు. విద్యాసంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు,సలహాలు అవసరమన్నారు. వారు ఇచ్చే ప్రతి సలహా, సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు, వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్లాలన్నారు. స్కూళ్లలో సదుపాయాలపై ≫2


రాజమహేంద్రవరంలో నేటినుంచి అంతర్జాతీయ తెలుగు మహాసభలు 2లో

బద్వేలులో జంట హత్యల కలకలం

పట్టపగలు ఇరువురి దారుణ హత్య 3లో


## ఇద్దరు ఎస్ఐలపై ఎసిబి వల

### దర్శి ఎస్ఐ, సికెపల్లి ఎస్ఐపైల ఆరోపణలు

**దర్శి, జనవరి 4, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా దర్శి ఎస్సైగా పనిచేస్తున్న డి.రామకృష్ణ ఇసిబి అధికారులకు రూ.20వేలు లంచం తీసుకుంటూ గురువారం పట్టుబడ్డాడు. రాష్ట్ర ఎసిబి అధికారి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు దాడి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి పట్టణానికి చెందిన శేషం రమణయ్య, శేషం చిన్న రమణయ్య, శేషం వెంకటేశ్వర్లు 2022లో మర్డర్ కేసులో ముద్దాయిలని, వీరిలో ఇద్దరిపై రౌడీ షీట్ తెరిచారు. రౌడీషీట్ తొలగించాలని 2023 డిసెంబర్ 14వ తేదీన శేషం రమణయ్య హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశానుసారం జిల్లా ఎస్పీ మలికాగర్గ్‌కి ఆదేశాలు వచ్చాయి. దర్శి ఎస్సై రామకృష్ణని కౌంటర్ దాఖలు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నిందితుడు రమణయ్య ఎస్సైని ఆశ్రయించాడు. కౌంటర్ దాఖలు చేయాలంటే రూ.20వేలు ఇవ్వాలని ఎస్సై కోరగా.. లంచం ఇవ్వలేక ఎసిబి డైరక్టర్‌ని రమణయ్య కలవగా, ఎసిబి డైరక్టర్ వద్ద నుండి జిల్లా ఎసిబి అధికారులకి ఆదేశాలు రావడంతో వారు రంగంలోకి దిగారు. గురువారం ఉదయం డబ్బులు తీసుకువచ్చావావని రమణయ్యని ఎస్సై డి.రామకృష్ణ అడిగారు. రమణయ్య ఎస్సైకి రూ.20వేలు నగదును అందజేశారు. ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి నెల్లూరు ఎసిబి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

**చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌పై ఎసిబి దాడులు**

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి పోలీస్ సర్కిల్ పరిధిలోని సికెపల్లి మండల కేంద్రంలో ఉన్న పోలీస్‌స్టేషన్ ఏసిబి అధికారులు గురువారం దాడులు చేశారు. కనగానపల్లి ఎస్సై హానుమంతురెడ్డిని ఏసిబి అధికారులు ఒక కేసుకు సంబంధించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలియవచ్చింది. బాధిత వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు వివరాలు పరిశీలిస్తే.. కనగానపల్లి మండలానికి చెందిన ఒక కులాంతర వివాహం కోసం లక్షలాది రూపాయలు కనగానపల్లి పోలీసులు డిమాండ్ చేయడంతో వరుడు ఎసిబి అధికారులను సంప్రదించినట్లు తెలియవచ్చింది. కనగానపల్లి మండలం రాంపురం గ్రామంలో ప్రేమ వివాహం చేసుకున్న మేజర్ల విషయంలో పోలీసులు నగదు డిమాండ్ చేసినట్లు, ఫార్మాలిటీ ఇవ్వకపోతే ఫోక్సు కేసునమోదు చేస్తాని వరుడుపై పోలీసులు బెదిరింపులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తాము మేజర్‌లము అయినందున డబ్బులు ఎందుకు అడుగుతున్నా రని వరుడు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. మా ఫార్మాలిటీఇస్తే కేసులేకుండా చూస్తామని ప్రతిపాదన పోలీసుల చేయగా బాధితులు ఎసిబి అధికారులను ఆశ్రయించినట్లు తెలియవచ్చింది. బాధిత వరుడు మధ్యవర్తి ద్వారా డబ్బులు ఇచ్చేందుకు సికెపల్లి పోలీస్‌స్టేషన్‌కు గురువారం రాగా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నటు సమాచారం.. పూర్తి వివరాలను పోలీస్ అధికారులు, ఏసిబి అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.


జనం చెంతకే సంక్షేమం.. అర్హతే ప్రామాణికం...

అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరో అవకాశం ఇస్తూ..

..ఇలా ప్రతి యేడూ.. ఏటా రెండు పర్యాయాలు.. జనవరి నుండి జూన్ వరకు అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన వారికి జూన్/జూలైలో.. జూలై నుండి డిసెంబర్ వరకు అందించిన పథకాలకు సంబంధించి మిగిలిపోయిన వారికి డిసెంబర్/జనవరిలో లబ్ధి అందిస్తూ..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

ఆగష్టు, 2023 నుండి డిసెంబర్, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని 68,990 మంది అర్హులకు రూ. 97.76 కోట్లను నేడు బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందించాలన్న తపనతో.. పథకం లబ్ధి అందించిన తర్వాత పొరపాటున ఏ కారణం చేతనైనా మిస్ అయిన వారికి మరో అవకాశం కూడా ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఇలా డిసెంబర్, 2021 (బైయాన్యువల్ పథకం ప్రారంభించిన తేదీ) నుండి ఇప్పటి వరకూ 5 పర్యాయాల్లో అందించిన మొత్తం లబ్ధి రూ.1,744.76 కోట్లు..

**దరఖాస్తు చేసుకోవడం ఎలా ?**

- ఆ 6 నెలల కాలానికి సంబంధించి అందించిన సంక్షేమ పథకాలకు అర్హత ఉండి ఆయా పథకాల లబ్ధి మిస్ అయిన వారికి మరో అవకాశం..
- పథకాల లబ్ధి అందించిన నెలలోపు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి..అవసరమైతే వాలంటీర్ సేవలు వాడుకోవచ్చు లేదా 1902 కి ఫోన్ చేస్తే వారు తగు సూచనలు ఇస్తారు..
- అవసరమైన పత్రాలతో సచివాలయాల్లో అప్లై చేసిన తర్వాత వెరిఫికేషన్ చేసి ఆరు నెలలకోసారి ఆ ఆరు నెలల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి అర్హులకు అందజేత.. ఇలా ఏటా రెండు పర్యాయాలు..!

**లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత**

- సోషల్ ఆడిట్ కోసం గ్రామ/వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన..
- లంచాలకు, కుల, మత, వర్గ, పార్టీల వివక్షకు తావులేకుండా పారదర్శకంగా పథకాల అమలు..
- నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో అర్హులందరికీ పథకాల లబ్ధి..

ఆగష్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా పొరపాటున ఆయా పథకాల లబ్ధి అందుకోలేకపోయిన వారికి జగనన్న ప్రభుత్వం నేడు అందిస్తున్న లబ్ధి వివరాలు..

| పథకం పేరు | ఇప్పటికే లబ్ధి పొందిన వారు | పొరపాటున ఏకారణంచేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య | అలా మిగిలిపోయిన వారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ. లలో) |
|---|---|---|---|
| ఈబీసీ నేస్తం | 4,39,068 | 4,180 | 6,27,00,000 |
| జగనన్న అమ్మ ఒడి | 42,61,965 | 40,616 | 53,06,68,670 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 80,686 | 352 | 84,48,000 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 1,884 | 2,82,60,000 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 2,75,931 | 3,030 | 3,03,00,000 |
| జగనన్న చేదోడు | 3,25,020 | 15,016 | 15,01,60,000 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా | 29,934 | 1,912 | 14,70,95,000 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,23,519 | 2,000 | 2,00,00,000 |
| మొత్తం : | | 68,990 | 97,76,31,670 |

వీటితోపాటు క్రొత్తగా (ఆగష్టు 2023 - డిసెంబర్ 2023 వరకు) అర్హులైన.. 1,17,161మందికి పెన్షన్లు, 6,314 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 1,11,321 మందికి రైస్ కార్డులు, 34,623 మందికి ఇళ్ల పట్టాలను కూడా నేడు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..





జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 55 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా లంచాలకు, వివక్షకు తావు లేకుండా ఇప్పటికే లబ్ధిదారులకు నేరుగా (DBTరూపంలో) అందించిన ఆర్థిక సాయం రూ. 2,46,551 కోట్లు..

డా॥ ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " అర్హులై ఉండి లబ్ధి పొందని వారికి అందిస్తున్న లబ్ధి" ని 5 జనవరి, 2024 ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానెళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్‌ను పరామర్శిస్తున్న సీఎం జగన్

# హైదరాబాద్‌లో కెసిఆర్‌ను పరామర్శించిన సిఎం జగన్

## లోటస్‌పాండ్‌లో తల్లి విజయమ్మతోనూ కాస్సేపు మాటామంతీ

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్త ప్రతినిధి:** బిఆర్ఎస్ వ్యవస్థాపకులు,తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం పరామర్శించారు.గత నెలలో కెసిఆర్ ప్రమాద వశాత్తు బాత్‌రూమ్‌లో జారిపడటంతో ఎడమ తుంటి తీవ్రగాయమైంది.ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేసారు.ఆస్పత్రి నుంచి డిశార్జి అయిన తరువాత బంజార హిల్స్‌లోని నందినగర్‌లోని తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ రోజు ఆయనను పరామర్శించేందుకు విజయవాడ విమానాశ్రయం నుంచి సిఎం జగన్ హైదారాబాద్‌కు ప్రత్యేక విమానంలో బయలు దేరారు. ఉదయం 111.30గంటల ప్రాంతంలో ఆయన బేగంపేట విమానాశ్రయం నుంచి కెసిఆర్ నివాస గృహానికి చేరుకున్నారు.అక్కడ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మాజీ మంత్రి ప్రశాంతరెడ్డి స్వాగతం పలికారు. కెటిర్ జగన్ ఆలింగనం చేసు కుని, తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు సమాచారం. అనంతరం సిఎం జగన్ కేసీఆర్‌ను పరామర్శిం చారు. ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. ఇరువురి నడుమ వ్యక్తిగత అంశాలు మాత్రమే ఎక్కువ చోటు చేసుకున్నట్లు సమాచారం. కెసిఆర్ త్వరగా కొలుకొని క్రియాశీలకం కావాలని సిఎం జగన్ ఆయనతో వ్యాఖ్యానించారు.ఎన్నకల సమయంలో వైఎస్ జగన్ అచితూచి అడుగులు వేయాలని, ప్రజల అండ మీకు దండిగాఉంది కాబట్టి మళ్లీ మీరే సిఎం అవుతారని సిఎం జగన్‌తో కెసిఆర్ వ్యాఖ్యా నించినట్లు సమాచారం. సిఎం అనుసరించి ఆయన వ్యక్తిగత వ్యవహారాల ఇన్‌చార్జీ ఎంఎల్‌సీ తలశిల రఘురామ్, ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కర రెడ్డి, పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి అన్నారు. సిఎం జగన్ అనూహ్యంగా లోటస్‌పాండ్‌లో తన నివాస గృహా నికి వెళ్లారు. అక్కడ తల్లి విజయమ్మను కలుసుకు న్నారు.తల్లితో ఆయన పలు అంశాలు మాట్లాడారు. కుమారుని యోగక్షేమాలను విజయమ్మ సిఎం జగన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయనను ముద్దా డిన విజయమ్మ, కుమారునికౌగలించుకుని భావోద్వే గానిగురయ్యారు. అనంతరంవిజయమ్మ తన కుమా రుడు రాజకీయాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకో వాలని ప్రత్యేకంగా ప్రార్దన చేసారంటు న్నారు.తల్లి విజయమ్మ చేతుల మీదుగానే ఆయన లోటస్‌పాండ్ లోని ఇంట్లోనే లంచ్‌చేసి, అక్కడ సుమారు 40 నిమిషాలు అక్కడగడిపారు. విజయ వాడ బయలు దేరారు.దాదాపు రెండేళ్లుగా ఆయన లోటస్‌పాస్ ఇంటికి రాలేదు.లోటస్ పాండ్‌నుంచి ఆయన బేగంపేటవిమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడ నుంచి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని, తాడేపల్లిలోని నివాసగృహానికి చేరుకున్నారు.

## రాజమహేంద్రవరంలో నేటినుంచి

# అంతర్జాతీయ తెలుగు మహాసభలు



మహాసభల ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న గజల్ శ్రీనివాస్, చైతన్య రాజు తదితరులు

### తెలుగుదనం ఉట్టిపడేలా ఏర్పాట్లు పూర్తి

### సర్వాంగ సుందరంగాతీర్చిదిద్దిన 'గైట్' విద్యార్థులు

### ఏర్పాట్లు పరిశీలించిన గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు

### పలువురు ప్రముఖులకు నేడు పూర్ణకుంభ పురస్కారాల ప్రదానం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, (ప్రభాతవార్త):** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా జనవరి 5 నుంచి 7వ తేదీ వరకూ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్య క్షులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. గైట్ ప్రాంగణంలో తెలుగు మహాసభల నిర్వహణా ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్సీ చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజు, గజల్ శ్రీనివాస్ పరిశీ లించారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే అతిధులకు తగిన ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు. నేటి ఉదయం విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వరూపానం దేంద్ర మహాస్వామి దివ్య ఆశీస్సులతో తెలుగు మహాసభల అంకురార్పణ కార్యక్రమం ప్రారంభ మవుతుంది. గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీ రింగ్ టెక్నాలజీ (గైట్) ప్రాంగణమంతా తెలుగు దనం ఉట్టిపడేలా గైట్ కళాశాలల విద్యార్థులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో గైట్ ప్రాంగణంలో తెలుగు వైభవం సంతరించుకుంది. మహాసభల ప్రారంభోత్సవ సభా వేదికకు రాజరాజ నరేంద్ర వేదికగా నామకరణం చేశారు. తొలిరోజు ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి హాజరవుతున్నారు. సభకు చైతన్యరాజు అధ్యక్షత వహిస్తారు. సభను గజల్ శ్రీనివాస్ నిర్వహిస్తారు. ఉదయం జరిగే ప్రారంభో త్సవ సభకు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర ముఖ్య నాయకులు హాజరవుతారు. సాయంత్రం 5గంటలకు ప్రారంభమయ్యే పూర్ణ కుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా కేంద్ర పర్యావరణ వాతావరణ మంత్రి అశ్విని కుమార్ చౌబే హాజరవుతారు. విశిష్ట అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణమోహన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, తానా అధ్యక్షులు నిరం జన్ శృంగవరపు, బిజెపి జాతీయ నాయకులు సునీల్ దేవదర్, సోము వీర్రాజు హాజరవుతారు. కీర్తిశేషులైన తెలుగు వెలుగుల కుటుంబ సభ్యులు, వారి వారసులకు సంబంధించి 30 మందికి పూర్ణకుంభ పురస్కారాలు ప్రదానం కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభోత్సవం సందర్భంగా గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఉదయం వేమన పద్యాలతో పదివేల మంది విద్యార్థులతో దశ సహస్ర గళా అర్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 72 పాఠశాలల విద్యార్థులతో నేటి రోజున సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహిస్తున్నామని చెప్పారు. రేపు ఒక్క రోజే తెలుగు సాహిత్య ప్రముఖులు, తెలుగు భాషాభిమానులైన 16వేల మంది ప్రతినిధులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గజల్ శ్రీనివాస్ తెలిపారు. నెల్లూరులోని తడ నుంచి శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం వరకు అన్నమయ్య జిల్లా నుంచి రాయలసీమ జిల్లాలు, తెలంగాణ నుంచి ఖమ్మం కొత్తగూడెం సిరిసిల్ల మహబూబాబాద్, హైదరబాద్, హనుమకొండ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ఈ మహాసభలకు తెలుగు భాషాభిమానులు, సాహిత్యవేత్తలు, కవులు, వివిధ రంగాల కళాకారులు తరలివసు న్నారని తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, విశాఖ శారదాపీఠం పీఠాధిపతి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమా నికి చైతన్యరాజు అధ్యక్షత వహిస్తున్నారని, విశిష్ట అతిథులుగా శాసనమండలి చైర్మన్ కోయ్యే మోషన్‌రాజు, మంత్రులు బొత్స సత్యనారాయణ, రోజా సెల్వమణి, కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, బిజెపినేత వారణాసి రామ్ మాధవ్, పూనూరు గౌతమ్‌రెడ్డి, నన్నయ విసికె పద్మరాజు ఇంకా ఎందరో ప్రముఖ నాయకులు, అధికారులు శాసనసభ్యులు, శాసనసమండలి సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. సాయంకాలం జరిగే పూర్ణకుంభ పురస్కారాల సభ జరుగుతుందని తెలిపారు. కీర్తిశేషులైన తెలుగు వెలుగుల కుటుంబ సభ్యులు, మైలవరం సంస్థానా ధీసులు, చింతపల్లి సంస్థానాదీసులు, మహా మహోపాధ్యాయ విశ్వనాథ్ గోపాలకృష్ణ, శలాక రఘునాథశర్మ, జిత్ మోహన్‌మిత్ర, ఎండ్లూరి శివారెడ్డి, రసరాజు, తనికెళ్ల భరణి, కూచిభట్ల ఆనంద ఇలా ఎందరో తెలుగు భాషకి వెలుగులు అందించినటువంటి ఎంతోమంది ఈ పూర్ణ కుంభ పురస్కారాలు అందుకుంటున్నారని తెలిపారు. ప్రజలంతా ఈ తెలుగు మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని గజల్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సలహా మండల సభ్యులు టివిఎస్ సాయిబాబా, సంచాలకులు కేసు రాజు రాంప్రసాద్, రిసెప్షన్ కమిటీ సభ్యులు పురుషోత్తం , గైట్ కాలేజీ రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# త్యాగాలు చేసిన నాయకులను వదులుకోను: సిఎం జగన్

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయం తాను,తన కుటుంబం అటుపోట్లును ఎదుర్కొన్న తనతోనే ఉన్న ఓ ఒక్క నేతను తాను వదులుకునేది లేదని సిఎం వైఎస్‌జగన్ స్పష్టం చేసారు.కేవలం జగన్ సిఎం కావాలని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు నేరవేరాలని మీరు ఎన్నో త్యాగాలు చేసారు,అవి నేను మరవలేనని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. నేను పార్టీలో విజయానికై అభ్యర్థుల విజయాన్ని కాంక్షించి మార్పులు చేస్తున్నా గుర్తించండన్నారు. విజయవాడ పశ్చిమ,సెంట్రల్ ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణు,మల్లాది విష్ణు, తూర్పు నియోజక వర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ ఆయనను కలుసుకున్నారు.

సిఎం జగన్ పార్టీ ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాన్ని తాము గౌరవిస్తామ న్నారు. జగన్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. ఆయన మాటలు,నిర్ణయాలు శిరో ధార్యం అని స్పష్టీకించారు.సిఎం జగన్ వారితో మాట్లాడుతూ విష్ణు అన్న నాన్నగారి దగ్గర నుంచి తనకు తన కుటుంబానికి సన్నిహితుడన్నారు. ఆయన సెంట్రల్ సీటు ఆపానంటే,ఆయన సమ ర్థుడు కాదని అర్థం కాదన్నారు.అన్నకు మంచి బాధ్యత అప్పగిస్తున్నాని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ పర్యాయం మైనార్టీలకు ప్రాతి నిధ్యం ఇవ్వాలనే ఆకాంక్షతోనే పశ్చిమ నియోజక వర్గాన్ని మైనార్టీకి కేటాయిం చినట్లు వివరించారు.

సెంట్రల్ వెల్లంపల్లికి ఇచ్చానన్నారు.పార్టీని ఈ పర్యాయం తూర్పులో ఘన విజయం సాధించే దిశలో వ్యూహాత్మక వ్యవహరించాలని అవినాష్‌ను ఆదేశించారు.

పార్టీ తీసుకునే నిర్ణయాల వల్ల ఎవ్వరికి అన్యాయం జరుగదు.మన మంచి పోజిషన్‌లో ఉన్నారు, ప్రజలను మనలను విశ్వసిస్తున్నారు. మనం ప్రజల ను నమ్ముతున్నారు.మనం మనం కోసమే పని చేస్తామన్నారు. జగనన్న నేతగా నిలబడ టానికి సహకరించిన ఎవ్వరిని మరిచిపోలేదన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు -760

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 760 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,15, 843కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,78,047మంది కోలుకోగా 4,423 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
నవమి రా. 11.47, చిత్త రా. 7.49
వ.రా. 1.47-3.29,దు.ఉ. 8.59-9.43
(2) మ. 12.42-1.26, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ. 10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణవత్తిడులు తీరుతాయి.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**మిథునం:** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపరుస్తాయి

**కర్కాటకం:** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. రుణబాధలు పెరుగుతాయి. దైవదర్శనం.

**సింహం:** వైద్య, పారిశ్రామిక రంగాలలోని వారికి పరీక్షా కాలంగా వుంటుంది.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు.

**తుల:** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగుతుంది. వస్తులాభం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. ధనలాభం

**మకరం:** రుణ బాధలు కొంతవరకు తీరుతాయి. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం:** అంతర్గత శత్రువులు అధికమవుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్



గురువారం న్యూఢిల్లీలో శ్రీమతి సోనియాగాంధీని కలుసుకున్న వైఎస్ షర్మిల

# మంచి చదువు, ఆరోగ్యం

≫ ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు. ప్రతి స్కూళ్ళో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రతి పాఠశాలల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు.ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.తద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు.ఇంగ్లీషు ఉచ్చారణ,భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు.పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామని, వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థులతో మూడు ఇంగ్లీషు పదాలపై అర్ధవంతంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ పదాల ఉచ్చరణతో పాటుగా విద్యార్థులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో, ఉపయోగించకూడదో తెలపాలన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా స్కూళ్ల మ్యాపింగ్ చేయాలన్నారు.మన రాష్ట్రంలో 1092 పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ ఇవ్వడం ఒక చరిత్రాత్మకంశంగా సిఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. టీచర్లుకు శిక్షణ ఇస్తున్న డైట్ సంస్థల సమర్థత పెంచాలన్నారు..గోరుముద్ద(మధ్యాహ్న భోజనం) పథకంపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు నిత్యపర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు.అవసరమైతే వారు ఆయా పాఠశాలలకు ఆకస్మికంగా వెళ్లి విద్యార్థుల మధ్య కూర్చుని భోజనం చేయాలన్నారు,.విద్యార్థులకు మంచి సదుపాయాలు.నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు.పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన,మంచి మధ్యాహ్న భోజనం,మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి అంశంపై ఉపాధ్యాయుల,ప్రధానోపాధ్యాయుల,విద్యాకమిటీల పర్యవేక్షణ ఉండాలన్నారు.మనింట్లో మరుగుదొడ్డు ఎలా మంచిగా ఉండాలనుకుంటామో పాఠశాలల్లో టాయిలెట్స్ సరిగ్గా ఉండాలన్నారు.ఆ దిశలో పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు,స్వచ్ఛ,పరిశుభ్రతపై విద్యార్థికి అవగాహన అవసరమన్నారు. గోరుముద్ద( మధ్యాహ్న భోజనం) కార్యక్రమంపై ఉపాధ్యాయులు,కమిటీలు పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం లభిస్తోంది లేనిది గమనించాలన్నారు.ఈ విషయంలో మంచి ఫీడ్ బ్యాక్ ఉండాలన్నారు.విద్యార్థులు,వారి తల్లులు భోజనం నాణ్యతపై ఇచ్చే సూచనలను,ఫిర్యాదులను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.లెర్న్ టు లెర్న్ కాన్సెప్టును పాఠ్యప్రణాళికలో చేరాలనా న్నరు.ఇంటర్నెట్,ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా విద్యార్థులు నేర్చుకోవాలన్నారు,వారు మరల ఇతరులకు నేర్పించాలన్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:04/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 576761
2nd Prize Rs.7000/- 14547
3rd Prize Rs.3500/-
02150 06754 16295 19120 31982
36077 55182 76878 82734 88453
4th Prize Rs.200/-
1596 1789 1973 3686 4488 6035 7143
8008 8098 9958
5th Prize Rs.100/-
1204 1686 2183 2464 3274 4238 5774
5789 6217 7083
6th Prize Rs.50/-
0067 1474 3329 4546 5768 7086 8907
0389 1535 3378 4697 5897 7148 9110
0500 1608 3546 4706 5965 7432 9143
0511 1859 3652 4729 6005 7497 9326
0644 1866 3660 4735 6209 7620 9376
0820 1891 3721 4742 6325 7852 9425
0823 1936 3778 4804 6397 7935 9475
0891 2051 3974 4958 6407 8180 9482
1008 2074 3989 4968 6420 8304 9610
1150 2255 4105 5010 6475 8326 9980
1180 2298 4227 5057 6513 8342
1277 2593 4248 5088 6608 8504
1318 2607 4354 5323 6789 8601
1356 2705 4513 5474 6869 8618
1456 3110 4515 5746 6977 8842

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 259868
2nd Prize Rs.7000/- 34705
3rd Prize Rs.3500/-
01862 03496 03773 35671 39571
40389 62403 67342 78195 95267
4th Prize Rs.200/-
1279 1281 2423 3508 5344 5534 6367
6601 6731 9769
5th Prize Rs.100/-
1567 2286 2932 3126 3854 4049 4606
4777 7550 9130
6th Prize Rs.50/-
0079 2053 3471 4846 6863 8052 9234
0134 2109 3540 4848 6994 8097 9244
0262 2140 3587 5287 7097 8101 9403
0532 2147 3597 5341 7107 8174 9505
0536 2265 3717 5588 7112 8203 9613
0918 2407 3752 5598 7151 8332 9652
1311 2464 4009 5869 7181 8429 9680
1343 2498 4120 6008 7317 8748 9759
1514 3030 4172 6122 7515 8791 9770
1534 3115 4223 6211 7777 8814 9789
1686 3154 4370 6224 7867 8825
1708 3232 4488 6284 7876 8868
1879 3290 4533 6464 7917 8887
1980 3328 4628 6716 7960 8916
2050 3394 4837 6808 7981 9103

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:04/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 398383
2nd Prize Rs.7000/- 86781
3rd Prize Rs.3500/-
11637 25863 33093 46979 47374
61600 65154 73728 87684 98408
4th Prize Rs.200/-
0255 1966 3584 4147 4533 4710 5548
5806 7792 7948
5th Prize Rs.100/-
1700 3508 4366 4432 5814 5842 6092
6398 7477 9828
6th Prize Rs.50/-
0153 1837 3265 4631 6570 7577 9374
0197 2018 3391 4663 6702 7698 9395
0262 2035 3456 4801 6756 7882 9416
0413 2142 3548 5073 6805 8040 9457
0693 2263 3702 5105 6877 8077 9550
0808 2505 3822 5129 6913 8326 9592
0871 2541 3971 5300 6962 8385 9767
0990 2552 4182 5374 6999 8473 9813
1062 2613 4198 5542 7019 8619 9966
1241 2616 4270 5683 7039 8835 9993
1294 2717 4355 6097 7267 8927
1416 2910 4364 6123 7278 9205
1439 2927 4404 6442 7322 9289
1520 2951 4527 6503 7326 9290
1649 3085 4578 6538 7348 9317

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 189952
2nd Prize Rs.7000/- 57412
3rd Prize Rs.3500/-
29323 29885 30741 32338 35061
39479 70679 78237 82105 96802
4th Prize Rs.200/-
0585 1425 2342 4032 4685 5201 5672
7594 8321 9735
5th Prize Rs.100/-
0621 2169 4242 4276 5015 5459 5510
5955 8426 9926
6th Prize Rs.50/-
0106 1552 3278 4835 5666 7093 8978
0229 1690 3327 4848 5682 7861 9108
0234 1841 3363 4959 5721 7926 9197
0276 2036 3498 5038 5815 7944 9251
0397 2091 3665 5043 5870 7994 9306
0601 2172 3722 5068 6073 8238 9451
0772 2297 3847 5134 6081 8267 9468
0831 2392 3860 5306 6393 8329 9472
0853 2598 3871 5317 6489 8401 9568
0974 2685 3875 5350 6646 8536 9971
1048 2757 4039 5381 6716 8763
1068 3114 4097 5396 6717 8795
1132 3133 4613 5397 6744 8841
1195 3147 4790 5403 6890 8870
1507 3216 4828 5411 7091 8943

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:04/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 949135
2nd Prize Rs.7000/- 49770
3rd Prize Rs.3500/-
04009 25070 32016 36018 48461
55078 57703 92574 99515 99597
4th Prize Rs.200/-
0559 2938 3876 3878 5063 5211 6317
7766 8025 9891
5th Prize Rs.100/-
0250 0262 1618 1781 2230 4355 5832
6061 8349 8725
6th Prize Rs.50/-
0016 1284 3400 4604 5621 6842 8582
0046 1492 3448 4623 5648 6885 8688
0165 1566 3465 4693 5708 6893 8698
0184 1697 3710 4810 5845 6922 9011
0199 1707 3824 4934 5991 6953 9530
0247 1709 3932 4968 6026 7150 9551
0273 1865 3942 5025 6068 7177 9560
0390 2122 4001 5053 6231 7229 9618
0701 2254 4085 5056 6389 7448 9893
0731 2407 4091 5249 6457 7636 9936
0747 2590 4144 5284 6503 7812
0765 2615 4255 5309 6557 7831
0781 2741 4330 5319 6572 7951
0930 3153 4440 5375 6745 8174
1035 3267 4484 5613 6834 8206

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 417503
2nd Prize Rs.7000/- 74324
3rd Prize Rs.3500/-
09881 12792 36585 47628 52771
54593 76060 90949 94811 99152
4th Prize Rs.200/-
0407 1100 1437 3031 4209 4513 6277
7844 8114 9414
5th Prize Rs.100/-
0286 1922 2058 2175 3145 4884 5095
5490 8142 9307
6th Prize Rs.50/-
0049 1727 3097 4648 5602 6678 8974
0065 1858 3114 4778 5623 6721 8990
0128 1881 3320 4826 5915 6724 9043
0209 1885 3501 4918 5947 6824 9088
0338 1961 3645 4931 5984 7031 9139
0497 1977 3731 5031 6017 7046 9601
0559 2204 3732 5049 6045 7456 9645
0578 2213 3736 5097 6059 7498 9823
0645 2361 3835 5241 6190 7504 9852
0953 2446 3908 5261 6217 7567 9917
1167 2464 3980 5309 6415 7671
1188 2470 4013 5419 6456 8085
1652 2745 4181 5468 6560 8324
1661 2870 4254 5527 6588 8397
1668 2956 4360 5572 6621 8901

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:04/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 745205
2nd Prize Rs.7000/- 63890
3rd Prize Rs.3500/-
04957 07118 17408 24666 34275
51581 55774 64543 65138 82680
4th Prize Rs.200/-
0489 0826 1913 3160 3287 3505 4432
5894 7337 9094
5th Prize Rs.100/-
1184 1912 2365 3019 4278 5231 5776
7192 7844 9975
6th Prize Rs.50/-
0121 1945 3474 5583 6814 8184 9404
0141 2013 3495 5647 6854 8215 9435
0254 2091 3588 5682 6895 8268 9499
0327 2107 3608 6034 6990 8333 9578
0334 2247 3695 6176 7244 8341 9608
0703 2265 3926 6208 7271 8350 9613
0858 2382 3948 6263 7445 8634 9614
0874 2432 4031 6326 7500 8700 9659
1017 2530 4681 6333 7506 8750 9832
1058 2579 4802 6523 7525 8803 9920
1161 2652 4922 6545 7591 8864
1323 2988 4971 6629 7735 9008
1324 3000 5160 6650 7931 9250
1439 3146 5184 6761 8053 9340
1534 3157 5434 6786 8059 9379

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 863272
2nd Prize Rs.7000/- 69230
3rd Prize Rs.3500/-
00738 30019 34252 38788 41818
46092 58209 59702 71201 82015
4th Prize Rs.200/-
0061 1522 2280 2524 4097 5015 5533
7135 8428 9213
5th Prize Rs.100/-
0908 1704 3347 3417 5624 6591 7865
7958 8082 8925
6th Prize Rs.50/-
0011 1480 2624 3939 5467 7503 8619
0124 1631 2681 4161 5643 7611 8875
0218 1707 2762 4171 5734 7617 8930
0255 1718 2858 4250 5744 7697 9125
0449 1804 2949 4348 5854 7699 9221
0525 1845 3032 4455 6030 7918 9273
0570 1947 3213 4500 6173 8061 9292
0755 2254 3265 4507 6635 8123 9751
0847 2283 3411 4570 6860 8172 9933
1052 2328 3482 4595 6868 8174 9987
1128 2392 3595 4607 6951 8275
1227 2453 3694 5137 6984 8303
1281 2489 3708 5312 7129 8375
1371 2553 3833 5321 7138 8390
1392 2607 3937 5422 7373 8519

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:04/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 645501
2nd Prize Rs.7000/- 32846
3rd Prize Rs.3500/-
14181 21321 24193 25254 52130
57479 70967 77518 88515 93447
4th Prize Rs.200/-
1779 2364 2841 3179 4012 4366 5999
7234 8511 8763
5th Prize Rs.100/-
0606 0792 2414 3523 4242 5936 7309
7340 9583 9634
6th Prize Rs.50/-
0060 1473 2954 4320 5934 7239 9178
0092 1535 3043 4359 5963 7246 9204
0093 1632 3077 4867 6022 7502 9370
0118 1703 3204 4882 6163 7521 9403
0174 1723 3261 5039 6204 7709 9596
0175 1904 3412 5115 6313 7725 9623
0225 1906 3471 5250 6355 8096 9645
0289 2099 3604 5279 6452 8136 9698
0394 2258 3974 5290 6526 8218 9720
0404 2491 4111 5445 6560 8436 9938
0620 2548 4116 5476 6621 8607
0689 2666 4156 5528 6639 8769
0952 2674 4175 5625 6744 8975
0978 2694 4251 5697 7083 9014
0996 2792 4259 5804 7205 9056

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 172737
2nd Prize Rs.7000/- 43983
3rd Prize Rs.3500/-
32802 39758 45750 56252 57110
68529 76901 78615 97674 98199
4th Prize Rs.200/-
0493 1549 2531 2705 2835 5884 6159
6504 7032 7097
5th Prize Rs.100/-
0559 2571 2591 2597 3218 4283 6393
6773 8033 9664
6th Prize Rs.50/-
0147 1446 2854 4065 5402 6673 8594
0155 1465 2888 4103 5498 7163 8640
0247 1471 3129 4291 5512 7308 8951
0305 1550 3325 4314 5572 7646 9254
0509 1641 3351 4469 5771 7689 9365
0613 1706 3574 4474 5783 7790 9399
0632 1796 3584 4606 5789 7800 9435
0671 1922 3616 4643 5791 7804 9486
0933 1993 3693 4733 5883 8074 9684
1090 2012 3855 4781 6048 8254 9879
1156 2051 3857 4854 6088 8273
1195 2295 3872 5050 6207 8306
1293 2547 3911 5240 6477 8319
1297 2610 3970 5268 6616 8424
1347 2820 4046 5303 6631 8439

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:04/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 564316
2nd Prize Rs.7000/- 86202
3rd Prize Rs.3500/-
18547 29252 31385 42623 53756
64935 75461 75749 86796 97481
4th Prize Rs.200/-
2149 2639 2870 3453 5559 6076 6317
6516 7078 9517
5th Prize Rs.100/-
2115 2792 2803 3447 3586 4642 4750
7512 8160 8452
6th Prize Rs.50/-
0141 1535 2721 3700 4921 6765 8694
0144 1591 2760 3776 4924 6866 8770
0172 1636 3034 3790 4965 7073 8788
0393 1689 3064 3925 5064 7200 9236
0558 1773 3186 4018 5153 7398 9379
0571 1856 3235 4037 5487 7483 9420
0647 1861 3282 4125 5752 7621 9558
0667 2058 3412 4281 5780 7761 9723
0759 2172 3417 4294 5999 7768 9732
0888 2266 3443 4327 6199 7977 9944
0960 2293 3450 4369 6229 8077
1100 2299 3457 4598 6542 8359
1168 2547 3470 4635 6579 8428
1191 2638 3491 4755 6650 8577
1208 2711 3517 4775 6693 8652

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 728305
2nd Prize Rs.7000/- 85168
3rd Prize Rs.3500/-
17795 28703 39593 41824 52906
63362 74567 85720 96308 96857
4th Prize Rs.200/-
1095 1470 5681 6021 6994 7188 7230
7411 8948 9376
5th Prize Rs.100/-
0091 0142 0717 1214 1538 5653 6014
6090 6258 8233
6th Prize Rs.50/-
0010 2025 3973 5598 7049 8022 9102
0251 2277 3998 5727 7069 8054 9179
0472 2309 4352 5821 7088 8138 9194
0543 2653 4408 5948 7202 8139 9410
0818 3026 4705 5968 7271 8284 9565
0883 3121 4808 6046 7315 8499 9692
1009 3131 4868 6103 7467 8557 9701
1129 3216 4932 6152 7527 8562 9783
1205 3246 4947 6447 7551 8578 9791
1261 3566 5080 6457 7561 8671 9809
1370 3623 5224 6614 7621 8777
1412 3704 5235 6656 7776 8866
1491 3784 5495 6681 7956 8932
1562 3812 5588 6801 7964 9058
1581 3939 5596 7048 7983 9096

# హార్బర్ నిర్మాణ వేగాన్ని పెంచాలి

## - మత్స్యకారుల సమస్యలపై పూర్తిస్థాయి అధ్యయనం
## - కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తమ్ రూపాల
## - రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు



ప్రధానమంత్రి మత్స్యయోజన పథకంలో మంజూరైన వాహనాన్ని లబ్ధిదారునికి అందచేస్తున్న దృశ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ఉప్పాడ, అమీనాబాద్ తీర ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మేజర్ హార్బర్ నిర్మాణ పనులను వేగవంతం చేయవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్త్మ్ రూపాల అన్నారు. పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని అమీనాబాదు తీర ప్రాంతంలో గురువారం మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగర పరిక్రమ ఫేజ్ 10 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాణంలో ఉన్న హార్బర్‌ను పరిశీలించారు. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో మంజూరైన వాహనాన్ని లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉంది. మత్స్యకారుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి సాగర పరిక్రమ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. స్థానిక మత్స్యకార ప్రజా ప్రతినిధులు, అధికారులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. తీర ప్రాంతం మత్స్యకార గృహాలు రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సాధ్యమైనంత తొందరగా బీచ్ రోడ్డు పటిష్టతకు, మత్స్యకార గృహాల రక్షణకు చర్యలు తీసుకోకపోతే ఇంకా నష్టపోయే అవకాశం ఉందన్నారు. హార్బర్ నిర్మాణ పనులు మరింత వేగంగా జరిగేలా భారత ప్రభుత్వానికి నివేదిస్తానని తెలియజేశారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థలలోనే కాకుండా పార్లమెంట్లో కూడా 50శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేశారన్నారు. హార్బర్, కెఎస్ఈజెడ్, మత్స్యకారుల సమస్యలను భారత ప్రభుత్వానికి వివరించి చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు, అభిప్రాయాలు, వారి జీవన విధానం, జీవన ప్రమాణాలు మెరుగుపరచటానికి, మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి వాటిని పరిష్కరించే విధంగా కృషిచేయాలని కేంద్రమంత్రిని కోరారు. సంబంధిత మంత్రితత్వశాఖ ఎన్విరాన్మెంట్ అండ్ సైన్స్ శాఖతో డిపిఆర్ తయారు చేయించి 7 కిలోమీటర్ల జియో ట్యూబ్ నిర్మాణానికి సుమారు రూ.152 కోట్లు మంజూరు అయ్యేలాగా కృషి చేయాలని కోరారు. ఎంపీ వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ ఉప్పాడ- కాకినాడ బీచ్ రోడ్డు, ఉప్పాడ, కోనపాపేట మత్స్యకార గృహాల రక్షణకు చర్యలు తీసుకోకపోతే కనుమరుగయ్యే ప్రమాదం ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ బాబు, కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్, కేంద్ర మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నీతు కుమారి, రాష్ట్ర మధ్య శాఖ జాయింట్ డైరెక్టర్ వివి రావు ఉన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపడుతుంది

## - షర్మిల పార్టీలోకి రావడం శుభపరిణామం

**తిరుపతి,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాష్ట్రం తరువాత తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంచేపట్టినట్లే 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు జోస్యం చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి ఆశయాలకు విరుద్ధంగా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు.

తండ్రికి తగ్గ తనయుడిగా గాకుండా స్వలాభం కోసం రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని దుయ్యబట్టారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామమని పేర్కొంటూ గురువారం ఉదయం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తిరుపతి జిల్లా ఛైర్మన్ శివశంకర్,కాంగ్రెస్ నాయకులు వై.సుబ్రమణ్యం, సోమశేఖర్,సత్యమూర్తి, ధనంజయ్ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఏపిలో షర్మిల కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేదిశగా అడుగులేస్తారని, ఆమె రాక దోహదం చేస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు, బడుగుబలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే న్యాయం చేస్తుందని చిట్టిబాబు అన్నారు.

# బద్వేలులో జంట హత్యల కలకలం

## పట్టపగలు ఇరువురి దారుణహత్య

**బద్వేలు, జనవరి4 (ప్రభాతవార్త ):** కడప జిల్లా బద్వేలులో జంట హత్యలు కలకలం రేపాయి. పట్టపగలు నడిరోడ్డు మీద ఇరువురి దారుణహత్య పట్టణ ప్రజలను కలిచివేసింది. చిన్నపాటి గొడవ చిలికిచిలికి గాలివానలా మారి హత్యకు దారితీసే పరిస్తితి ఏర్పడింది. బద్వేలు పట్టణంలోని సుమిత్రానగర్‌కు చెందిన లకిడి విజయభాస్కర్ , వారి కుమారులు ప్రమోద్, తనుష్‌లు గాంధీనగర్‌కు చెందిన ప్రశాంత్ , సాయికుమార్ ల మధ్య డిసెంబర్ 31వ తేదిన చిన్న పాటి గొడవ చోటు చేసుకుంది. తర్వాత గొడవ ఘర్షణకు దారితీసింది. గురువారం మార్కెట్‌యార్డు వద్ద లకిడి విజయభాస్కర్ కుమారుడైన ప్రమోద్, తనుష్‌లను ప్రశాంత , సాయికుమార్‌లు కొట్టినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన ఇరువురు తండ్రి లకిడి విజయభాస్కర్‌కు సమాచాంర తెలపడంతో మధ్యాహ్న సమయంలో ప్రశాంత్, సాయికుమార్లఉ ఎరుకల వీధి ఎదురుగా ఉన్న టీ బంక్ వద్ద ఉండగా లకిడి విజయభాస్కర్ వారి కుమారులతో ఆటోలో అక్కడికి చేరుకుని గొడవ పడ్డారు. ముందుగానే పథకం ప్రకారం గొడవ జరుగుతుందని భావించిన ప్రశాంత్, సాయికుమార్ అనే అన్నదమ్ములు పిడిబాకును దగ్గర ఉంచుకుని మత్తులో ఉన్నట్లు సమాచారం. లకిడి విజయభాస్కర్ వారి కుమారులు ప్రశాంత్, సాయికుమార్ లమధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణలో మొదటగా ప్రశాంత్‌పై లకిడి విజయ్ దాడిచే చేయగా వారు దగ్గరున్న కత్తిని తీసి పొడిచే ప్రయత్నం చేస్తుండగా పక్కనే ఉన్న బండరాయితో ప్రశాంత్‌ను గట్టిగా కొట్టాడ. కుప్పకూలిన ప్రశాంత్‌పై లకిడి విజయభాస్కర్, కుమార్‌లు దాడి చేసినట్లు సమాచారం. ఇంతలోనే పక్కనే ఉన్న సాయికుమార్ వారి ముగ్గురిని కత్తితో పొడిచే ప్రయత్నం చేస్తుండగా గొడవలో కత్తి కింద పడడంతో తండ్రి లకిడి విజయభాస్కర్‌కు గాయాలు కావడంతో అదిచూసిన కుమారులు ఆవేశానికిలోనై కత్తితో సాయికుమార్‌పై దాడిచేశారు. ఈ దాడిలో ప్రశాంత్ అక్కడికక్కడే కుప్పకూలిపోగా సాయికుమార్ రక్తగాయాల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.ఈ విషయాన్ని గొడవ జరుగుతున్న సమయంలోనే పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి అర్బన్ సీఐ యుగంధర్ చేరుకున్నారు. వెంటనే రక్తగాయాల మధ్య ఉన్న సాయికుమార్‌ను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ప్రశాంత్ మాత్రం అప్పటికే మృతి చెందినట్లు సమాచారం. సాయికుమార్ కూడా ఆసుపత్రికి వెళ్లేలోపే మృతి చెందారు. ఇంత గొడవ జరుగుతున్న సమయంలో ప్రశాంత్ తండ్రి గొడవను ఆపే ప్రయత్నం చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎస్పీ వంశీధర్ గౌడ్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని సంఘటనపై ఆరాతీశారు. అప్పటికే మృతిచెందిన ప్రశాంత్, సాయికుమార్‌లను పరిశీలించి చికిత్స పొందుతున్న లకిడి విజయ్‌ను వారి కుమారులు ప్రమోద్, తనుష్ లను చికిత్స అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

# తిరుమల సమాచారం

## నేటితో ముగియనున్న అధ్యయనోత్సవాలు
## 14నుండి వెంకన్నకు సుప్రభాతసేవ పునరుద్ధరణ



**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర ధనుర్మాసంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ 12వతేదీ నుండి మొదలైన అధ్యయనోత్సవాలు నేటితో ముగియనున్నాయి. వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం పరిపాటి. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మరో 11రోజులు రాపత్తుఅని ,22వరోజు కణ్ణినిన్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజనూత్రాండిగా పిలుస్తారు. 25వరోజు గురువారంతో ముగిశాయి.

కాగా జనవరి 14వతేదీ నుండి తిరిగి ఆలయంలో స్వామివారికి సుప్రభాతసేవ పునరుద్ధరణ జరుగుతుంది.

# వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

## తెలంగాణ ఎమ్మెల్యే గోపీనాథ్



**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే గోపీనాథ్ తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబంతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందరికీ శుభాలు కలగాలి

## -కర్ణాటక దేవాదాయ కమిషనర్ రోహిణిసింధు



**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు, కర్నాటక ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు కర్నాటక దేవాదాయశాఖ కమిషనర్ రోహిణిసింధు తెలిపారు. గురువారం ఉదయం ఆమె తిరుమలకు వచ్చి విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

# శివనామస్మరణతో హోరెత్తిన శోభాయాత్ర

## సంక్రాంతి తరువాత అఖండ పారాయణం



### ఆలయ ఛైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 4 ప్రభాతవార్త:**తిరుపతి కళాక్షేత్రం సారధ్యంలో గురువారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని జీవనది స్వర్ణముఃతీరాన తిరుపతి, చిత్తూరు,నెల్లూరు జిల్లాలకు చెందిన వేలాది మంది కళాకారులు శివయ్య పాదాలచెంతకు అఖండ శోభాయాత్రను నిర్వహించారు.దక్షిణకైలాసం,సద్యోముక్తి దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి శివనామస్మరణతో దద్దరిల్లింది.పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో అఖండ శివనామస్మరణ పారాయణం చేయటానికి అవకాశం కల్పించాలని జానపద వృత్తి కళాకారుల సంఘం, అన్నమయ్య కళాక్షేత్రం కళాకారులు పాల్గొన్నారు. కళాకారులు స్వర్ణముఃతీరాన భారీ ఎత్తున ప్రదర్శనలు జరిపారు. తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని,సనాతన ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేది జానపద,భజన బృందాలే అని వివరించారు.తిరుపతి,చిత్తూరు,నెల్లూరుజిల్లాలో సుమారు 2లక్షల మందికి పైగా భజన బృందాలున్నాయన్నారు. తిరుమలేశుని సన్నిధిలో నిర్వహించే కార్యక్రమాల్లో అవకాశం కల్పిస్తున్నా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో అధికారులు, పాలకులు గుర్తించటం లేదని వాపోయారు.ఆదరణ లేక,ఆదుకునే ప్రభుత్వం, పాలకులు లేక గ్రామీణ కళలు, కళాకారులు అంతరించిపోతున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో నిత్యఅఖండ పారాయణం జరుగుతుందని కానీ ఏడాదికి రూ.150 కోట్లు ఆదాయం ఉన్న శ్రీకాళహస్తిశ్వరాలయంలో ఆఖండ పారాయణానికి అవకాశం కల్పించక పోవటం శోచనీయం అన్నారు.దేవాదాయశాఖ ఆదేశించినా శ్రీకాళహస్తీశ్వరాలయం ఆచరించకపోవటం దారుణమన్నారు.సంప్రదాయ కళలకు జీవం పోయటానికి సంస్కృతిని కాపాడటానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశానికి హాజరైన ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కళాకారుల ఆందోళనలు విమర్శలతో స్పందించి సంక్రాంతి పర్వదినం తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయంలో అఖండ శివనామస్మరణలకు శ్రీకారం చుట్టనున్నారని వివరించారు.స్తానిక జానపద, సంప్రదాయ కళాకారులతో నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని కళాకారులకు భరోసా ఇచ్చారు.అఖండ శివనామస్మరణ పారాయణంలో పాల్గొనే కళాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేసారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగానిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తామని వివరించారు.అఖండ శివనామస్మరణ పారాయణం చేయటం వల్ల కళాకారుల్లో శారీరక,మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అదే విధంగా ఆలయ ప్రతిష్ఠతను మరింత పెంచేందుకు దోహదపడుతుందని శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాల్లో శ్రీపాదచాయ మఠాధిపతి శ్రీపతి స్వామి, కాశీనాయవాశ్రమం పీఠాధిపతి ఆంజనేయస్వామి,జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బబంగారు మురళి, తిరుపతి జిల్లా కన్వీనర్ సంక్రాంతి వెంకటయ్య, కార్యదర్శి గేడి వేణు, చిత్తూరు నెల్లూరు జిల్లాల నుంచి రవికుమార్, రాజేంద్రనాయుడు,వెంకటరమణ,నాగరాజు, శంకరస్వామి, వెంకయ్య,విక్రమ్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సభలకు వచ్చే టీచర్లకు 'ఆన్ డ్యూటీ' సౌకర్యం

## విద్యామంత్రి బొత్స సత్యనారాయణకు ఆంధ్ర సారస్వత పరిషత్ కృతజ్ఞతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, (ప్రభాతవార్త):** ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణని కలిసి తెలుగు మహాసభలకు హాజరు కావడానికి తెలుగు ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ కల్పించమని కోరారు. దానికి మంత్రి బొత్సా సానుకూలంగా స్పందించి అనుమతి ఇవ్వడం జరిగిందని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రవిచంద్ర, నిమ్మగడ్డ సంపత్ కృష్ణ, విద్యాశాఖమంత్రి బొత్సా సత్యనారాయణకు



విద్యాశాఖ సంచాలకులు సురేష్, విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మాదిగలకు ఎస్సీ రిజర్వ్‌స్థానాల్లో సమన్యాయం చేయాలి

## : రాష్ట్ర ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు

**విజయవాడ, జనవరి 4, ప్రభాతువార్త' :** రాబోయే 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీలకు రిజర్వ్‌కాబడిన 29 అసెంబ్లీ స్థానాల్లో 15 సీట్లు మాదిగ, మాదిగ అనుబంధ కులాలైన రెల్లి, బుడగజంగం ఉపకులాలలకు చెరోటి, 13 అసెంబ్లీ స్థానాలు మాదిగలకు కేటాయించాలని ఎపి ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఈనెల 20న కడప మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మాదిగల రాజకీయ సమన్యాయ మహాసభను లక్షలాది మాదిగలతో నిర్వహిస్తున్నామన్నారు. మాదిగల ఓట్లు అత్యధికంగా వున్న చింతలపూడి, సింగనమల, పూతలపట్టు, గోపాలపురం, బద్వేల్, నందికొట్కూరు లాంటి నియోజకవర్గాలను మాల ఉపకులం వారికి కేటాయించడం చాలా దారుణమన్నారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ అధ్యక్షుడు కుందుర్తి సుబ్బారావు, జాతీయనాయకుడు వరదరాజులు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఏసు పోగుబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి మంద నాగమల్లేశ్వరరావు తదితర నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెవెన్యూ టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ సంఘ క్యాలండర్ ఆవిష్కరణ

**అమరావతి, జనవరి 4, ప్రభాతువార్త' :** ఏపిరెవెన్యూ టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ సంఘ క్యాలండర్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. గురువారం సంఘ అధ్యక్షులు జ్యోతుల సూరిబాబు తదితర నేతలు సజ్జల రామకృష్ణారెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రెవెన్యూ జెఏసి ఛైర్మన్ విఎస్ దివాకర్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర,

కోశాధికారి బి లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ రాజేశ్వరి, ఇసి మెంబర్ జి శ్రీనివాసులు రెడ్డి, ఇతర రాష్ట్ర నాయకులు మరియు జిల్లాల నాయకులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# గైట్‌లో ఘనంగా చతుర్వేద మహాయాగం

## - గోవింద నామస్మరణలతో మార్మోగిన ప్రాంగణం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, (ప్రభాతవార్త):** లోకకళ్యాణం, విశ్వశాంతి కోరుతూ టిటిడి ఆధ్వర్యంలో గైట్ ప్రాంగణంలో శ్రీవారి వైభవోత్సవం , చతుర్వేద మహాయాగం వేదపండితుల మంత్రోర్చనలతో, మంగళ వాయిద్యాలు నడుమ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు కెవివి సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) దంపతులు, కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కిరణ్ వర్మ దంపతులు, గైట్ మేనేజింగ్ డైరెక్టర్ శశి కిరణ్ వర్మ దంపతులు, టిటిడి మాజీ ఛైర్మన్ కనుమూరి బాపిరాజు దంపతులు, సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీవారి వైభవోత్సవం, చతుర్వేద మహా యాగాలను ప్రారంభించారు. అనంతరం స్వామికి సు ప్రభాతం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రమానార్చన, నివేదనం, సర్వదర్శనం, తిరుప్పాడ సేవతో పాటుగా శ్రీవారి కళ్యాణోత్సవంను కన్నుల పండువగా తిరుపతి వైఖానస ఆగమ పండితులు దీవి బాలాజీ రంగాచార్యులు పర్యవేక్షణలో జరిపించారు. సాయంత్రం సర్వదర్శనం, శుద్ధి ఏకాంత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నవరం, ద్వారకా తిరుమల నుంచి వచ్చిన రధాలలో కొలువైన సత్యదేవుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లకు ఆయా ఆలయ అర్చకులు పూజాధికాలు నిర్వహించారు. అనంతరం భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. దీంతో గైట్ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బైర్రాజు ప్రసాద్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ ఈలి నాని, ప్రముఖులు డివిబి రాజు, కేశవరాజు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

# షర్మిల కాంగ్రెస్ లోచేరితే ఎవరికి నష్టం లేదు: కొడాలి నాని

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్‌లో వైఎస్ షర్మిల కాం గ్రెస్‌లో చేరితే మాకు జరిగే నష్టం ఏమీ లేదని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించారు.నేడు ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ లో షర్మిల చేరికపై కొడాలి నాని స్పందించారు.షర్మిల కాంగ్రెస్‌లో చేరితే మాకొచ్చే ఇబ్బందేం లేదన్నారు.ఆమె కాంగ్రెస్ లో చేరితే మా ఓటు బ్యాంక్ ఎందుకు చీలుతుందన్నారు. పురంధేశ్వరి బీజేపీలో చేరితే టీడీపీ ఓటు బ్యాంక్ చీలదా? ఏపీలో కాంగ్రెస్‌కు ఒక శాతం ఓటు బ్యాంక్ కూడా లేదు.చంద్రబాబు కుటుంబాల మధ్య చిచ్చు పెడతారుఎవరి తండ్రి చనిపోయినా పిల్లలను చంద్రబాబు బలిచేస్తారన్నారు.



# ధర్మవరంలో పాదయాత్ర ప్రారంభించిన పరిటాల శ్రీరామ్

## - 4 నెలల్లో సమస్యల పరిష్కారానికి తొలి అడుగు పడుతుందని హామీ

**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో** ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణంలో గురువారం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రకు తొలిరోజే మంచి స్పందన కనిపించింది. ధర్మవరానికి ఒక మేనిఫెస్టో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు శ్రీరామ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఇవాళ వెంకటాపురంలోని యల్లమ్మ అమ్మవారి ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిటాల ఘాట్ వద్ద కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి గుట్టకిందపల్లికి వచ్చారు. అక్కడ 40వ వార్డు నుంచి పాదయాత్రను ప్రారంభించారు. శ్రీరామ్ వస్తున్నారని తెలుసుకుని ప్రతి ఇంటా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ హయాంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపామని, ఈ తీర్మానంలో తొలి సంతకం చేసింది మాజీ మంత్రి పరిటాల సునీత అని గుర్తు చేశారు. మీ సామాజిక వర్గానికి ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నేను ఏం చేయమన్నా చేస్తానని, ఈ విషయం చంద్రబాబు వారి దృష్టిలో ఉందని, నా వంతుగా చంద్రబాబు దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తానన్నారు. మరోవైపు తొలి రోజు 8 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ క ఒన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రతిరోజు గుడ్ మార్నింగ్ అంటూ రెండు గంటలపాటు దుయం పూట షో చేస్తుంటారని అన్నారు. ఆయనకు ప్రజా సమస్యల మీద నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎప్పుడో వాటిని పరిష్కరించే వారన్నారు. కానీ ఆయనకు చిత్తశుద్ధి లేని కారణంగానే పాదయాత్ర తొలిరోజే వందలాదిగా విజ్ఞప్తులు, సమస్యలు వినిపిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తాను విన్నానని వాటన్నింటినీ నోట్ చేసుకుని రేపు తెలుగుదేశం పార్టీ తరపున ధర్మవరంకి ఒక మేనిఫెస్టో రూపొందిస్తున్నామన్నారు.

# కొండపై జై దుర్గా శరణుఘోష

## సౌకర్యాలను పరిశీలించిన ఇఓ

**ఇంద్రకీలాద్రి, జనవరి 4, ప్రభాతువార్త' :** బెజవాడ నగరం దుర్గమ్మ భక్తులతో ఎరుపెక్కింది. భవానీ మాల విరమణలు రెండవరోజు గురువారం నాడు పెద్దఎత్తున భవానీలు జైదుర్గా శరణుఘోషతో తరలివచ్చారు. భవానీ మాల విరమణలకు, దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టేఏర్పాట్లు, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ కెఎస్ రామారావు స్వయంగా పరిశీలించారు. క్యూలైన్లు పరిశీలిస్తున్న ఇఓ భక్తులతో ముచ్చటిస్తూ వారికందుతున్న సౌకర్యాలపై తెలుసుకుని ఎప్పటికప్పుడు ఏఇఓలతో, సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. ఇవో కేశఖండనశాల, రైల్వేస్టేషన్‌లోని ప్రసాదం కౌంటరు పరిశీలించారు. అక్కడి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు. అలాగే



ఛైర్మన్ కర్నాటి రాంబాబు వైద్యమందిచటానికి ఏర్పాటు చేసిన సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుని భక్తులకు సరైన సౌకర్యాలందేలా ఆదేశాలిచ్చారు. తదుపరి దేవస్థానం స్టాల్స్‌ను సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

- మొదటిరోజు 70 వేలమంది భక్తులకు దర్శనం:

ఇక భవానీ దీక్షలు విరమణలు ప్రారంభమయిన బుధవారం మొదటిరోజు సుమారు 70 వేలమంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఇఓ కెఎస్ రామారావు మీడియాకు గురువారం నాడు వెల్లడించారు. మొదటిరోజు 3.46లక్షల లడ్డూ ప్రసాదం భక్తులు కొనుగోలు చేశారన్నారు. 17600 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారన్నారు. 16 వే లమంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాన్ని అందజేశామన్నారు.

- ఉదయం 1.30 గంటలకే దర్శనం:

గురువారం నాడు ఉదయం 1.30 గంటలకు దుర్గమ్మ దర్శనం ప్రారంభమవగా అప్పటికే తరలి వచ్చిన భవానీలు క్యూలైన్ల ద్వారా దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున వేచివున్నారు. చివరి రెండు రోజులు లక్ష నుండి లక్షన్నర మంది వరకు భవానీలు తరలి రావచ్చని అంచనాతో ఏర్పాట్లు చేశామని ఇఓ తెలిపారు.

## తోటకు అభినందనలు తెలిపిన ఎంపీటీసీలు, సర్పంచులు.

**గోకవరం జనవరి 4. ప్రభాత వార్త**

జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మాజీ మంత్రి తోట నరసింహా ను గురువారం సాయంత్రం గోకవరం ఎంపీటీసీలు, సర్పంచులు కలిసి అభినందనలు తెలియజేశారు. కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలోని తోట నరసింహం నివాసానికి గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు అందరూ కలిసి తోట నరసింహానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహం విజయానికి మండలంలో ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు అందరూ కలిసి ఆయన గెలిపించుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, సమ్మేటి నాని, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, నరాల శెట్టి నరసయ్య, తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, ఉనుకూరి . ఆసిరమ్మ యేసు రత్నం, మంజూరి . అప్పారావు, సీత దుర్గ, కొత్తపల్లి చిన్నబాబు, ఒక్స్ బోర్డ్ మెంబర్ అలీషా, బి వీరచంద్ర తదితరులు పాల్గొన్నారు




## బ్యారేజ్ రహదారి పనులు వేగవంతం చెయ్యండి:

### కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం బ్యూరో జనవరి 4, ప్రభాతవార్త**

బ్యారేజ్ మరమ్మత్తు పనులను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత స్పష్టం చేశారు. గురువారం ఉదయం ధవళేశ్వరం బ్యారేజ్ పై రూ . 2 కోట్ల ల ప్రతిపాదనలతో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత, జిల్లాలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రహదారి మార్గాలలో ధవళేశ్వరం బ్యారేజ్ ఒకటన్నారు. ఇటీవల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.2 కోట్ల నిధులతో పనులు చేపట్టడం జరిగిందని, ఈ పనులు నాణ్యత కలిగి త్వరిత గతిన పూర్తి చేసేలా ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత కాంట్రాక్టర్ బ్యారేజ్ రహదారి పనులను ఇరువైపులా సమాంతరంగా చేపట్టి నిర్ణీత సమయం లోగా పూర్తి చెయ్యాలని, పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. జనవరి నెలాఖరు నాటికి పూర్తి స్థాయి లో ట్రాఫిక్ కి ఈ మార్గం అందుబాటులోకి తీసుకుని రావాలని పేర్కొన్నారు. కలెక్టర్ పరిశీలన సమయంలో ఇరిగేషన్ ఈ ఈ ఆర్. కాశీ విశ్వేశ్వర రావు, డి ఈ రమేష్, ఏ ఈ సునీల్ , కాంట్రాక్టర్ ఉన్నారు.



## నేటి నుండి గైట్ కాలేజీలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు

- తెలుగుదనం ఉట్టిపడేలా ఏర్పాట్లు పూర్తి
-సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన గైట్ విద్యార్థులు
-ఏర్పాట్లును పరిశీలించిన గజల్ శ్రీనివాస్ , చైతన్య రాజు


మిగతా 8 లో

## విద్యాశాఖా మంత్రి బొత్సా కు ఆంధ్ర సారస్వత పరిషత్ కృతజ్ఞతలు

- తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు
"ఆన్ డ్యూటీ' సౌకర్యం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 4 (ప్రభాతవార్త):**

ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సభ్యులు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ని కలిసి తెలుగు మహాసభలకు హాజరుకావడానికి తెలుగు ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ కల్పించమని కోరారు.దానికి మంత్రి బొత్సా

సానుకూలంగా స్పందించి అనుమతి ఇవ్వడం జరిగిందని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రవిచంద్ర, నిమ్మగడ్డ సంపత్ కృష్ణ విద్యాశాఖా మంత్రి బొత్సా సత్యనారాయణ కు విద్యాశాఖ సంచాలకులు సురేష్ , విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్,ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# హార్బర్ నిర్మాణ వేగాన్ని పెంచాలి

మత్స్యకారుల సమస్యలపై పూర్తిస్థాయి అధ్యయనం
కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల
జియో ట్యూబ్ నిర్మాణానికి సహకరించాలి
రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు

**యు.కొత్తపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :**

కాకినాడ జిల్లా ఉప్పాడ, అమీనాబాద్ తీర ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మేజర్ హార్బర్ నిర్మాణ పనులను వేగవంతం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రుపాలా అన్నారు. పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని అమీనాబాదు తీర ప్రాంతంలో గురువారం మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగర పరిక్రమ ఫేజ్ 10 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాణంలో ఉన్న హార్బర్ ను పరిశీలించారు. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో మంజూరైన వాహనాన్ని లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉంది మత్స్యకారుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి సాగర పరిక్రమ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. స్థానిక మత్స్యకార ప్రజా ప్రతినిధులు, అధికారులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. తీర ప్రాంతం మత్స్యకార గృహాలు రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సాధ్యమైనంత తొందరగా బీచ్ రోడ్డు పటిష్టతకు, మత్స్యకార గృహాల రక్షణకు చర్యలు తీసుకోకపోతే ఇంకా నష్టపోయే అవకాశం ఉందన్నారు. హార్బర్ నిర్మాణ పనులు మరింత వేగంగా జరిగేలా భారత ప్రభుత్వానికి నివేదిస్తానని తెలియజేశారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థలలోనే కాకుండా పార్లమెంట్లో కూడా 50% మహిళా రిజర్వేషన్ అమలు చేశారన్నారు. హార్బర్, కె.ఎస్.ఈ జెడ్, మత్స్యకారుల సమస్యలను భారత ప్రభుత్వానికి వివరించి చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు, అభిప్రాయాలు, వారి జీవన విధానం, జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. సంబంధిత మంత్రిత్వ శాఖ ఎన్విరాన్మెంట్ అండ్ సైన్స్ శాఖతో డి పి ఆర్ తయారు చేయించి 7 కిలోమీటర్ల జియో ట్యూబ్ నిర్మాణానికి సుమారు రూ.152 కోట్లు మంజూరు అయ్యేలాగా కృషి చేయాలని కోరారు. ఎంపీ వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్డు, ఉప్పాడ, కోనపాపేట మత్స్యకార గృహాల రక్షణకు చర్యలు తీసుకోకపోతే కనుమరుగయ్యే ప్రమాదం ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ బాబు, కేంద్ర మత్స్య శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్, కేంద్ర మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నీతు కుమారి, రాష్ట్ర మధ్య శాఖ జాయింట్ డైరెక్టర్ వి వి రావు తదితరులు ఉన్నారు







## గైట్ లో ఘనంగా చతుర్వేద మహాయాగం శ్రీవారి వైభవోత్సవం

-గోవిందనామస్మరణలతో మారుమ్రోగిన ప్రాంగణం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 4 (ప్రభాతవార్త):**

లోక కళ్యాణం, విశ్వశాంతి కోరుతూ టీ.టీ.డీ.ఆధ్వర్యంలో గైట్ ప్రాంగణంలో శ్రీవారి వైభవోత్సవం, చతుర్వేద మహాయాగము వేద పండితుల మంత్రోశ్చరణలతో మంగళ వాయిద్యాలు నడుమ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) దంపతులు, కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కిరణ్ వర్మ దంపతులు, గైట్ మేనేజింగ్ డైరెక్టర్ శశి కిరణ్ వర్మ దంపతులు, టీ.టీ.డీ. మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు దంపతులు, సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీవారి వైభవోత్సవం, చతుర్వేద మహా యాగములను ప్రారంభించారు.అనంతరం స్వామివారికి సుప్రభాతము, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణము,సహస్రనామార్చన, నివేదనము, సర్వదర్శనము, తిరుప్పాడ సేవతో పాటుగా శ్రీవారి కల్యాణోత్సవమును కన్నుల పండుగగా తిరుపతి వైఖానస ఆగమపండితులు దీవి బాలాజీ రంగాచార్యులు పర్యవేక్షణలో జరిపించారు.సాయంత్రం సర్వదర్శనం, శుద్ధి ఏకాంత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నవరం, ద్వారకాతిరుమల నుంచి వచ్చిన రథాలలో కొలువైన సత్యదేవుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లకు ఆయా ఆలయ అర్చకులు పూజాదికాలు నిర్వహించారు.అనంతరం భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో



ద్వాదశ జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేశారు. దీంతో గైట్ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బైర్రాజు ప్రసాద్ రాజు,మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, ప్రముఖులు డిబివి.రాజు,కేశవ రాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అచ్చెన్నాయుడును కలిసిన సత్యప్రభ రాజా

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 4 (ప్రభాతవార్త):**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడును విజయవాడ నివాసంలో మర్యాద పూర్వకంగా ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు..

అంబాజీపేటలో మొక్కలు నాటిన ఎస్టీయూ నాయకులు..

**అంబాజీపేట,జనవరి 4, ప్రభాతవార్త..**

పచ్చని చెట్లు... ప్రగతికి మెట్లు.. అని, పచ్చని చెట్ల ద్వారా వీచే స్వచ్ఛమైన గాలి ప్రశాంతతతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఎస్ టి యు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు పాతంశెట్టి దొరబాబు, ఫ్యాప్టో చైర్మన్ నాగిరెడ్డి శివప్రసాద్ లు అన్నారు. ఎస్ టి యు వజ్రోత్సవాల సందర్భంగా లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని అంబాజీపేటలో గురువారం చేపట్టారు. దీంట్లో భాగంగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయం, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధిలో భాగంగా పచ్చని చెట్లను పెకిలించి వేస్తున్నారని, దానితో వాతావరణ సమతుల్యం దెబ్బతిని ప్రాణకోటి రోగాల పాలవుతుందన్నారు. ఎస్ టి యు వజ్రోత్సవాలను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్టీయూ నాయకులు తెలిపారు. ఎస్ టి యు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.వి.సతీష్, ఎం.ఎస్. ప్రకాశరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బోనం గంగాధర్, జిల్లా అభయ్ కన్వీనర్ ఎస్.ఎస్.పలమరాజు,జి.వి.వి. నారాయణ ఎండి.ఎన్.ఎం. షరీఫ్, కొంపట్ల సుబ్బారావు, అల్లు వజ్రకుమార్, నల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# లోకానికి వెలుగునిచ్చిన లోకరక్షకుడు..

## అంబాజీపేటలో ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు..

**అంబాజీపేట, జనవరి 4, ప్రభాతవార్త..**

లోకానికి వెలుగునిచ్చిన శాంతికాముకుడు పాపులను రక్షించేందుకే లోకరక్షకుడిగా యేసుక్రీస్తు భూమిపై నడయాడారని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జె.డానియేలు అన్నారు.అంబాజీపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక పాత పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న కాళీ ప్రదేశంలో ఫెలోషిప్ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.లాజర్ అధ్యక్షతన బుధవారం రాత్రి ఐక్య క్రిస్మస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ క్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరికీ మార్గదర్శకమన్నారు. లోకానికి యేసుక్రీస్తు ద్వారా వెలుగు వచ్చిందని ఆ వెలుగును మన జీవితాల్లో ప్రకాశించే విధంగా చూసుకోవాలన్నారు. పలువురు సంఘ కాపరులు యేసుక్రీస్తు పుట్టుకలోని అంతర్యాన్ని వివరించారు.అంతకుముందు దైవజనులు ప్రార్ధనలు చేసి,యేసుక్రీస్తు గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ ధనరాజ్ చికిలే, ఏ.యు.పి.ఎఫ్ ఉపాధ్యక్షులు సీహెచ్.కృపాపాల్, కార్యదర్శి బి.ఆర్.విలియమ్స్, సంయుక్త కార్యదర్శి ఎన్.యేసురత్నం, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కసుమ రత్నం, కె.విజయకుమార్, సీహెచ్.కుణాకర్, కె.మనోహర్, యు.ప్రశాంత్ కుమార్, మండలంలోని వివిధ గ్రామాలనుండి సంఘ విశ్వాసకులు, స్థానికులు పాల్గొన్నారు.



# వేద,పురాణాల్లో సింహరాశి యొక్క సంకేతము కుక్క..

## ..డాక్టర్. ధన్వంతరి నాయుడు.

**అమలాపురం,జనవరి4,ప్రభాతవార్త.**

పృధ్వి, సౌర, సప్తర్షి, ధ్రువనక్షత్ర మండలాలు దాటి ఆపై ఉన్న సిరీస్ లేదా సైరస్ అనబడే కుక్క ఆకృతి కలిగిన నక్షత్ర సముదాయాన్ని డాగ్ స్టార్ అని పిలుస్తారని డాక్టర్ కొమ్ముల ధన్వంతరి నాయుడు తెలిపారు.సైరస్ నక్షత్ర మండలం నుండి ప్రసరించే కిరణాలకు, ప్రకంపనలకు పృథ్వి మీదఉన్న కుక్కలు స్పందిస్తాయని,స్థానిక శ్రీ ఆదిశేష నిలయంలో జరుగుతున్న అఖండ కాలభైరవ హెూమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేవతల వాహనాలు దేవతాశక్తికి వాహకంగా (కండక్టర్) పనిచేస్తాయన్నారు. భైరవుని వాహనం కుక్క అంటే భైరవుని యొక్క దేవతాశక్తికి కుక్క వాహకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆదిగురువు దత్తాత్రేయుడు తన చుట్టూ ఉన్న నాలుగు కుక్కలను తన భక్తులను, శిష్యులను ఉద్ధరించటానికి ఉపయోగించారని, అవదూత పరంపరలో మహాత్ములందరూ కుక్కల సాన్నిహిత్యంతో ఎన్నో మహిమలు చూపేవారని ఆయన వివరించారు.ఒకానొక స్థాయిలో సాధకుడు కుక్కలను ఆకర్షిస్తాడని, కుక్కల ఉనికి సాధకుని చేతనత్వమును ఉన్నతస్థాయికి తీసుకుని వెళ్ళటానికి ఉపయోగ పడుతుందని డా. నాయుడు స్పష్టం చేసారు. కార్యక్రమంలో డాక్టర్ కొమ్ముల ప్రియాంక నాయుడు,అక్షయపాత్ర సభ్యులు పాల్గొన్నారు.



# రాజవొమ్మంగి లో పింఛన్ల పంపిణీకి హాజరైన జనాలు.

## ఇంటి వద్దకే పింఛన్లను అందిస్తున్న చరిత్ర గల ప్రభుత్వం

## : ఒక్క మండలంలో రూ.90 కోట్ల లబ్ది

## : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి.

**రాజవొమ్మంగి, డిసెంబర్ 4, ప్రభాతవార్త.**



అవినీతికి తావు లేకుండా ఇంటి నుండి కాలు బయటకు పెట్టకుండా ఆన్ లైన్ లో ఆర్జీ చేసుకున్న వెంటనే ఇంటి వద్దకే పింఛన్లను అందిస్తున్న చరిత్ర గల ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గురువారం రాజవొమ్మంగిలో మండలపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో యం పి పి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే నూతన పింఛన్లు మంజూరు అయ్యేవన్నారు. ఆ పింఛను కూడా ఎవరైనా పించను లబ్ధిదారుడు చనిపోతేనే నెలల తరబడి ఆశగా ఎదురు చూసేవారని వెల్లడించారు. గత పాలన రాజవొమ్మంగి మండలంలో 5,500 మంది పింఛన్లు పొందగా, నేడు 6,670 మందికి పింఛన్ల లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. నాలుగున్నర యేళ్ల పాలనలో రాజవొమ్మంగి మండలంలో పింఛన్ల కు రూ 90 కోట్లు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు డ్వాక్రా రుణమాఫీ లో భాగంగా 11 మండలాల్లో రూ.80 కోట్లకు ఇప్పటివరకూ రూ.60 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లో 25 యేళ్ళు టిడిపి పాలనకు నేడు వైసీపీ పాలనను ప్రజలు చూశారని ఎమ్మెల్యే తెలిపారు. నూతన పింఛన్లు పత్రాలను ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉజ్వల ఉచిత గ్యాస్ పథకంలో ఇండియన్ గ్యాస్ కు చెందిన 200 మంది గ్యాస్ స్టవ్ లు, గ్యాస్ బండలు, పుస్తకాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యం పి పి గోమ వెంకటలక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్ రాజు, వైస్ యంపిపిలు జుర్రా రాజేశ్వరి, చప్పా సత్యచంద్రరాణి, యం పి డి ఓ యం. విజయ రంగారావు, ఏ పి యం అదినారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసిలు కనిగిరి గంగాదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, కోసూరి చిన్నాలమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, మిరియాల గణిలక్ష్మి,అగూరి సుబ్బలక్ష్మి,మిరియాల సత్యవతి, చీడి శివ, తొంటా, అదిరాజు, సవిరాలు చంద్రుడు, ఉప సర్పంచ్ అధికారి సత్యనారాయణ, లోతా దుర్గ, వైసీపీ నేతలు జుర్రా జాన్ బాబు,చప్పా ప్రసాద్,నాగలాపల్లి కుశరాజు, మంతెన ముసలయ్య, కనిగిరి రాజుబాబు,చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, బొడ్డు వెంకటరమణ కనిగిరి వీరబాబు, సింగిరెడ్డి రవి, అంజిబాబు ,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# యువత కళా రంగంపై ఆసక్తి పెంపొందించుకోవాలి

## నంది అవార్డు గ్రహీత లహరి

**శంకవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త**

నేటి సమాజంలో యువత కళా రంగంపై ఆసక్తి పెంపొందించుకోవాలని నంది అవార్డు గ్రహీత గుడివాడ లహరి పేర్కొన్నారు. గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో రాష్ట్ర చలనచిత్ర టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంది పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో కరీంనగర్ కి చెందిన చైతన్య కళాభారతి కూడా పోటీల్లో పాల్గొంది. చీకటి పువ్వు అనే నాటికలో కథానాయకి పాత్ర పోషించి, పాత్రకే లహరి వన్నె తెచ్చారని చెప్పవచ్చు. ఈ పోటీల్లో ఐదు నాటికలలో పాల్గొని ప్రతిభ కనబరచగా చీకటి పువ్వు లో ప్రదర్శించిన ప్రతిభకు గాను ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా లహరి మాట్లాడుతూ కళా రంగంపై ఆసక్తితో నాటకాల్లో పాల్గొంటూ రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో నిత్యం పాల్గొనడం జరుగుతుందని ,వివిధ అవార్డులు గ్రహించడం కూడా జరిగిందన్నారు. ఈ రంగంపైనే మరింత పట్టు సాధించేందుకు యూనివర్సిటీలో పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ లో పిజి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో వెండితెరతో పాటు బుల్లితెరను కూడా ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని, కళాకారులకు భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉంటుందని, నాటక రంగాలలో ఆశక్తి ఉన్న యువతీ యువకులు యూనివర్సిటీ ద్వారా శిక్షణ పొందవచ్చని ఆమె పేర్కొన్నారు . ఈ అవార్డు రావడం తనకు ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. నంది అవార్డు పొందడంతో గ్రామానికి చెందిన పలువులు కళాకారులు ఆమెను అభినందించారు.



# పేదల సంక్షేమమే జనసేన లక్ష్యం

## -యువ నాయకులు పవన్.

**సీతానగరం జనవరి 4 ప్రబాతవార్త.**

పేదల సంక్షేమమే జనసేన లక్ష్యమని జనసేన నాయకులు తోట పవన్ కుమార్ అన్నారు. మండలంలో చిన్న పండేపూడి ఎస్సీ కాలనీలో జనం కోసం జనసేన మహా పాదయాత్ర నిర్వహించారు. జనసేన ఎన్నికల మేనిఫెస్టో వివరిస్తూ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో పేదలకు సంబంధించి అనేక సమస్యలు గుర్తించి నమోదు చేసుకున్నామని వాటన్నింటినీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో పేదలకు ఉండడానికి ఇల్లు లేవని కాలనీకి డ్రైన్ లు లేవని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరికీ పూర్తి స్థాయిలో అందడంలేదని అన్నారు. ఇప్పటికే తుఫాన్ వచ్చి పలు ఇబ్బందులు పడుతోన్న రైతులు సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన అభ్యర్థి బలరామ కృష్ణ ను గెలిపించడం ద్వారా ప్రజలకు సుపరిపాలన అందిస్తామని పవన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కారిచర్ల విజయ్ శంకర్, రాయపాటి పార్వతి, అరుణ, ఖాతా సత్యనారాయణ, పిండి వివేక్ జనసేన వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్లవరంలో ముగిసిన వికసిత్ భారత సంకల్పయాత్ర

**అల్లవరం, జనవరి 04 (ప్రభాతవార్త) :**

అల్లవరం మండలం వికసిత భారత సంలక్పయాత్ర సదస్సులు గురువారంతో ముగిసాయి. చివరిరోజు ఓడలరేవు, ఎంట్రుకోన గ్రామాలలో గ్రామ సదస్సులను నిర్వహించారు. ఎంట్రుకోనలో సర్పంచి తిక్కిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీడీవో కృష్ణమోహన్ పాల్గొని కేంద్ర అమలుచేస్తున్న వివిధ పథకాలను వివరించారు. రూ.ఐదు లక్షల విలువైన ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం క్యాలండర్ ను ఆవిష్కరించి సదస్సుకు వచ్చిన వారికి అందించారు. అనంతరం ప్రచార రధం నుండి మోడి ప్రసంగంతోపాటు వివిధ పథకాలపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వికసిత భారత సంకల్పయాత్ర ప్రచార రథం కో ఆర్డినేటర్ గనిశెట్టి వెంకటేశ్వారావు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరాజు, ఎపిఎం షేక్ సయ్యద్, పంచాయతీ విస్తరణ అధికారి నిమ్మకాయల చంటి, కార్యదర్శి అడబా శ్రీరామచంద్రమూర్తి, వాసర్ల శ్రీమన్నారాయణ, నవుండ్రు నాగరాజు, ఉల్లింగి ఆనందరావ, వర్రె సూరిబాబు, వంగా దొరయ్యనాయుడు, మట్టపర్తి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పాస్టర్స్ జేపీసీ క్రిస్మస్ వేడుకలు

**రావులపాలెం, జనవరి 04 (ప్రభాతవార్త) :**

రావులపాలెం మండలం ఈతకోట ఒలీవల స్వస్థతశాలలో గురువారం నియోజకవర్గ పాస్టర్స్ జేపీసీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జేపీసీ అధ్యక్షుడు పమ్మి అమృతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సి.హెచ్. మోజెస్, పి.ఎస్.ఎన్ మూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ పాస్టర్ల జే.ఏ.సి ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. క్రీస్తు అనుసరించిన విధానంలో జే.ఏ.సి ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. క్రీస్తు సువార్త ప్రతి వ్యక్తికి అందజేయాలన్నారు. జే.ఏ.సి సభ్యులు పి.మధుబాబు, వై.చినబాబు, యూ. సుందర్ విజయ్, సుగంధరత్నంలు మాట్లాడుతూ దైవ సేవకులకు కష్టం వచ్చినప్పుడు అండగా ఉండడం, ఆపదలో ఆదుకోవడం, దైవ సేవ విస్తృత పరచడం మాత్రమే జే.ఏ.సి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ ఉపాధ్యక్షుడు యూ.ఎనోషు పాల్, వి.డేవిడ్ రాజు, దయాకర్ పాల్, రాజశేఖర్, రాజేష్, ముస్లిమని, జీవన్ ప్రసాద్, దానియేలు, సుందర విజయం, యాకోబు, సత్యానందం, నేరేడు మెల్లి నాగేశ్వరావు, సూర్యప్రకాష్, రొక్కల ఎలీషా, నైనా, నవ్య రావులపాలెం, కొత్తపేట, ఆత్రేయపురం, ఆలమూరు నాలుగు మండలాలు పాస్టర్లు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



# కోరుకొండ లో జనం కోసం జనసేన "మహాపాదయాత్ర"

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 4 (ప్రభాతవార్త):**

జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,కుమార్తె తోట ప్రత్యూష దేవి మండలం కేంద్ర మైన కోరుకొండ లో జనం కోసం జనసేన మహాపాదయాత్రను నిర్వహించారు. జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో కలిసి పాదయాత్రగా గ్రామంలో ప్రతీ ఇంటికీ, ప్రతీ గడపకూ వెళుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, పోకెట్ బ్యాడ్జ్, బొట్టు బిల్ల ప్యాకెట్ అందజేసారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసేన కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.




# విశ్వసనీయత కు జగన్ మారుపేరు....

## తోట పృద్విరాజ్...

**కోనసీమ బ్యూరో జనవరి 4 ప్రభాతవార్త**

ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, విశ్వసనీయతను చాటుకుంటూ నూతన ఏడాది సందర్భంగా 'వైఎస్సార్ పెన్షన్ కానుక' ద్వారా అందించే పింఛన్ మొత్తాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.3,000కి పెంచారని మండపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు తోట పృద్విరాజ్ పేర్కొన్నారు. మండపేట మండలం తాపేశ్వరం, ఇప్పన పాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైయస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంల తోట పృద్విరాజ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎంపీపీ ఉండమట్ల వాసు అధ్యక్షతన సభ జరిగింది. ఏఎంసీ చైర్మన్ సిరిపురం శ్రీనివాస్, జడ్పిటిసి కురుపూడి భవాని రాంబాబు లు ప్రసంగించారు. ఈ సందర్భంగా పృధ్వి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్, నియోజకవర్గంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం పెరిగిన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఐదం రాజు, గ్రామ కార్యదర్శి లు సుబ్బారావు, శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.




# వాలిన వీరబాబు మాతృ మూర్తి మృతి...

## పలువురి సంతాపం...

**కోనసీమ బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త**



మండపేట శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపకుడు వాలిన వీరబాబు మాతృ మూర్తి వాలిన అన్నపూర్ణ(72) గురువారం కన్నుమూశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, దివంగత వాలిన సూర్యభాస్కరరావు సతీమణి అన్నపూర్ణ. ఈమె కు కుమారుడు వాలిన వీరబాబు, కుమార్తె ప్రియదర్శిని (పల్కి) లు వున్నారు. ఈమె మృతి కి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మండపేట పురపాలక సంఘం ఛైర్ పర్సన్ పతివాడ నుక దుర్గా రాణి షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు శివకోటి శేష సుబ్రహ్మణ్యం,పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**మామిడికుదురు.జనవరి04 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని గ్రామాలైన పాశర్లపూడి బాడవ,బి. దొడ్డవరం,పెదపట్నం లంక గ్రామాలకు రేపు ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ పేర్కొన్నారు. నేషనల్ హైవే వారు చెట్లు నరకుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని,కనుక ప్రజలు సహకరించవలసినదిగా ఈ.ఈ.కోరారు.

# అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు

## -ఎమ్మెల్యే తలారి

**గోపాలపురం జనవరి 04, (ప్రభాతవార్త):-**

అర్హులయిన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుకలో భాగంగా రూ.3 వేల వరకు పెంచిన పెన్షన్లను స్థానిక ఏఎంసీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత మంచి సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదని, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో దఫదఫాలుగా 3వేల వరకు పెంచి వాలంటీర్ల ద్వారా తలుపు తట్టి మరి అవ్వాతాతలకు అందజేస్తున్నారని అన్నారు. 59 సంవత్సరాల వయస్సు నిండగానే పెన్షన్ కు అర్హులుగా గుర్తించి వారికి పెన్షన్ మంజూరు చేస్తున్నారన్నారు. తెదేపా హయాంలో పింఛన్ మంజూరు కావాలంటే అప్పటికి తీసుకుంటున్న వారిలో ఎవరైనా చనిపోతేనే కొత్తవారికి మంజూరు చేసే వారని, అదీకాక.. ఆ నాయకులు కనుసన్నలో మెలిగే వారికి మాత్రమే పెన్షన్ లు మంజూరు చేసే వారని అంతటి దౌర్భాగ్య పరిస్థితిని వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తీసివేసి అర్హులైన వారందరికి పెన్షన్లు మంజూరు చేసారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తలారి పేర్కొన్నారు. కాగా, ఇప్పటివరకు గోపాలపురం మండలంలో 9,199 పెన్షన్లు ఇస్తుండగా ప్రస్తుతం కొత్తగా మరో 198 పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, పార్టీ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరావు, మండల నాయకులు దుగ్గిరాల రమేష్ బాబు, దాసరి కుటుంబరావు, శ్యాం సుందర్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, పెన్షన్ లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీ.ఎం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి.

## -ఎమ్మెల్యే జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం,జనవరి 4( ప్రభాత వార్త)**

సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రత్యక్షంగా అందించినందున లబ్ధిదారులు ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కోరారు. ఆయన గురు వా రం ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన సభలో లబ్ధిదారులకు పెంచిన 3 వేల రూపాయల పెన్షన్లు, నూతన ఆరోగ్యశ్రీ కార్డులనుపంపిణీ నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో పెద్ద సంఖ్యలో విచ్చేసిన లబ్ధిదారులు ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల పాలనలో ప్రభుత్వం ప్రజలకు అందించిన మేలును గుర్తించి ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మకుండా ఈ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించి అండదండగా ఉండాలని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థల ను రద్దు చేస్తారని అన్నారు. ఈ సంక్షేమ పథకాలన్నీ బుట్ట దాఖలా చేస్తారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం కొత్త సంవత్సరం మొదట్లో వృద్ధులు, వికలాంగులు కు పెంచిన మూడువేల రూపాయలు పెన్షన్ అందించడం శుభపరిణామం అని అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులు పరిమితి 25 లక్షల వరకు పెంచి 3 వేల 257 వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు కార్పొరేట్,నెట్వర్క్ ఆసుపత్రులు, ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యం పొందిన రోగులకు నెల రోజులకు ఆర్థిక సాయం సైతం అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల మొత్తాలను మరింతగా విస్తరించే అవకాశం ఉందన్నారు. సీఎం మాట ఇస్తే మడమ తిప్పని నేతగా అభివర్ణించారు. జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు,ఎంపీడీవో నాతి బుజ్జి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పి బంగార్రాజు, ఈవో పి ఆర్ డి శ్రీనివాస్, వైద్యాధికారు లు సౌమ్య, హైమ, సూపర్వైజర్ సూర్యనారాయణ,వైయస్సార్సీపి నాయకులు కనుమూరి శ్రీను రాజు, పెద్ద సంఖ్యలో మహిళలు, అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




# ప్రతిభా పరీక్షలో శ్రీ మహతి విజయభేరి.

**సీతానగరం డిసెంబర్ 4 ప్రభాతవార్త.**

సైన్స్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షల్లో కాటవరం శ్రీమహతి విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెట్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీ కి చెందిన సైన్సు ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు నేషనల్ మరియు ఇంటర్నేషనల్ స్థాయిలలో తమ విద్యార్థులు 72 మంది గోల్డ్ మెడల్ సాధించారనీ, 30 మంది విద్యార్థులు లెవెల్ 2కి ఎంపికయ్యారని ఎనిమిది మంది నగదు బహుమతులు సాధించారని అన్నారు. కాంపిటేటివ్ ఒలింపియాడ్ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు మెడల్స్ నగదు బహుమతులు సాధిస్తూ తమ విద్యార్థులు తమ సంస్థను ప్రథమ స్థానంలో నిలబెట్టారని అన్నారు. మెడల్స్ సాధించిన వారిని యాజమాన్యం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# యానాంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**యానం జనవరి 4, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం లూయిస్ బ్రెయిలీ 215 జన్మదిన వేడుకలు ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో నిర్వహించారు. పిల్లలుచే లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ ఇంఛార్జి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అంధుడైవుండి ఎంతోమంది దివ్యాంగులు జీవితంలో వెలుగులు నింపారని చిన్నతనంలోనే ప్రమాదంలో కంటి చూపును కోల్పోయిన తనలాంటి అంధులకు కోసం సులువుగా విద్యను అభ్యసించాలని ఎంతో కష్టపడి బ్రెయిలీలో లిపి తయారు చేసి అంధుల విద్యకు కృషిచేసారని ఆయన కృషి ఫలితమే ఈరోజు ఎంతోమంది అంధులు ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని అలాంటి వారిని దివ్యాంగులు ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఉదయ కుమారి, మహేశ్వరి, సుశీల,తాతారావు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి .

## ఎంపీపీ పర్వత రాజబాబు ...

**శంఖవరం, జనవరి 4 ప్రభాతవార్త**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని

మండల అధ్యక్షులు రాజబాబు కోరారు మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన మండల సమావేశంలో మండల అధ్యక్షులు పర్వత రాజ బాబు మాట్లాడుతూ గ్రామంలో గల సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేసేందుకు ఆయా శాఖల అధికారులతో మమేకమై పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయాలని, గ్రామాభివృద్ధికి అహర్నిశలు పాటుపడాలని సూచించారు.గ్రామాల్లో సంక్రాంతి మరియు వచ్చే వేసవి ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడా పారిశుధ్యం ప్రభలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మంచి నీరు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ప్రయత్నించాలని తెలిపారు. మండల సమావేశానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరవ్వాలని ఈ సమావేశం ద్వారానే గ్రామాల్లో సమస్యలు ప్రజా ప్రతినిధులు ద్వారా తెలుసుకుని పరిష్కారించవచ్చు అని తెలిపారు. మండల అభివృద్ధి అధికారి జి శివరామకృష్ణయ్య మండల బడ్జెట్ ను చదివి వినిపించి 2023-24 సవరణ బడ్జెట్ 25,35000రూపాయలు గానూ 2024-25అంచనా బడ్జెట్ 30,22,500 రూపాయలు గానూ వివరించారు. .ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తురుం మల్లేశ్వరి,ఉపాధ్యాక్షులు ధారా వెంకటరమణ, ఈగల చిన్నములు, మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ , సర్పంచ్ లు సకురు గుర్రాజు,,దూడల రామస్వామి ,కూనిశెట్టి మాణిక్యం, మండల విద్యాశాఖాధికారి యస్ వి రమణ వెలుగు ఎపియమ్ ఏ వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని, సెక్రటరీ ,వాడ్రెవు చక్రవర్తి, సత్య వెంకట్ ,వీరబాబు, శివరామకృష్ణ, శ్రీనివాస్,దుర్గా భవాని, ఎంపీటీసీ లు అడపా వీరబాబు, జీలకర్ర విష్ణు, చొప్ప రాంబాబు, చల్ల సత్య ప్రసాద్, నడిగట్ల నానాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఔట్సోర్సింగ్ సిబ్బంది ఆందోళన

## సంఘీభావం ప్రకటించిన మల్లాడి

**యానం జనవరి 4, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది రెండవ రోజు ఆందోళన కొనసాగించారు. ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్దగురువారం ఆందోళన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) ఆందోళనలో పాల్గొని సంఘీభావం ప్రకటించి ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న 42 మంది సిబ్బందికి 46 నెలలగా ప్రభుత్వం జీతాలు అందించక పోవడం చాలా దారుణమని ప్రభుత్వం వెంటనే స్పందించి వాళ్ళ జీతాల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




# నేటి నుండి గైట్ కాలేజీలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 4 (ప్రభాతవార్త):**

ఆంధ్ర సారస్వత పరిషత్,చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీశ్రీ రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా జనవరి 5 నుంచి 7వ తేదీ వరకూ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్టు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. గైట్ ప్రాంగణంలో తెలుగు మహాసభల నిర్వహణా ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్సీ చైతన్య విద్యా సంస్థల అదినేత చైతన్య రాజు, గజల్ శ్రీనివాస్ పరిశీలించారు.దేశంలోను,రాష్ట్రంలోను వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే అతిధులకు తగిన ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు.నేటి ఉదయం విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో తెలుగు మహాసభల అంకురార్పణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (గైట్) ప్రాంగణమంతా తెలుగు దనం ఉట్టిపడేలా గైట్ కళాశాలల విద్యార్థులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.దీంతో గైట్ ప్రాంగణంలో తెలుగు వైభవం సంతరించుకుంది. మహాసభల ప్రారంభోత్సవ సభా వేదికకు రాజరాజ నరేంద్ర వేదికగా నామకరణం చేశారు. తొలిరోజు ముఖ్యఅతిథిగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి హాజరవుతున్నారు.సభకు చైతన్య రాజు అధ్యక్షత వహిస్తారు.సభను గజల్ శ్రీనివాస్ నిర్వహిస్తారు . ఉదయం జరిగే ప్రారంభోత్సవ సభకు జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు,ఎంపీలు ఇతర ముఖ్య నాయకులు హాజరవుతారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే పూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా కేంద్ర పర్యావరణ వాతావరణ శాఖ మంత్రి అశ్విని కుమార్ చౌబే హాజరవుతారు. విశిష్ట అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణమోహన్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు,బిజెపి జాతీయ నాయకులు సునీల్ దేవదర్,సోము వీర్రాజు హాజరవుతారు.కీర్తిశేషులైన తెలుగు వెలుగుల కుటుంబ సభ్యులు,వారి వారసులకు సంబంధించి 30 మందికి పూర్ణకుంభ పురస్కారాలు ప్రదానం కార్యక్రమం నిర్వహిస్తారు.నేటి నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభోత్సవం సందర్భంగా గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఉదయం వేమన పద్యాలతో పదివేల మంది విద్యార్థులతో దశ సహస్ర గళా అర్చన కార్యక్రమము నిర్వహిస్తున్నామని తెలిపారు.72 పాఠశాలల విద్యార్థులతో నేటి రోజున సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహిస్తున్నామని చెప్పారు. రేపు ఒక్క రోజే తెలుగు సాహిత్య ప్రముఖులు,తెలుగు భాషాభిమానులైన 16 వేల మంది ప్రతినిధులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గజల్ శ్రీనివాస్ తెలిపారు. నెల్లూరు లోని తడ నుంచి శ్రీకాకుళంలోని ఇచ్చాపురం వరకు అన్నమయ్య జిల్లా నుంచి రాయలసీమ జిల్లాలు వారు తెలంగాణ నుంచి ఖమ్మం కొత్తగూడెం సిరిసిల్ల మహబూబాబాద్, హైదరాబాద్, హనుమకొండ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ఈ మహాసభలకు తెలుగు భాషాభిమానులు, సాహిత్యవేతలు, కవులు,వివిధ రంగాల కళాకారులు తరలివస్తున్నారని తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని శ్రీశ్రీశ్రీ స్వరూపానంద్రే0ద్ర సరస్వతి మహాస్వామి, విశాఖ శారదా పీఠం పీఠాధిపతి వారి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి చైతన్య రాజు అధ్యక్షత వహిస్తున్నారని, విశిష్ట అతిథులుగా శాసనమండలి చైర్మన్ కోయ్యే మోషన్ రాజు, మంత్రులు బొత్స సత్యనారాయణ ,రోజా సెల్వమణి , కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత , ఎంపీ మార్గానీ భరత్ , ఎమ్మెల్యే జక్కంపూడి రాజా , బీజేపీ నేత వారణాసి రామ్ మాధవ్ , పూనూరు గౌతమ్ రెడ్డి,నన్నయ్య వీసీ కే పద్మరాజు ఇంకా ఎందరో ప్రముఖ నాయకులు, అధికారులు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. సాయంకాలం జరిగే పూర్ణ కుంభ పురస్కారాల సభ జరుగుతుందని తెలిపారు. కీర్తిశేషులైన తెలుగు వెలుగుల కుటుంబ సభ్యులు, మైలవరం సంస్థనాధీసులు, చింతపల్లి సంస్థానాదీసులు,మహా మహోపాధ్యాయ విశ్వనాథ్ గోపాలకృష్ణ, శలాక రఘునాథ శర్మ , జిత్ మోహన్ మిత్ర , ఎండ్లూరి శివారెడ్డి, రసరాజు , తనికెళ్ల భరణి , కూచిభట్ల ఆనంద ఇలా ఎందరో తెలుగు భాషకి వెలుగులు అందించినటువంటి ఎంతోమంది ఈ పూర్ణ కుంభ పురస్కారాలు అందుకుంటున్నారని తెలిపారు, ప్రజలంతా ఈ తెలుగు మహాసభలుకు హాజరై జయప్రదం చేయాలని గజల్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సలహా మండల సభ్యులు టీవీఎస్ సాయిబాబా , సంచాలకులు కేసు రాజు రాంప్రసాద్ రిసెప్షన్ కమిటీ సభ్యులు పురుషోత్తం గైట్ కాలేజీ రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా న్యూటన్ 381వ జయంతి వేడుకలు

**గండేపల్లి జనవరి 4 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల ప్రాంగణంలో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదిత్య గ్రంథాలయం మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో న్యూటన్ 381 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా"ఆదిరెడ్డి రమేష్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి న్యూటన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ న్యూటన్ ఒక ఆంగ్ల, గణిత, భౌతిక శాస్త్రవేత్త, ఖగోళవేత్త, వేదాంతి, రచయిత ఆయన సహజ తత్వవేత్తగా వర్ణించబడ్డారు అని అన్నారు. అత్యంత ప్రభావవంతమైన శాస్త్రవేత్తలలో ఆయన ఒకరు, శాస్త్రీయ విప్లవంలో కీలకమైన వ్యక్తి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ అఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మరియు లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వారు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేత లైన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్స్ డా" పి. రవికుమార్, కె. మనోజ్ కుమార్ రెడ్డి, డా" జి.రామకృష్ణ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి డా" ఎమ్. రవీంద్ర రెడ్డి వివిధ విభాగాధిపతులు, గ్రంథాలయ అధికారి కె.వి. రమణ, ప్రొఫెసర్ ఉమా ఫణీంద్ర కుమార్, ఫాకల్టీ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



# విద్యావ్యాప్తికి కుంచె కృషి ఆదర్శనీయం..

## ఎమ్మెల్సీ ఐవి.

**అమలాపురం,జనవరి4,ప్రభాతవార్త**

విద్యకున్న విలువలను గుర్తించి విద్యావ్యాప్తికి కృషి చేస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న రమణారావు సేవలు పలువురికి ప్రోత్సాహనీయమని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు.అమలాపురం నియోజకవర్గంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న 3 వేలకు పైగా విద్యార్థులకు యు టి ఎఫ్ ముద్రించిన స్టడి మెటీరియల్ పుస్తకాలను అమలాపురం నియోజకవర్గ వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సాయంతో విద్యార్థులకు సమకూర్చారు.ఈ సందర్భంగా గురువారం అమలాపురం మున్సిపల్ జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం,వి.విజయ కుమారి అధ్యక్షతన శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు,రమణారావు లు స్టడి మెటీరియల్ పుస్తకాలను విద్యార్థులకు అందజేసి పట్టుదలతో చదివి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి ఆర్థికంగా సాయం అందజేసి ఆదుకోవడం అభినందనీయ విషయం అన్నారు.అలాగే పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం విద్యావ్యాప్తి కోసం తనకున్న దానిలో ఖర్చు చేసి అందిస్తున్న సహాయ సహకారాలు పలువురికి ఆదర్శనీయమన్నారు.ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన రానున్న రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.కోవిడ్ సమయంలో లాక్ డౌన్ కారణంగా ఎంతో మంది పేద వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారికి లక్షలాది రూపాయలు వెచ్చించి బియ్యం, నిత్యావసర సరుకులు, కాయగూరలు,భోజనాలు, శానిటైజర్ లు, పిపిఈ కిట్లు, మాస్కులు,మందులు అందించి ఆదుకున్న ఘనత కుంచె కు దక్కుతుందని అన్నారు. రమణారావు మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంను తాను గట్టిగా నమ్మిన వ్యక్తినని అందుకే విద్యా



వ్యాప్తికి విద్యార్థుల ఉన్నతకి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. పుస్తకాలను సమకూర్చిన రమణారావు ను యుటిఎఫ్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి సుబ్బారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారులు జి. సూర్య ప్రకాశం,కె. కిరణ్ బాబు.జి హెచ్ఎం,డి.నాగ సత్యనారాయణ, కోనసీమ జిల్లా కౌన్సిలర్ చంద్రకళ, యూటిఎఫ్ నాయకులు జి.సుబ్రహ్మణ్యం,ఎ.హెచ్, చంద్రసూర్యం,కె ఎన్ వి గౌడ్, కె.సత్యనారయణ తదితరులు దుశ్శాలువాలు కప్పి పూలమాలల తో ఘనంగా సత్కరించారు.

# కోటి మట్టి శివలింగాల తయారీలో కుక్కుటేశ్వర రావు

## -రుద్ర పారాయణం నిర్వహించి వారికి స్వీట్లు అందజేత

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 4 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో కోటి మట్టి శివలింగాల తయారీ జరుగుతుంది. గురువారం కాకినాడ నుంచి చెక్క కుక్కుటేశ్వరరావు(బాబా) ఆధ్వర్యంలో సుమారు 70 మంది భక్తులు విచ్చేసి మట్టి శివలింగాల తయారీలో పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని రుద్ర పారాయణ నిర్వహించి నమకం, చమకం, మంత్రపుష్పం ఆలపించారు.మూడు వేల మందికి స్వీట్లు తీసుకొచ్చి జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, జ్యోతుల అనీష్ నెహ్రూ లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే ఒక అద్భుతం ఘట్టం కోటి మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహించటం జ్యోతుల నెహ్రూ కుటుంబం మహత్తర కార్యాన్ని ఈ ప్రాంతంలో జరిపించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.



# మర్రిపాక వైకాపా నుంచి తెదేపాలోకి భారీ చేరికలు

## -ఎంపీటీసీ, వార్డు సభ్యులు జ్యోతు నవీన్ సమక్షంలో టిడిపి లోకి చేరిక

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 4 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం మర్రిపాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యుడు పైలా శివరామకృష్ణ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో దుంగ ముసలయ్య, చుక్క సతీష్, పైల సుబ్రహ్మణ్యం, వాసిరెడ్డి అప్పారావు, తదితర 40 కుటుంబాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి నవీన్ పార్టీ కండువాలు వేసి తెదేపాలోకి సాదరంగా స్వాగతించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని సంకీర్ణ ప్రభుత్వంలో ఇచ్చే సంక్షేమ పథకాలతో పాటు తమ సొంత ఎజెండాతో ఇల్లు లేని వారందరికీ జి ప్లస్ టు ఇల్లు నిర్మాణం చేసి అందిస్తామని నాలుగు మండలాల్లో పరిశ్రమలు తీసుకొచ్చి 20,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేదవారి పెళ్లి చేసుకుంటే వారికి ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న వారందరికీ తగిన ప్రాధాన్యత ఇచ్చి పార్టీలో గౌరవం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, గద్దె మారుతి, కాపువరపు నూకా పతి,అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీ సర్పంచ్ వైసీపీ లో చేరిక...

## తోట వెంటే నడుస్తాం...

## సీఎం సమక్షంలో తీర్థం...

**కోనసీమ బ్యూరో,జనవరి 4 ప్రభాతవార్త**

మండపేట నియోజకవర్గ వైసీపీ ఇన్ ఛార్జ్ తోట త్రిమూర్తులు వెంటే నడుస్తామని మండపేట మండలం కేశవరం గ్రామ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ఆయన

టీడీపీకి రాజీనామా చేసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ లో చేరారు. అదే గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి సత్యం, సొసైటీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావుతో పాటు మండపేట నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకుడు పెదపాటి ఉమామహేశ్వరరావు, తెలుగు యువత నాయకుడు కూసు లింగదొరజీలు టీడీపీకి రాజీనామా చేసి వైసీపీ లో చేరారు. వీరంతా కాకినాడలో సీఎం జగన్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం వారికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కపిలేశ్వరపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చోడే వెంకటరమణలు టీడీపీ ని విడి జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు.



# కష్టపడే వారికి సమాజంలో తగిన గుర్తింపు

## -జననేత తుమ్మలపల్లి రమేష్

**గండేపల్లి జనవరి 4 (ప్రభాతవార్త):**

కష్టపడే వారికి సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని జననేత తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డులు అంబేడ్కర్ ఆశయలతో పనిచేసిన వారికి అందించారు. డాక్టర్ ఇజ్జిన మల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర దళిత సేన జాతీయ అధ్యక్షులు జె బి రాజు మాట్లాడుతూ ఎంతోమంది యువకులు అంబేడ్కర్ ఆశయ సాధనలో పనిచేస్తున్నారు వారికి సరైనటువంటి గుర్తింపు ఇవ్వడం కోసం ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అంబేడ్కరిస్టులను ఎంచుకొని అవార్డుకి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు సమాజంలో అంబేడ్కర్ కోసం యువత మరింత పాటుపడాలని అంబేడ్కర్ ఆలోచన విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు మనం ఫౌండేషన్ చైర్మన్ కె చక్రవర్తి మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా అంబేడ్కర్ ఆశయసాధనలోనే అందరూ పయనిస్తున్నారు ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని మీ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి మంచి ప్రయోజకున్ని చేసిన నాడే అంబేడ్కర్ కి నిజమైన నివాళులు అర్పించినట్లు అని అన్నారు పులి ప్రసాద్ మాట్లాడుతూ ఎంతమంది అంబేడ్కర్ ఆశయ సాధనలో పనిచేస్తున్నారు వారికి సరైనటువంటి గుర్తింపుని ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది సమాజంలో సేవ చేసే ప్రతి ఒక్కరిని ఇదేవిధంగా గుర్తించి మా వంతుగా ప్రోత్సహిస్తామని అన్నారు 50 మందికి అంబేడ్కర్ జాతీయ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులు ప్రధానం చేశామని అన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ జల్లి రాణి ఎల్వి ప్రసాద్ పాల్గొన్నారు.




# ఈవీయం ద్వారా ఓటు అత్యంత పారదర్శకత తో కూడినది :

## జిల్లా ఎన్నికల అధికారి డా. డా.మాధవీలత

**రాజమహేంద్రవరం బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త**

భారత ఎన్నికల కమిషన్ నిబంధన లను మేరకు ఓటు హక్కు వినియోగాన్ని అత్యంత పారదర్శకంగా ఉండే విధానంలో కంట్రోల్ యూనిట్స్, ఈవిఎంలు, వీవీప్యాట్స్ లను ప్రవేశ పెట్టడం జరిగిందని, వాటిపై ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. మాధవీలత పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన ఓటరు హెల్ప్ డెస్క్ లో ఎలక్ట్రానిక్ యూనిట్స్ ప్రదర్శన ను జిల్లా కలెక్టర్ డా.మాధవీలత, జెసి తేజ్ భరత్ డి ఆర్వో లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా కే. మాధవీలత మాట్లాడుతూ , ఓటర్లకు , అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈవీఎం, వీవీప్యాట్, కంట్రోల్ యూనిట్ లను ప్రదర్శించా మన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటింగ్ ప్రక్రియ పారదర్శకత పై యూనిట్ లైన ఈవీఎం, వీవీప్యాట్స్, కంట్రోల్ యూనిట్ ల అవగాహన కల్పించేందుకు గాను నమూనా యూనిట్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి వివరిస్తూ ఈవీఎం, వీవీప్యాట్, కంట్రోల్ యూనిట్ ఓటింగ్ చేయు సమయంలో ఏ విధంగా పనిచేస్తాయి, వాటిని ఎలా వినియోగించాలనే , అందులో పోలింగ్ అధికారి విధులు, ఓటరు కర్తవ్యం, వేసిన ఓటు తెలుసుకునే ప్రక్రియ అంశాలను అవగాహన కల్పించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం కి ప్రతిరోజు సందర్శకులు వస్తుంటారని, వారితోపాటు సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఓటింగ్ విధానంపై ఈవీఎం, వీవీప్యాట్స్, కంట్రోల్ యూనిట్ ద్వారా అవగాహన కల్పించాలని అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ , డిఆర్ఓ జీ నరసింహులు, డిపిఓ జే. సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.ఎన్.జ్యోతి, కేఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ కృష్ణ నాయక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగుల పింఛన్ రూ 6 వేలకు పెంచాలి

**కోనసీమ బ్యూరో జనవరి 4,ప్రభాతవార్త**

దివ్యాంగుల సంక్షేమం కోసం రాజ్యాంగంలో పొందుపరచిన 2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేసి, దివ్యాంగుల పింఛన్ ను రూ 6 వేలకు పెంచాలని ఎమ్మెర్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దూలి జయరాజు ప్రభుత్వాన్ని కోరారు. లూయిస్ బ్రెయిలీ జయంతి గురువారం మండపేట తర్వాణిపేట లోని అంధుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు, జయరాజులు వేడుకలో పాల్గొని లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంధ విద్యార్థుల చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల పాలిట దైవం అన్నారు. ఆయన లిఖించిన బ్రెయిలీ లిపి ప్రపంచంలో వుండే అంధుల భవితవ్యానికి బంగారు బాటలు వేసిందన్నారు. కళ్ళు లేవని నిరాశ చెందకుండా బ్రెయిలీ లిపి ద్వారా ఎంతో మంది విద్యావంతులుగా ఎదిగి ఉన్నత స్థానాల్లో కొలువు తీరారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. కాకినాడ సభలో సామాజిక పింఛన్ల పేరుతో వృద్ధులకు, వితంతువులకు రూ 3 వేలు పెంచి ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. దివ్యాంగులకు కూడా పింఛన్ పెంచి ఇస్తే బాగుండేదన్నారు. వృద్ధులు, వితంతువుల మాదిరిగా దివ్యాంగులను చూడడం తగదన్నారు. ఏదో ఒక అవయవలోపంతో వున్న దివ్యాంగులు వారిలా కష్ట పడి పని చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని దివ్యాంగులకు ప్రత్యేకంగా పింఛన్ పెంచి ఇవ్వాలని కోరారు. ఎమ్మార్పీఎస్ తరపున తాము గతం నుంచి దివ్యాంగులకు రూ 6 వేలు పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. పింఛన్ దారులకు ఫెన్షన్ పెంచి నట్టుగానే దివ్యాంగులకు కూడా తక్షణం 6 వేలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎయిడెడ్ బ్లైండ్ స్కూల్ హాస్టల్ యాజమాన్యం జె.వి రత్నం, జె ప్రసాద్, మేడిశెట్టి రాంబాబు, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు షేక్ నబి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలన వస్తే మహిళలు అందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

## టిడిపి ఇన్చార్జి యనమల దివ్య

**తొండంగి (శంకవరం) జనవరి 4 ప్రభాత వార్త**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ యనమల దివ్య అన్నారు. మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో భాగంగా ఇవాళ తొండంగి మండలం కొమ్మనాపల్లిలో ఆమె పర్యటించారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు యనమల శివరామకృష్ణ తోకలిసి దివ్య బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇక్కడికి విచ్చేసిన యనమల దివ్యకు మహిళలు మంగళహారతలతో బ్రహ్మ రథం పట్టారు. అనంతరం తెలుగుదేశం జనసేన నాయకులు కలసి ప్రతి ఇంటింటికి వెళ్ళిన దివ్య వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. భవిష్యత్తు గ్యారంటీ కింద రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. మహిళా సాధికారత కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలకు రూపకల్పన చేశారని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలు అందరికీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. యనమల శివరామకృష్ణమాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ దుష్టపాలనపై ప్రజలు విరక్తి తో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైకాపా ఘోర ఓటమి తప్పదన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చొక్కా అప్పారావు, పేకేటి హరికృష్ణ ,చొక్కా కాశీ, జనసేన నాయకులు బెండపూడి నాయుడు, మురాల శెట్టి సత్తిబాబు,కొయ్య కేశవ,సిద్దా రాంబాబు,జాగు గోవిందు,స్థానిక నాయకులు కోన రాంబాబు,కుర్ర వెంకట్రావు, కాకాడ నాని, కాకాడ రాఘవ,కుర్ర సత్తిబాబు, శివకోటి రాఘవ,యర్రంశెట్టి తమ్మరావు, కాకాడ నాగేశ్వరావు. జనసేన నాయుకులు...కర్రీ సూరిబాబు,కోన దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# కోడి పందాలు బరుల నిర్వాహకులపై నిఘా పెట్టాలి

## జిల్లాలో కోడి పందాలు జూధ క్రీడలపై నిషేధం

## జిల్లా కలెక్టర్ డా. కే మాధవీలత

**రాజమహేంద్రవరం బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా జూద క్రీడలు, కోడిపందాలు పై నిషేధం ఉందని, ఎక్కడైనా బరులు ఏర్పాటు చేస్తే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. కే మాధవీలత పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కోడిపందాలు నిషేధంపై జిల్లా పశుసంవర్ధక శాఖ, జిల్లా పంచాయతీ అధికారులతో కలసి కోడిపందాలు నిషేధం పై రూపొందించిన గోడ ప్రతులను, కరపత్రాలను కలెక్టర్ డా. మాధవీలత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లా లోని ఏ ప్రాంతంలోనైనా కోడి పందాలు నిర్వహించడానికి అనుమతి లేదని ఈ విషయంలో ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఇటువంటి క్రీడల నిర్వహణ నిషేదం విషయంలో కోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అన్నారు. పోలీసులు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, సంబంధిత సమన్వయ శాఖ అధికారులు కోడిపందాల నిర్వాహకులపై దృష్టి సారించి, అటు వంటివి నిర్వహించ కుండా జరగకుండా విస్తృత దాడులు కేసు నమోదు చేయాలని కలెక్టర్ మాధవీలత సూచించారు. పొలాల్లో బరులు వేసే యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా కోడిపందాలు జూధాలు అనధికార మద్యం విక్రయాల పై జిల్లా, డివిజన్, మండలాల్లోని సమన్వయ కమిటీలు విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా జిల్లాలో కోడిపందాలు, జూదాలు, అటువంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహించే, పాల్గొనే వారిపై జంతు హింస చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కోడిపందాలకు జూద క్రీడలకు స్థలాలు ఇచ్చే భూ యజమానులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందన్నారు. వీటికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియో చిత్రీకరించి ఆధారాలను సేకరించి సంబంధిత సమన్వయ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇటువంటి ఘటనలకు పాల్పడిన లేదా ప్రోత్సహించిన వారిపై 144 పిసి , తదితర అనుబంధ కేసులు నమోదు చేయాలని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న మార్గదర్శకాలకు లోబడి వివిధ సెక్షన్ల ప్రకారం క్రీడా చట్టం 1974 మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ మాధవీలత సూచించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లాలో సంక్రాంతి పండుగ సందర్భంగా కల్తీ మద్యం విక్రయాలను నిరోధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు, సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డి ఎ హెచ్ వో డా ఎస్ జి టి సత్య గోవింద్, డిపివో జేవి సత్యనారాయణ, డి హెచ్ ఓ జీ. పరశురామ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె యస్. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.





# బెయిల్‌పై వచ్చిన మాజీ మోడల్ దారుణ హత్య

## అశ్లీల ఫొటోలతో బెదిరిస్తోందనే చంపేశానన్న హోటల్ యజమాని!





**ముంబయి, జనవరి 4:** గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీ హత్య కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉండి ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన మాజీ మోడల్ దివ్య పహుజా (27) నిన్న గురుగ్రామ్‌లో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. తాజాగా ఈ కేసుకు సంబంధించిన సిసిటివి ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అభిజిత్‌సింగ్ సహా మొత్తం అయిదుగురు వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయం చేసేందుకు ప్రయత్నిస్తుండగా వీరిలో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిజిత్ దివ్యనుహోటల్ రూమ్‌కు తీసుకెళ్లి కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. హోటల్ యజమాని అయిన తనను అశ్లీల ఫొటోలతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం వల్లనే ఆమెను హతమార్చినట్లు అభిజిత్ అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరి నైనా పహుజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలీ సోదరి సుదేశ్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లే కలిసి అభిజీత్‌తో హత్య చేయించారని ఆరోపించింది. గడోలీ హత్య విషయానికి వస్తే 6 ఫిబ్రవరి 2016లో ముంబైలో జరిగిన కాల్పుల్ల గడోలీ మరణించాడు. గర్ల్‌ఫ్రెండ్ దివ్య సాయంతో ఉచ్చులోకి లాగి అతడిని చంపేసినట్లు ఆరోపించారు. ఈ కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చింది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలం రేపింది.

**బ్లాక్‌మెయిల్‌చేస్తోందనే చంపేసా: దివ్య హత్యకేసులో నిందితుడి అంగీకారం**

మాజీ మోడల్ గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి ప్రియురాలు దివ్య పహూజా హత్యకేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరంచేసారు. హత్యానంతరం గురుగ్రామ్ హోటల్‌నుంచి మృతదేహాన్ని తరలించిన బిఎండబ్ల్యు కారును పోలీసులు పంజాబ్‌లోని పాటియాలాలో గుర్తించారు. కారులో దివ్యమృతదేహం ఉందాలేదా అనే అంశం పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. పాటియాలాలోని బస్‌స్టేషన్‌లో బిఎండబ్ల్యు కారు పార్క్‌చేసి ఉందని గురుగ్రామ్‌పోలీస్, క్రైమ్ డిప్యూటి కమిషనర్ విజయప్రతాప్‌సింగ్ తెలిపారు. దివ్య మృతదేహాన్ని పంజాబ్‌కు తరలించినట్లు అనుమానిస్తున్న నిందితులు బాల్‌రాజ్, రవి బంగార్ పరారీలో ఉన్నారని వీరికోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు. దివ్యతోపాటు ప్రధాన నిందితుడు అభిజీత్‌సింగ్‌కు చెందిన సెల్‌ఫోన్లను స్వాధీనంచేసుకుంటున్నట్లు చెప్పారు. అయితే దివ్యవద్ద మరో ఫోన్ ఉందని, ఆమె సోదరిచెప్పిందని దానికోసం కూడా పోలీసులు వెతుకుతున్నారని తెలిపారు. కాగా పహూజా తన ప్రియుడు గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి హత్యకేసులో ఏడేళ్ల జైలుశిక్ష అనుభవించి జూన్‌లో బెయిల్‌పై విడుదలయ్యాడు. గురగ్రామ్ లోని ఒక హోటల్‌లో విగతజీవిగా కనిపించారు.

హోటల్‌యజమాని అభిజీత్ ఆమెను దారుణంగా హతనయచేసినట్లు పోలీసులు గుర్తించారు. సిసిటివి ఫుటేజిని పోలీసులు స్వాధీనంచేసుకుని అభిజీత్ సింగ్‌సహా మొత్తం ఐదుగురు వ్యక్తులు ఈఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయంచేసేందుకు ప్రయత్నిస్తుండగా వీరిలోముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అభిజీత్ మంగళవారం రాత్రే దివనయను హోటల్‌రూమ్‌కు తీసుకెళ్లి కాల్చిచంపినట్లు పోలీసులు తెలిపారు. తనకు చెందిన కొన్ని అశ్లీలఫోటోలు దివ్యఫోన్‌లో ఉన్నాయని, వాటిని డిలీట్‌చేయాలని చెప్పినా ఆమె వినిపించుకోలేదని నిందితుడు పోలీసులకు చెప్పినట్లుసమాచారం.

ఆఫోటోలతో అనేకసార్లు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి డబ్బులు డిమాండ్ చేయడంవల్లే ఆమెను హతమార్చినట్లు అభిజీత్ అంగీకరించినటున లపోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరినైనా పహూజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలి సోదరి సుధేష్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లేకలిసి అభిజీత్‌తో హత్యచేయించారని ఆరోపించింది. గడోలి పరంగాచూస్తే 2016 ఫిబ్రవరి ఆరున ముంబైలో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లోమరణించాడు. ఆతని గర్ల్‌ఫ్రెండ్ అయిన దివ్య పహూజా సందీప్ వివరాలను పోలీసులకు చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈకేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచినచంది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలంరేపింది.



## 73కు పెరిగిన భూకంప బాధితులు


**టోక్యో,జనవరి 4:**నూతన సంవత్సరం రోజునే భూకంపం బారిన పడిన జపాన్ సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇషికావా ప్రిఫెక్చర్‌లో రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 73కి పెరిగింది. భారీ వర్షాలు, చంపేసే చలి కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, అయినా సరే సహాయక చర్యల్ని ముమ్మరం చేసినట్లు ప్రధాని ముపియోకిషిదా చెప్పారు. నగం కూలిక భవనాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉన్నారని సహాయక సిబ్బంది అంచనా వేశారు. రాత్రంతా కేవలం నాలుగు డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండడంతో చలిలో శిథిలాల వద్ద అన్వేషణ, గాలింపులకు ఆటకం ఏర్పడింది.

## ఇరాన్‌లో పేలుళ్లపై భారత్ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, జనవరి 4:** ఇరాన్‌లో జరిగిన జంట పేలుళ్లపై భారత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధించిందని విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లోని కెర్మన్ నగరంలో చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈకఠినసమయంలో ఇరాన్ ప్రభుత్వం, పౌరులకు మాసానుభూతి తెలియచేస్తున్నాం. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు. కెర్మన్ నగరంలో బుధవారం జరిగిన జంటపేలుళ్లలో దాదాపు100 మంది మృతి చెందగా, 200మందికిపైగా గాయపడ్డారు.

## అయోధ్య రామాలయంలో భక్తులకిచ్చే ప్రసాదం ఇదే

### తింటే వ్యాధులు దూరం!



**లక్నో, జనవరి 4:** దేవాలయాల్లో ప్రసాదానికి ప్రత్యేకత ఉంటుంది. కొంత మంది కేవలం ప్రసాదాల కోసమే గుళ్లకు వెళ్తారు. తిరుపతిలో లడ్డూ.. అన్నవరంలో గోధుమనూకతో చేసిన ప్రసాదం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పులిహోర.. శబరిమల అయ్యప్ప ఆలయంలో అవరణ పాయసం.. షిర్డీలో దూద్‌పేడా.. శ్రీకృష్ణ దేవాలయంలో మఖన్‌మిశ్రీ, ఇలా వేటకవే ప్రత్యేకత. మరి త్వరలోనే ప్రారంభం కానున్న అయోధ్య రామమందిరంలో ప్రసాదంగా ఏమి ఆందిస్తారనే ఆసక్తి నెలకొంది. రామమందిర ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నెల 22న ప్రాణప్రతిష్ఠ తర్వాత దర్శనంకోసం భక్తులకు అనుమతించనున్నారు. అయితే, రామాలయ సందర్శనకు వచ్చే భక్తులకు అందజేసే ప్రసాదం విషయంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రసాదంగా ఏలకులను (ఇలాచీ దానా) అందించాలని ట్రస్టు నిర్ణయించింది. ఇది తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని అంటున్నారు. పంచదార, ఏలకులతో తయారుచేసి ఇలాచీదానను ఇప్పటికే దేశంలోని కొన్ని ఆలయాలల్లో భక్తులకు అందిస్తున్నారు.

దీంతో ఈ ప్రసాదం తయారీ బాధ్యతను రామ్‌విలాస్ అండ్ సన్స్ దుకాణానికి రామజన్మభూమి ట్రస్ట్ అప్పగించింది. ప్రసాదం తయారీ సంస్థ యజమాని బోల్ చంద్రగుప్తా మాట్లాడుతూ.. 'ఇలాచీదానా ఉదర సంబంధిత సమస్యలను పరిష్కరిస్తుంది.. పూర్వాంచల్ ప్రాంతం నుంచి కూడా వచ్చి దీన్ని ప్రసాదంగా మా వద్ద కొనుగోలు చేస్తారు' అని చెప్పారు. ప్రాణప్రతిష్ఠ జరగనున్న జనవరి 22లోపు 5 లక్షల ఇలాచీ దానా ప్రసాదం ప్యాకెట్లను ఆలయ ట్రస్టుకు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని వివరించారు.

యాలకుల గింజల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని గుప్తా అన్నారు. దీనిలో పొటాషియం, మెగ్నీషియం సహా పలు ఔషధ గుణాలు ఉన్నాయని వివరించారు. ఇది ఉదర సంబంధిత సమస్యలకు చాలా చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు.

## షాకింగ్ ఘటన.. కోర్టులోనే జడ్జిపై దాడి చేసిన నిందితుడు!




**వాషింగ్‌టన్,జనవరి 4:** అమెరికాలోని కోర్టులో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బెయిల్ నిరాకరించారన్న కోపంతో నిందితుడు తీర్పు చెబుతున్న జడ్జిమీదకు దూసుకెళ్లి దాడి చేశారు. ఈ అనూహ్య పరిణామం లాస్‌వెగాస్‌లోని కోర్టు హాలులో జరిగింది. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు కోర్టులోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. వివరాల ప్రకారం లాస్ వెగాస్‌లోని క్లార్క్ కౌంటీ డిస్ట్రిక్ కోర్టులో క్రిమినల్ కేసుపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో నిందితుడు 30 ఏళ్ల డియోబ్రా రెడెన్‌కు బెయిల్ ఇచ్చేందుకు మహిళా జడ్జి మేరికే హోల్డస్ నిరాకరించారు.

దీంతో రెచ్చిపోయిన నిందితుడు ఒక్కసారిగా జడ్జి బెంచ్ వద్దకు దూసుకొచ్చాడు. న్యాయమూర్తి వద్దకు దూకి దాడి చేశారు. పిడికిలితో పదేపదే కొట్టడంతో సాయం కోసం ఆమె కేకలు వేసింది. ఆమె పక్కనే ఉన్న క్లర్క్,సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి అతడిని అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే నిందితుడి దాడిలో జడ్జితో సహా ఆమె సహాయకుడికి స్వల్పంగా గాయాలయ్యాయి.

ఇదంతా నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. నిందితుడి చర్యతో అక్కడ భయానక పరిస్థితి ఏర్పడింది. అనంతరం నిందితుడిని అరెస్ట్‌చేసి అతడిపై కొత్త నేరారోపణలు మోపి జైలుకు తరలించారు.

# సెక్స్ కుంభకోణంలో..
# బిల్‌క్లింటన్ సహా ప్రముఖుల పేర్లు!



**వాషింగ్‌టన్, జనవరి 4:** జేఫ్రీ ఎప్‌స్టీన్ సంబంధించిన సెక్స్ కుంభకోణం కేసుపత్రాలను అమెరికాలోని ఒక కోర్టు తాజాగా బహిర్గతం చేసింది. ఇందులో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ సహా పలువురు ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అమెరికాను కుదిపేసిన హైప్రోఫైల్ సెక్స్‌కుంభకోణం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎఫ్‌స్టీన్ దుర్మార్గాల చిట్టాలు న్యూయార్క్ కోర్టు తాజాగా బయటపెట్టింది. ఈకేసుకు సంబంధించిన రహస్య పత్రాలను బహిర్గతం చేసే ప్రక్రియను ప్రారంభించారు.

తొలి విడతగా 40పత్రాలను విడుదల చేశారు. ఈ కుంభకోణంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, డొనాల్డ్‌ట్రంప్‌సహా పలువురు ప్రముఖులు, సంపన్నుల పేర్లు బయటకు వచ్చాయి. తాజాగా విడుదల చేసిన పత్రాల్లో చాలా వరకు ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన న్యూస్‌పేపర్ కథనాలు.. టీవీ డాక్యుమెంటరీలు, ఇంటర్వ్యూలు, బాధితుల వాంగ్మూలాలు ఉన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో ఎప్‌స్టీన్ సాన్నిహిత్యం, బ్రిటన్ రాజకుటుంబానికి చెందిన ప్రిన్స్ ఆంద్రూపై వచ్చిన ఆరోపణల వంటి వివరాలు వీటిలో ఉన్నాయి. ఈ డాక్యుమెంట్లలో పాప్ ఐకాన్ మైఖెల్ జాక్సన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా దాదాపు 200 మంది ప్రముఖుల పేర్లు ఉండటం గమనార్హం. ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు చేసిన జొహాన్నా సోబెర్గ్ ఇచ్చిన వాంగ్మూలంలో మైఖెల్ జాక్సన్ ప్రస్తావన ఉంది. ఎప్‌స్టీన్‌కు చెందిన ఫ్లోరిడాలని పామ్ బీచ్ నివాసంలో తాను ఓసారి ఆయన్ను కలసినట్లు పేర్కొన్నారు. అయితే అప్పుడు ఆ పాప్ స్టార్ తనను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు.

సోబెర్గ్ ఇచ్చిన మరో వాంగ్మూలంలో ఆమె ప్రిన్స్ అంద్రూపై సంచలన ఆరోపణలు చేశారు. 2001లో తాను న్యూయర్క్ వెళ్లినప్పుడు ఎప్‌స్టీన్ వివాసంలో ఓ గ్రూప్ ఫొటో దిగామని ఆమె తెలిపారు. అప్పుడు ప్రిన్స్ తనని అసభ్యంగా తాకినట్లు పేర్కొన్నారు. ఇదే వాంగ్మూలంలో బిల్ క్లింటన్. ట్రంప్ పేర్లను కూడా ఆమెప్రస్తావించారు. 'న్యూయార్క్‌కు వెళ్తున్నప్పుడు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఎప్‌స్టీన్ తన ప్రైవేట్ జెట్‌ను న్యూజెర్సీలోని అట్లాంటిక్ సిటీకి మళ్లించాడు. అక్కడ మేం కొన్నిగంటలపాటు ట్రంప్ క్యాసినోలో ఉన్నాం అయితే, నేను ఆయనని కలవలేదు. ఇక బిల్ క్లింటన్‌ను కూడా నెనెప్పుడూ ప్రత్యక్షంగా కలవలేదు. ఆయన బాలికలు, యువతులంటే ఇష్టమని ఎప్‌స్టీన్ ఓసారి నాతో అన్నాడు' అని సోబెర్గ్ వాంగ్మూలం ఇచ్చినట్లు ఆ పత్రాల్లో ఉంది. ఈ కేసులో బిల్ క్లింటన్ పేరు దాదాపు 50 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. గొలుసుకట్టు పథకాన్ని పోలినట్లు ఎప్‌స్టీన్ పాల్పడిన సెక్స్‌కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం డబ్బుఇచ్చి.. మరోయువతిని బంగ్లాకు తెస్తే ..పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడు. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి.. మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత మొత్తం కమిషన్ ఇస్తానని ఆశచూపేవాడు. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. అప్పుడు అతడ్ని అతన్ని అరెస్టు చేసి కొన్ని నెలలు పాటు జైల్లో ఉంచారు. 2019లో మీటూ ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రాగా అతడిని అరెస్టు చేశారు. అదే ఏడాది అగస్టులో అతడు జైల్లో అనుమానస్పద స్థితిలో మరణించాడు. అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తేల్చారు.



## లక్షదీవుల్లో మోడీ స్నార్కెలింగ్!

### సముద్రగర్భంలో జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించిన ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 4:** లక్షద్వీప్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డునకూర్చుని కొంతసేపు సేద తీరారు. అంతేకాదు సముద్రంలో స్నార్కెలింగ్ కూడాచేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంత మైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం నేను మరింత కష్టపడి ఎలా పనిచేయాలో ఈవాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌నుకూడా చేర్చుకోండి అని మోడీ రాసుకొచ్చారు. లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోడీ తెలుపుతూ, ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు.

పగడపు దీవులు, చేపల ఫొటోలు పంచుకున్నారు. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అని పేర్కొన్నారు. స్నార్కెలింగ్ అనేది సముద్రం లోపల ఈత కొడతారు. ఈ స్నార్కెలింగ్‌తో సముద్ర గర్భంలో పర్యావరణాన్ని, జీవరాశులను అన్వేషించవచ్చు.

## మకరజ్యోతికి పరిమితి మేరకే అనుమతి!



**తిరువనంతపురం, జనవరి 4:** కేరళలో ఇసుకేస్తే రాలనంత మంది అయ్యప్ప భక్తులు కేరళ అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు రావడంతో భక్తుల సందడి కొనసాగుతోంది. శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో రావడంతో అయ్యప్పస్వామి దర్శనానికి ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి 10 గంటల నుంచి 12 గంటల సమయం పడుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తుల రాక శబరిమలకు విపరీతంగా ఉంది. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మాలధారులు శబరిమలకు చేరుకుంటున్నారు. కేరళ అయ్యప్ప దర్శనానికి భక్తులు భారీగా వస్తున్న క్రమంలో ఈ మేరకు భక్తులు గంటల తరబడి లైన్‌లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రావెన్ కోర్ దేవస్థానం ఎన్ని ఏర్పాట్లు చేసినా అక్కడ వసతులు అరా కొరగానే ఉన్నాయి. అయితే శబరిమలకు పోటెత్తుతున్న భక్త జన సాగరం నేపథ్యంలో, భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. మకరజ్యోతి దర్శనం కోసం పరిమితి మేరకే భక్తులను అనుమతి ఇస్తామని ట్రావెన్ కోర్ దేవస్థానం ట్రస్ట్ పేర్కొంది.

ఈ నెల 14న 40వేల మంది భక్తులకు, 15వ తేదీన 50వేల మంది భక్తులకు దర్శనం చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. అంతేకాకుండా 14, 15 తేదీలలో మహిళలు, పిల్లలు రావొద్దని భక్తులను కూడా అప్రమత్తం చేసింది. అంతేకాకుండా ఈ నెల 10వ తేదీ నుంచి స్పాట్ బుకింగ్‌లను రద్దు చేసినట్లు సంచలన ప్రకటన చేశారు. శబరిమలలో అయ్యప్ప స్వామిని ప్రతీరోజూ లక్షకు తక్కువ కాకుండా అయ్యప్ప భక్తులు దర్శించుకుంటున్నారు. నవంబరు 17 నుంచి డిసెంబరు 27 వరకు మండల దీక్షకు వచ్చిన భక్తులే 32 లక్షల మంది ఉన్నట్లు ట్రావెన్ కోర్ దేవస్థానం పేర్కొంది. దీంతో ఏకంగా 241 కోట్ల రూపాయల ఆదాయం వచ్చినట్లు వెల్లడించింది.

## నా అరెస్టుకు బిజెపి కుట్ర: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 4:** మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు గైర్హాజరైన విషయం విదితమే. దీనిపై తాజాగా ఆయన స్పందించారు. ఈ కేసులో రెండేళ్లుగా దర్యాప్తు జరుగుతున్నా, ఎన్నికలకు ముందే తనకు సమన్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కేవలం తనను అరెస్టు చేసేందుకు బిజెపి చేస్తున్న కుట్ర ఇది అని దుయ్యబట్టారు. 'గత రెండేళ్లుగా ఈ మద్యం కుంభకోణంవార్త అనేక సార్లు వింటున్నాం. ఈ సమయంలో బిజెపి తమ ఏజెన్సీలను ఉపయోగించి అనేక ప్రాంతాల్లో సోదాలు జరిపించింది. పలువుర్ని అరెస్టు చేయించింది. కానీ ఈ తనిఖీల్లో అవినీతి సొమ్ము అంటూ ఒక్క పైసా కూడా బయటపడలేదు. ఒకవేళ నిజంగానే అవినీతి జరిగితే ఆ రూ.కోట్లన్నీ ఎక్కడికి వెళ్లాయి?' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. వాస్తవానికి మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, ఈ కేసులో తనను విచారించడం బిజెపి ప్రధాన లక్ష్యం కాదని ఢిల్లీ సిఎం అన్నారు. 'ఇడి సమన్లు చట్ట వ్యతిరేకంగా ఉన్నాయని మా లాయర్లు చెప్పారు. అదే విషయాన్ని నేను ఇడి దృష్టికి తీసుకెళ్లా. కానీ వారి నుంచి ఎలాంటి వివరణా రాలేదు. నన్ను అరెస్టు చేయడానికే ఈ విచారణకు పిలుపునిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ప్రచారం చేయకుండా నన్ను అడ్డుకోవడమే బిజెపి లక్ష్యం' అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీ తన అతిపెద్ద ఆస్తి అని, ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తన పేరును చెడగొట్టడానికి బిజెపి చేస్తోందని మండిపడ్డారు. ఈ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఇడి మూడుసార్లు సమన్లు జారీచేయగా ఆయన విచారణకు హాజరు కాలేదు. ఆయన ఇంట్లో సోదాలు జరిపే అవకాశముందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలను పోలీసు వర్గాలు తోసిపుచ్చాయి.

## సైనిక చర్యకు దిగుతామని హౌతీలకు అమెరికా వార్నింగ్

**వాషింగ్టన్, జనవరి 4:** హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులను నిలిపివేయాలని అమెరికా సహా 12 మిత్రదేశాలు పిలుపునిచ్చాయి. లేనిపక్షంలో సైనిక చర్యను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశాయి. ఇదే చివరిసారి మరోసారి హెచ్చరికలు ఊహించకూడదని పేర్కొంటూ ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి వ్యతిరేకంగా హౌతీ ఉగ్రవాదులు ఎర్ర సముద్రంలో డిసెంబర్ 19 నుంచి ఇప్పటివరకు 23 దాడులకు పాల్పడ్డారు. చట్టవిరుద్ధమైన దాడులను తక్షణమే ముగించాలి. నిర్బంధించిన ఓడలు, సిబ్బందిని తక్షణమే విడుదల చేయాలని పిలుపునిస్తున్నాం. హౌతీలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నారు. జలమార్గాలలో వాణిజ్య ప్రయాణాలపై బెదిరింపులకు పాల్పడితే తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని అమెరికా మిత్రదేశాలు హెచ్చరించాయి. ఎర్ర సముద్రంలోఓడలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో అంతర్జాతీయ సహనం దెబ్బతింటుందని అమెరికా మిత్రదేశాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ ప్రకటనపై అమెరికా, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బెల్జియం, కెనడా, డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్ సంతకాలు చేశాయి. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల దాడితో యుద్ధం ప్రారంభం అయింది. హమాస్ ఉగ్రవాదులను అంతం చేసే దిశగా ఇజ్రాయెల్ ముందుకు వెళుతోంది. గాజాపై భీకర యుద్ధం చేస్తోంది. ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో హమాస్ వైపు 22వేలకు పైగా మంది మరణించారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని నిరసిస్తూ యెమెన్ ఆధారిత హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులు చేస్తున్నారు.

## అమెరికాలో రాష్ట్రాల క్యాపిటల్ భవనాలకు బాంబు బెదిరింపులు!

**న్యూయార్క్, జనవరి 4:** అమెరికాలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. పలు రాష్ట్రాల క్యాపిటల్ భవనాల్లో పేలుళ్ల జరుపుతామని బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా భవనాలను ఖాళీ చేయించారు. కనెక్టికట్, జార్జియా, కెంటుకీ, మిచిగాన్, మిన్నెసోటా, మిస్సిస్సిప్పి, మిచిగాన్, మోంటానా స్టేట్ హౌస్ కార్యాలయాలకు బెదిరింపు వచ్చాయి. దుండగులు ఈ మెయిల్ ఐడి ద్వారా ఆయా కార్యాలయాలకు బెదిరింపు సందేశాలు పంపించారు. దీంతో ఆయా క్యాపిటల్ భవనాలను ఖాళీ చేయించి బాంబు స్క్వాడ్ బృందాలు గాలింపు చేపట్టాయి. అయితే ప్రస్తుతానికి ఎలాంటి పేలుళ్ల ఆనవాళ్లు లభించలేదని అధికారులు తెలిపారు. దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. మరోవైపు అమెరికా దాడిలో మరణించిన ఇరాన్ జనరల్ ఖాసీం సులేమానీ సంస్మరణ ర్యాలీలో భారీ పేలుడు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక అమెరికా, ఇజ్రాయల్ హస్తం ఉందని ఇరాన్ ఆరోపిస్తోంది.

నిజానికి చరిత్ర అంటే ఏమిటి?
మార్పుల అంచనా మాత్రమే.

- నెహ్రూ

# పరీక్షా విధానం మెరుగుపరచాలి

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమైంది. ఈసారి పార్లమెంటు ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలకు కూడా ఎన్నికలు ఉండడంతో పరీక్షలకు ఇబ్బంది లేకుండా తేదీలను కొద్దిముందుగానే ప్రకటించా రు. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కొన్ని మార్పులు చేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఏదిఏ మైనా ఈసారి ఎన్నికల కంటే ముందే పరీక్షలు నిర్వ హించుకుంటే అటు విద్యార్థులకు, ఇటు అధికారులకు ఇబ్బందులు ఉండవనే ఆలోచనతో పరీక్షలు ముందస్తు జరిపేందుకు కసరత్తు చేస్తున్నారు. కొన్ని ప్రవేశ పరీక్షలు ఎన్నికల తర్వాత నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పరీక్షలు ఎప్పుడు జరిగినా పరీక్షా విధానంలో మార్పులు, తప్పులు లేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడం అందరికి తెలిసిందే. ఈ యేడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలకు లక్షల సంఖ్యలో హాజరవుతారు. ఏ పరీక్షలైనా సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం పెద్దలోపంగా కనిపిస్తున్నది. కీలకమైన ఎంసెట్ ప్రశ్నపత్రాలు గత నాలుగు దశాబ్దాలుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే మన అధికారుల నిర్వాకం ఊహించుకోవచ్చు. ఈసారి కూడా ఎలాంటి తప్పులు లేకుండా ప్రశ్నపత్రాలు సిలబస్ పరిధిలోనే ప్రశ్నలు రూపొందించి పరీక్షల నిర్వాహణకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వాలు మారినా అధికారులు వారే కాబట్టి గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై నమ్మకం కలగడం లేదు. లీక్, ఒకపక్క తప్పులు, మరొకపక్క కొందరు అధికారుల చేతివాటంతో పరీక్షల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ పరీక్షలే కాదు ఉద్యోగాల కొరకు జరుగుతున్న పరీక్షల్లో కూడా ఎంతటి అవకతవకలు చోటుచేసుకుంటున్నాయో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలు ఇందుకు తాజాగా ఉదహరించవచ్చు. ఏదిఏమైనా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుంది. మొన్నటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ, అంతకు ముందు ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఈ పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయాయని చెప్పొచ్చు. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నాయి. ఇలా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహిస్తున్నారు. ఇందుకు గతంలో జరిగిన ఉదంతాలను ఉదహరించవచ్చు. నెల్లూరు జిల్లాలో భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు పత్రికా సమావేశాలు పెట్టి ఎంసెట్,(మెడికల్) వెల్లడిస్తే తప్ప ఆనాటి ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఇంజినీరింగ్ విభాగంలో లీక్ కావడంతో రద్దుచేసి పరీక్షలు నిర్వహించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ లీక్ గుట్టురట్టు కాకుండా ఉంటే పరీక్షలు రద్దు చేసే ప్రసక్తే రాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు తయారై సమయానికి వాయిదాపడినా రాసిన పరీక్ష మళ్లీ రాయాలన్నా, ఆవిద్యార్థి ఎంతటి నిరాశా నిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులై పైకి వెళ్లిపోతుంటే ఏళ్లతరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. అందుకే పరీక్షల తేదీలు ప్రకటించినప్పుడల్లా అటు విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ మొదలవుతున్నది. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం విచారకరం. ఇందుకు అటు కోచింగ్ సెంటర్లు కానీ, మరికొన్ని రెసిడెన్షియల్ కాలేజీలను నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అమ్ముకునే అవకాశం ప్రభుత్వమే వారికి కల్పిస్తున్నట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించే వారు కూడా ఉన్నారు. కానీ తమ కళ్లముందు వెలిసిన కోచింగ్ సెంటర్లు అతిస్వల్ప కాలంలోనే కోట్లకు పడగెత్తడం చూసిన వారికి ఆ 'ఉన్నతి'ని తాము కూడా సాధించాలని ఆశపెరగడం సహజం. ఆశ దురాశగా రూపాంతరం చెందినప్పుడు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణ వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న అధికారులను నిలదీయాలి. కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వల్లనే పరీక్షలకు ఈ దుస్థితి దాపురిస్తున్నది. తెలంగాణ నూతన ముఖ్యమంత్రి విద్యవిషయంలో ప్రత్యేకశ్రద్ధతీసుకున్నట్లు చెబుతున్నారు. విద్యాశాఖను కూడా ఆయన వద్దనే ఉంచుకున్నారు. సమీక్షలు, అధ్యయనాలు చేస్తున్నారు. ఏ మేరకు ఆచరణలోకి తెస్తారో వేచి చూడాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈసారి జరగబోయే అన్ని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

చదరంగంలో మాదిరిగానే
జీవితంలో కూడా ముందుచూపు
ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

కలకాలం నిలిచిపోయే పనులు
చేయడంలో ఖర్చు అయిన
జీవితమే చాలా
ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి

**యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించి నటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటు వంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి.**

**డాక్టర్ శ్రవణ్ కుమార్ కందగట్ల**

తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే పేరొందిన విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం. ఇవి కూడా చిన్నస్థాయి విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నత విద్యలో నేడు కీలకపాత్రను పోషిస్తున్నాయి. అయితే గత పదేళ్లలో విశ్వవిద్యాలయాలకు సంబంధించినటువంటి అభివృద్ధి పెద్దగా జరగలేదని చర్చ నడుస్తుంది. ఎందుకంటే బిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకమైనటువంటి నిధు లను గాని, పర్యవేక్షణ లేకుండా వదిలేసిందని విమర్శలు కూడా ఉన్నాయి. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు ఎక్కువ మంది ఆచార్యులతో, గ్రామీణ స్థాయి నుండి వచ్చిన విద్యా ర్థులతో పూర్తిస్థాయి అడ్మిషన్లతో కళకళలాడుతూ ఉండేవి. అందువల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులను, గుర్తింపులను కూడా పొందాలి. కానీ నేడు ఆ పరిస్థితి కని పించడం లేదు. ముఖ్యంగా కొవిడ్ తర్వాత ఉన్నత విద్య లో అనేక రకమైనటువంటి మార్పులు వచ్చాయి. ఎందు కంటే కొవిడ్ తర్వాత ఎక్కువగా బాలికలు మాత్రమే ఉన్నత విద్యను అభ్యసిస్తూ బాలురు వివిధ వృత్తుల్లో నిమగ్నమై పోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. నగర ప్రాంత విద్యార్థులు ఎక్కువగా ప్రైవేట్ యూనివర్సిటీ, జాతీయ స్థాయి సంస్థల్లో చదవడానికి వెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యపై ప్రత్యేకమైనటువంటి పర్యవేక్షణ ఉంచాలని విద్యార్థులు, మేధావులు అందరూ కోరుకుంటున్నారు. ఎందుకంటే గత పదేళ్లల్లో ఎక్కువగా నష్టపోయిన రంగం ఏదైనా ఉందంటే అది విద్యారంగమేనని ఫలితాలు తెలుపు తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ఉన్నత విద్యపై సమీక్ష చేసినప్పుడు ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో కూడా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా చర్యలు తీసు కోవాలని భావిస్తుంది. అదే విధంగా స్థానిక కోటాతోపాటు బిసి విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు కల్పించాలి. ఎందు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు బిసి విద్యార్థులే. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వం ఆదిలాబాదు, ఖమ్మంలో కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంలో పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఉపాధి నైపుణ్యాలను అందించే స్కిల్ యూనివర్సిటీలను ప్రారంభించాలని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. అది ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందు కంటే ఇంటర్మీడియేట్ స్థాయి నుంచి డిగ్రీ స్థాయి వరకు స్కిల్ యూనివర్సిటీలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉపాధిని అందించే కోర్సులను ప్రవేశపెడితే దాదాపు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్య లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. దాని వల్ల ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడేవారి సంఖ్య కూడా తగ్గుతుంది. యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తే నిరుద్యోగ సమస్యను కొంతవరకు అధిగ మించవచ్చు. అదే విధంగా ఆదిలాబాద్, ఖమ్మం లాంటి వెనుకబడిన జిల్లాల్లో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కూడా ఏర్పాటు



చేయాల్సినటువంటి అవసరం ఉంది. లేకపోతే ఇదివరకే అక్కడ ఉన్నటువంటి యూనివర్సిటీ పిజి సెంట ర్లను విశ్వవిద్యాలయాలుగా మార్చినా, అక్కడి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువవుతుంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉపకులపతులుగా వ్యవహరిస్తున్న వారి పదవికాలం మరొక ఆరు నెలల్లో ముగుస్తుంది. కాబట్టి దానికంటే ముందే ఉపకులపతుల భర్తీ ప్రక్రియ పూర్తిచేసి, ఆ సమయానికి నిష్ణాతులైన ఆచార్యులని రాజకీయాల ప్రభావాలు లేకుండా నిజాయితీగా ఉన్నటువంటి వారిని మాత్రమే నియమిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఉపకులపతులు ఎంపిక సంబంధిత యూనివర్సిటీల అభివృద్ధిపై కూడా ప్రభావం పడుతుంది. విజన్ ఉన్న ఆచార్యులని ఎంపికచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మన రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. గత పదేళ్లలో చాలా మంది ఆచార్యులు పదవి విరమణ పొందారు. వారి స్థానంలో కొత్త వారిని కూడా తీసుకోలేదు. గత ప్రభుత్వం కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు తీసుకురావాలని ప్రయత్నాలు చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయ నిధుల సంఘం ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమాకానికి నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఎటువంటి న్యాయ సంబంధమైనటువంటి చిక్కులు లేకుండా కాంగ్రెస్ ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో భాగంగా సహాయ ఆచార్యుల ఖాళీలను కూడా వెంటనే ఈ యేడాదే భర్తీ చేయాలి. లేకపోతే భవిష్యత్తులో విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి గుర్తింపు, అంతర్జాతీయ, జాతీయ ప్రమాణాలకు కావలసినటువంటి ర్యాంకులు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. దేశంలో అన్ని యూనివర్సిటీలు నిబంధనలకు అనుసరించి నియామకాలు చేస్తున్నాయి. వారికి లేని న్యాయ సమస్యలు మన రాష్ట్రంలోనే ఎందుకు వస్తున్నాయో ప్రభుత్వం సమీక్ష చేయాలి. గతంలో జరిగిన అవకతవకలు దృష్టిలో పెట్టుకొని నియామకాలు పారదర్శకంగా మెరిట్ అభ్యర్థులని ఎంపిక చేయాలి. ఈ విధానంలో దేశంలో పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఉత్తమ పద్ధతులని కూడా అవలంబించాలి. అదే విధంగా విశ్వవిద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం లేదు. కొన్ని యూనివర్సిటీలు మాత్రమే గత రెండు మూడేళ్లలో ఒకటి, రెండు కోర్సులు మాత్రమే ప్రవేశపెట్టారు. కాలానుగుణంగా నేటి కోర్సులను కూడా పునఃసమీక్ష చేసి కొత్త కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వచ్చే యేడాది నుంచి కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలనుకోవడం హర్షణీయం. అదే విధంగా అన్ని యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ స్టాఫ్‌ని కూడా నియమించాలి. యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించి నటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటు వంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి. •

# బొగ్గు కార్మికులకు వెలుగులివ్వాలి..

**దండంరాజు రాంచందర్ రావు**

భూగర్భం కిలోమీటర్ లోతులో 21 శాతం ఆక్సిజన్‌తో 78 శాతం చెడు కాలుష్యంతో అడుగడుగునా ప్రమాదం పొంచి ఉన్నదని తెలిసినా జాతి శ్రేయస్సు దృష్ట్యా కడుపు తిప్పలకు కుటుంబ పోషణకు బొగ్గు ఉత్పత్తి కోసం రక్త మాంసాలు చెమటను ధారపోసిన చీకటి సూర్యులు నల్లటి సూర్యులు బిరుదాంకితులు ఉద్యోగ విరమణ తర్వాత ఆరోగ్యవంతమైన గౌరవమైన జీవనయానం కోసం అలమటించిపోతున్నారు. భూగర్భ ఉపరితల గనులలో ప్రమాదంతో సహజీవనం సాగిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమిస్తూ దేశానికి ఇంధన శక్తిని అందిస్తూ లాభాలు గడిస్తూ తద్వారా ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేస్తున్నారు. 1998లో కాంట్రిబ్యూటరీ కోల్‌మైన్స్ పెన్షన్ స్కీమ్ ప్రారంభించారు. 25 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా సమీక్ష జరిపి పెంపుదల చేయలేదు. పెంపుదల కోసం రాష్ట్రపతి, ప్రధానమంత్రి బొగ్గు శాఖ మంత్రి సంబంధిత అధికారులకు దాదాపు వందకుపైన వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం శూన్యం. అధికారులకు రాజకీయ కార్మిక సంఘాల నాయకులకు చేతులెత్తి మొక్కిన ఆందోళనలు ధర్నాలు చేసిన కనికరం చూపించడం లేదు. పెన్షన్ పెంచుటకు నిధులు లేవని రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉండడం వలన పెన్షన్ అసలు ఇవ్వడమే సాధ్యం కాదని భయభ్రాంతులను సృష్టిస్తున్నారు. రిటైర్డ్ బొగ్గు గని కార్మికుల పెన్షన్ పథకం ఉపనిషత్తులు ఇతిహాసాలు వేదాలు భగవద్గీత ఖురాన్ బైబిల్ మార్పు చేయుటకు వీలులేనంత పవిత్ర గ్రంథం కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్‌వారు నిర్మించిన పార్లమెంట్ భవన స్థానంలో కొత్తగా అధునాతన సాంకేతికతో కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించినారు. కాలా



నుగుణంగా మన రాజ్యాంగాన్ని ఇప్పటివరకు 106 సార్లు సవరించుకున్నాం. అధికార అనధికార ఉన్నతస్థాయి సమావేశాలు లక్షలాది రూపాయలు వెచ్చించి స్టార్ హోటల్లో నిర్వహిస్తున్నారు. రాజకీయ నాయకుల బహిరంగ సభలకు ఖర్చులు వరదలాగా ఉంటుంది. ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశంలో నిధుల కొరత వలన పరిపాలనలో భాగస్వాములైన ఉద్యోగుల జీతభత్యాలు పెన్షన్ పెంచడం లేదని పలుమార్లు ప్రభుత్వం తరపున తెలియచేయడం జరుగుతున్నది. కానీ ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు జీతభత్యాలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయి. కాలానుగుణంగా బొగ్గు ఉత్పత్తిలో భాగంగా మార్కెట్ పోటీలు తట్టుకునేందుకు రక్షణ భద్రతా పరంగా గనులలో కంప్యూటర్ ఆధారిత అత్యాధునిక యంత్రాలు ప్రవేశపెడుతున్నారు. కానీ పదవి విరమణ చేసిన రోజున పెన్షన్ ఎంత నిర్ణయించబడిందో అంతే జీవితాంతం ఇస్తున్నారు. పెన్షన్ పెంపుదల కోసం ఆధునికత చూపకపోవడం వలన దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల రిటైర్డ్ ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారు. దేశానికి విద్యుత్ కాంతులు, ఇంధనం అందించిన వారు ప్రస్తుతం మాడిపోయిన విద్యుత్ బల్బు స్థితిని జీవిత చరమాంకంలో ఎదుర్కొంటున్నారు. దేశంలో ఏ రంగానికైనా నిధుల కొరత అసలు లేదనిపిస్తుంది. కానీ బొగ్గు గని ఉద్యోగులకు పెన్షన్ పెంపుదలకు నిధులు కొరత ఉంటుంది. సమాజంలోని అన్ని వర్గాలు బొగ్గు రిటైర్డ్ ఉద్యోగుల అత్యల్ప పెన్షన్ పథకం గురించి చర్చించి తగు రీతిగా సవరించుటకు కరవు భత్యం, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలు అమలు చేయడానికి తోడ్పడాలని ఆవేదనతో వేడుకుంటున్నారు. •

# ప్రజావాక్కు



## మద్దతు ధర పెంచాలి

ఈసంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500రూపాయలుగాఉంది. పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీని వల్ల రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. కావునాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచి అన్నదాతలను ఆదుకోవాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## ఇంటింటికి ఇందిరమ్మ పరిపాలన

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన ఇంటింటికి అందించాలనే ఏకైకలక్ష్యంతో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయాలి. ఇందిరమ్మ 1975లో 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరికం నిర్మూలన కోసం కృషి చేయడం జరిగింది. ఇందిరమ్మ పేరిట పేదలకు నిర్మించే గృహాలకు ఆర్థిక సహాయం, ఇందిరా ప్రభ పథకం ద్వారా దళితుల సేద్యంచేసుకుంటున్న పంచరాయి భూములఅభివృద్ధి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించే దిశలో పథకం అమలు చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్ జిల్లా

## ప్రజల సంక్షేమమే ముఖ్యం

పాలన చేసే కొత్త పార్టీ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు, నిరక్షరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయనిరాకరణ, లేనివాడికి సహాయం చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

## నిజమైన ప్రజానాయకుడు

ఏకాలం వారైనా, ఏ ప్రాంతం ప్రజలైనా మనస్ఫూర్తిగా కోరుకొనేది నీతిమంతుడైన నాయకుడు తమకోసం ఉండాలని, నాయకుడు పోరాడితే ఒక సామాజిక ప్రయోజనం కోసం పోరాడాలి. ఉన్నవాడికి దోచిపెట్టకుండా లేనివారికోసం పోరాటం చేయాలి. కాలం ఇచ్చే అవకాశాలను, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని వాటిని నిజం చేసేందుకు కృషి చేసినవారే చరిత్ర సృష్టిస్తారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనాసరే, ఎన్ని అడ్డంకులు సృష్టించినా నమ్ముకున్న ప్రజలకోసం వెనుతిరుగనివాడే నిజమైన రాజకీయ నాయకుడు. అకుంఠిత దీక్ష, విషయపరిజ్ఞానం, పోరాట పటిమను ప్రదర్శించే నాయకుడు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటాడు. సాధించాల్సిన లక్ష్యం కోసం నమ్ముకున్న వాళ్లను నడిపిస్తూ, ప్రజలే తన సైన్యం, ప్రగతే తన లక్ష్యం అనుకునేవాడు నిజమైననాయకుడు. విద్య, వైద్యం, ఇల్లు, తినడానికి తిండివిషయంలో నేనున్నాననే భరోసా కల్పించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదుఅభయహస్తం హామీల అమలు గ్యారెంటీలకు అర్హులైన ప్రజలనుంచి దరఖాస్తు లను స్వీకరిస్తోంది. ఉపాధి కోసం హైదరాబాద్, ఇతర నగరాలకు వలస వెళ్లిన అందరూ కూడా వారి సొంత గ్రామాలకు వచ్చి అప్లికేషన్ పెట్టుకుంటున్నారు. అయితేదరఖాస్తులో వివరాలను నమోదుచేసే క్రమంలో నిరక్షరాస్యులకు ఇబ్బంది ఎదుర వుతోంది. ఈ లోపాన్ని అవకాశంగా చూసుకుని కొంతమంది దుకాణా యజమానులు, చదువుకున్న వారుఒక్కో దరఖాస్తు ఫారాన్ని నింపడానికిడబ్బులు తీసుకుంటున్నారు. కొన్ని గ్రామా ల్లో కొంతమంది జిరాక్స్ షాపుల నిర్వాహకులు డబ్బులకు దరఖాస్తులను విక్రయిస్తున్నారు.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

## పెద్దలను గౌరవించాలి

ఇటీవలకాలంలో మనదేశంలో కొంతమంది వ్యక్తులు మహాత్మా గాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మా గాంధీ తన జీవితం అంతాదేశానికి ధారపోశాడు. ఆయన దేశంలో ఉన్న అందరూ కుల స్థులు, మతస్థుల గురించి ఆలోచించాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# శరణార్థులకు ఆశ్రయం కల్పించాలి

**జె.మోహన్‌రావు**

ఇండోనేషియాలో రోహింగ్యాలకు రక్షణకరవు డిసెంబరు 27వ తేదీ నాడు మయన్మార్‌కు చెందిన వందలాది మంది రోహింగ్యా శరణార్థులు ఇండోనేషియాలోని బండా అచే నగరంలో ఉన్న కన్వెన్షన్ సెంటర్‌పై పెద్ద సంఖ్యలో ఆ దేశ విద్యార్థులు దాడి చేశారు. వారిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలా మంది రోహింగ్యాలు భవనం పెద్ద బేస్మెంట్ స్థలంలోకి పరిగెత్తారు. రోహింగ్యా పురుషులు, మహిళలు, పిల్లలు గుంపులు గుంపులుగా నేలపై కూర్చుని భయంతో ఏడుస్తున్నారు. పోలీసుల వలయాన్ని బద్దలు కొట్టి, బలవంతంగా 137 మంది శరణార్థులను రెండు ట్రక్కులపై ఎక్కించి, వారిని బండా ఆచేలోని మరొక ప్రదేశానికి తరలించారు. ఈ సంఘటనల శరణార్థులను దిగ్భ్రాంతికి గురిచేసింది అని యుయన్‌హెచ్‌సిఆర్ (ఐక్యరాజ్యసమితి హై కమిషనర్) తెలిపింది. శరణార్థుల కోసం ఐక్యరాజ్య సమితి హై కమిషన్ అనేది ఐక్యరాజ్య సమితి శరణార్థ ఏజెన్సీ. ఇది శరణార్థులను రక్షించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థుల సమస్యలను పరిష్కరించడానికి, శరణార్థుల హక్కులు, శ్రేయస్సును కాపాడే సంస్థ. యు.యన్.హెచ్.సి.ఆర్ ప్రకారం రోహింగ్యాలు ఒక ముస్లిం జాతి మైనారిటీ సమూహం, వీరు ప్రధానంగా బౌద్ధ మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. దీనిని గతంలో బర్మా అని పిలుస్తారు. అనేక తరాలుగా మయన్మార్‌లో నివసిస్తున్నప్పటికీ, రోహింగ్యాలను అధికారిక జాతిగా గుర్తించలేదు. 1982 నుండి పౌరసత్వం నిరాకరించబడింది. తద్వారా వారు ప్రపంచంలోనే అతిపెద్ద దేశంలోని జనాభాగా ఉన్నారు. రోహింగ్యాలు మయన్మార్‌లో దశాబ్దాలుగా హింస, వివక్ష, పీడనాన్ని ఎదుర్కొంటున్నారు. మయన్మార్‌లోని రఖైన్ స్టేట్‌లో భారీ హింసాకాండ చెలరేగడంతో 7,42,000 మందికిపైగా బంగ్లాదేశ్‌లో ఆశ్రయం పొందవలసి వచ్చింది. వారిలో సగం మంది పిల్లలు ఉన్నారు. తర్వాత వారి అతిపెద్ద వలస ఆగస్టు 2017లో ప్రారంభమైంది. 1990ల నుండి ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు మయన్మార్‌లో హింస వలన అక్కడ నుండి పారిపోయారు. ఇప్పుడు 9,60,000 కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లో నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది బంగ్లాదేశ్‌లోని బజార్ ప్రాంతంలోని కుటుపలాంగ్, ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత జనసాంద్రత కలిగిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటు న్నారు. బంగ్లాదేశ్‌లోని రోహింగ్యా శరణార్థులలో సగానికి పైగా (52 శాతం) పిల్లలు కాగా, 51శాతం మంది మహి ళలు, బాలికలు ఉన్నారు. కాక్స్ బజార్ ప్రాంతంలోని మొత్తం జనాభాలో మూడింట ఒక వంతు మంది శరణా ర్థులే. 2021 నుండి కాక్స్



బజార్‌లోని 33 శిబిరాల రద్దీని తగ్గించడానికి దాదాపు 30వేల మంది శరణార్థులను థాయి లాండ్ 92వేలమంది, భారతదేశం 21వేల మంది ఇతర పొరుగు దేశాలలో కూడా ఆశ్రయం పొందారు. తక్కువ సంఖ్యలో ఇండోనేషియా, నేపాల్, ప్రాంతంలోని ఇతర దేశాలలో స్థిరపడ్డారు. మయన్మార్ అంతటా సాయుధ ఘర్షణలు వలస ఫిబ్రవరి 2021 నుండి 1.5 మిలియన్లు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. బంగ్లాదేశ్‌లో వర్షాకాలం ప్రతి సంవత్సరం జూన్ నుండి అక్టోబర్ వరకు ఉంటుంది. దీని వలన బంగ్లాదేశ్‌కు భారీ వర్షపాతం, బలమైన గాలులను తెస్తుంది. వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పెంచుతుంది. బంగ్లాదేశ్‌లోని లక్షలాది మంది రోహింగ్యాలు కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలలో నిర్మించిన వెదురు, టార్ప్‌తో చేసిన నాసిరకం షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మే 2023లో మోచా తుఫాను బంగ్లాదేశ్, మయన్మార్‌లను తాకింది. ఇది ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత తీవ్రమైన తుఫాను, ఇది విస్తృతమైన విధ్వంసానికి కారణమైంది. బంగ్లాదేశ్, మయన్మార్ అంతటా ఇళ్లు, మౌలిక సదుపాయాలు, మిలియన్ల మంది ప్రజలపై మోచా తుఫాను వినాశకరమైన ప్రభావాన్ని చూపింది. తుఫాను బంగ్లాదేశ్‌లో 9,30,000 మంది రోహింగ్యా శరణార్థులతోసహా 2.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. యు.యన్.హెచ్.సి.ఆర్ (శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ దాని భాగస్వాములు అత్యవసర ఆశ్రయం) స్వచ్ఛమైన తాగునీరు, ఆహార సరఫరా, ఆరోగ్యం, పారిశుధ్య సౌకర్యాలను కల్పిస్తుంది. రోహింగ్యా శరణార్థులకు చట్టపరమైన హోదా, జీవనోపాధి అవకాశాలు లేని కారణాన వారు పూర్తిగా మానవతా సహాయంపై ఆధారపడతారు. యు.యన్.హెచ్.సి.ఆర్ కార్యకలాపాలలో శరణార్థులను నమోదుచేయడం, రక్షణ, న్యాయ సహాయం అందించడం, లింగ, ఆధారిత హింసను నిరోధించడం, తగిన ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, విద్య, నైపుణ్యాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం, అలాగే జీవనోపాధి అవకాశాలు, అవసరమైన చోటప్రాణాలను రక్షించే సహా యక వస్తువులను పంపిణీచేయడం వంటివి ఉన్నాయి. ఇది వారి స్వచ్ఛంద స్వదేశానికి వెళ్లడంపై రాజకీయ చర్చలను కొనసాగిస్తోంది. వందల వేలమంది రోహింగ్యా శరణార్థులకు ప్రాణాలను కాపాడే మానవతా సహాయాన్ని అందిస్తోంది. భారత దేశంలో వలసలు పెరిగిపోతున్నాయి. వలసల కారణంగా ఎన్నో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. జనాభా పెరుగుదల కారణంగా వాతావరణం కాలుష్యం కావడం జరుగుతుంది. ఆహార కొరత ఏర్పడడం, ఇతర అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. వలస వచ్చే వారికి కొద్ది వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేవరకు వారికి అన్ని విధాల ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలి. కానీ ఎప్పటికీ ఇక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకోకుండా చూడాలి. అన్ని మతస్తులను గౌరవించడం భారతదేశంలోనే ఉంది. భారతీయులకు ఎటువంటి లోటులేకుండా వలస వచ్చిన వారికి కూడా అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలి. గౌరవప్రదమైన రాబడి సాధ్యమయ్యేవరకు, బంగ్లాదేశ్, రోహింగ్యా శరణార్థులు సురక్షితంగాజీవించగలరని నిర్ధారించడానికి వారికి స్థిరమైన తగిన ఆర్థిక సహాయం అవసరం. •

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రయాగలో రైల్వే అభివృద్ధి పనులు

## ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, జనవరి 4 ప్రభాతవార్త** అలహాబాద్‌లోని ఉత్తర మధ్య రైల్వే జోన్, ఆగ్రా డివిజన్, పాల్వాల్-మధుర సెక్షన్‌లో యార్డు పునర్నిర్మాణం పనులు దాదాపుగా పూర్తికావడంతో రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తే ప్రీ-ఎన్ఐ/నాన్ ఇంటర్లాకింగ్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినందున ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలురైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ సరాయి రోహిల్లా వెళ్లే నెంబర్ 12213 ఎసి దురంతో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 27 ఫిబ్రవరి 03 తేదీల్లోను, ఢిల్లీ సరాయి రోహిల్లా నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12214 ఎసి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 22, 29 ఫిబ్రవరి 05 వరకు రద్దు చేశారు. యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌వెళ్లే నెంబర్ 12629 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 25, 30 ఫిబ్రవరి 1 వరకు, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12630 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 26, 31 ఫిబ్రవరి 02, 07 తేదీల్లోను, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 22, 24, 26, 27, 28, 29, 31, ఫిబ్రవరి 02, 03, 04 తేదీల్లోను, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంవర్క్ క్రాతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 25, 27, 28, 29, 30, ఫిబ్రవరి 01, 03, 04, 05, 06 తేదీల్లో రద్దు చేశారు. మైసూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12781 స్వర్ణ జయంతి ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 12, 19, ఫిబ్రవరి 02 తేదీల్లోను, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12782 స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15, 22, ఫిబ్రవరి 05 తేదీల్లోను, హుబ్లీ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 20657 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12, 19, 26, ఫిబ్రవరి 02 తేదీల్లోను, హజరత్ నిజామద్దీన్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 20658 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 14, 21, 28, ఫిబ్రవరి 04 తేదీల్లో, యశ్వంతపూర్ నుంచి చండీఘర్ వెళ్లే నెంబర్ 22685 సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 24, 27, 31, ఫిబ్రవరి 03 తేదీల్లోను, ఛండీఘర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22686 సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 27, 30, ఫిబ్రవరి 03, 06 తేదీల్లో రద్దు చేశారు. కోయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12647 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 21, 28 తేదీల్లో, హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 12648 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 24, 31 తేదీల్లో రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రతా పనుల కారణంగా రాష్ట్రం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే పలు రైలు సర్వీసులను విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మార్గం మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గౌహతి వెళ్లే నెంబర్ 12509 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 05, 10, 12, 17, 19, 24, 26 తేదీల్లో టాటా నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 18111 ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 11, 18, 25 తేదీల్లో హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07, 09, 14, 16, 21, 23, 28 తేదీల్లో, టాటానగర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12889 ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 05, 12, 19, 26 తేదీల్లో పైన పేర్కొన్న మార్గం మీదుగా మళ్లించారు. జోద్‌పూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 16533 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10న కొడియార్ మీదుగా, ఈ నెల 06న జోద్‌పూర్ నుంచి బెంగళూరుకు బయల్దేరే నెంబర్ 16507 ఎక్స్‌ప్రెస్‌ను చండ్లోడియా మీదుగా ఈ నెల 05, 07 తేదీల్లో అజ్మీన్ నుంచి మైసూర్‌కు బయల్దేరే నెంబర్ 16209 ఎక్స్‌ప్రెస్‌ను సబర్మతి మీదుగా ఈ నెల 08న అజ్మీర్ నుంచి బెంగుళూరకు బయల్దేరే నెంబర్ 16531 ఎక్స్‌ప్రెస్‌ను అహ్మదాబాద్‌లో మీదుగా మళ్లించామన్నారు.

# ఎన్నికల పటిష్ట నిర్వహణపై ఇప్పటి నుండే కార్యాచరణ

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి



**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి :** రానున్న సాధారణ ఎన్నికలను పటిష్టంగా సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా సంబంధిత శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. రానున్న ఎన్నికల సన్నద్ధతపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు సహా ఎన్నికల విధులతో నేరుగా సంబంధం ఉన్న వివిధ అధికారుల ఖాళీల భర్తీతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపు అంశాలపై సిఈఓ ముఖేష్ కుమార్ మీనాతో సిఎస్ జవహర్ రెడ్డి చర్చించారు. వెంటనే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని స్పష్టం చేశారు. అదే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల నిర్వహణతో సంబంధం ఉండి ఒకే ప్రాంతంలో మూడు నాలుగేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న అధికారుల తప్పనిసరి బదిలీ, కొత్తవారికి పోస్టింగులు వంటి వాటిపై కూడా వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్ డా జవహర్ రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వారీగా ఉండాల్సిన కనీస సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ఆయన సిఇఓ ఇతర అధికారులతో సమీక్షించారు. రానున్న ఎన్నికల్లో డబ్బు, మద్యం వంటివి అక్రమ రవాణా నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో కూడిన అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులను ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడినడ సమీక్షించారు. సరిహద్దు నిఘా అంశాలకు సంబంధించి ముఖ్యంగా ఎపి, ఒడిస్సా రాష్ట్ర అధికారులుతో త్వరలో ఒక సమన్వయ సమావేశం నిర్వహించాలని దీనిపై ఒడిస్సా సిఎస్ తో తాను మాట్లాడతానని చెప్పారు. రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణపై ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా, ఆర్ అండ్బి, పంచాయితీరాజ్, విద్యా, మున్సిపల్ తదితర శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా సజావుగా సకాలంలో నిర్వహించాల్సిన ప్రక్రియని కావున ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతా యుతంగా పనిచేయాల్సి ఉంటుందని ఆదిశగా సంబంధిత శాఖలన్నీ తగిన సన్నాహక కసరత్తును మొదలు పెట్టాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల సన్నాహక ఏర్పాట్లపై సమీక్షకు కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 9వ తేదీన రాష్ట్రానికి రానుందని తెలిపారు. 10వ తేదీన విజయవాడలో సిఎస్, డిజిపి, సిఒఓ సహా ఎక్సైజ్, వాణిత్య పన్నులు, ఆర్ అండ్బి, అటవీ, విద్యా తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నున్నారని వివరించారు. రాష్ట్రంలో 46వేల 165 పోలింగ్ కేంద్రాలున్నాయని వాటిలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు గురించి తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ దృష్టికి తీసుకువచ్చి వీటిపై జిల్లా ఎన్నికల అధికారులైన జిల్లా కలక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సి ఉందని సిఎస్ కు చెప్పారు. అదే విధంగా వివిధ పోలింగ్ కేంద్రాల్లో విభిన్న ప్రతిభావంతులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై కూడా జిల్లా ఎన్నిక అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయమాల్లో ఎన్నికల విధుల నిర్వహానకు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించాల్సి ఉందని సిఇఓ జవహర్ రెడ్డి సూచించారు. ఇంకా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ లాజిస్టిక్ ఏర్పాట్లు, మెన్ అండ్ మెటీరియల్, కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలు అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

రాష్ట్ర ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ యం రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 29 ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులున్నాయని వాటిని పటిష్టంగా నిర్వహించడం ద్వారా డబ్బు, మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.

వీటితో పాటు రాష్ట్రంలో 76 పోలీస్, చెక్కు పోస్టులు, 14 అటవీ చెక్కు పోస్టులున్నాయని వీటన్నిటి ద్వారా నిఘాను మరింత ముమ్మరం చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గిరిజా శంకర్, అదనపు పిసిసిఎఫ్ విజిలెన్స్ గోపీనాథ్,

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్ యం రవి ప్రకాశ్, రావాణా శాఖ కమీషనర్ మణీశ్ కుమార్ ఎస్ఎల్బిసి కన్వీనర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆదే విధంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి రాజశేఖర్, రజత్, భార్గవ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, కమీషన్ స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కె భాస్కర్, సిడిఎంఎ కోటేశ్వరరావు తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## విజయవాడలో 19న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ

# అదే రోజు స్మృతివనం ప్రారంభం

### పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి నాగార్జున ఆదేశం



**అమరావతి, జనవరి 4,ప్రభాతవార్తప్రతినిధి:**జుదేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని ప్రాంతాల నుంచి అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం అందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం 125 అడుగుల విగ్రహాలను ఈనెల 19న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో నాగార్జున సమీక్షించారు. ఈ కార్యక్రమం కోసమే జనభాగీధారి పేరిట అన్ని ప్రాంతాల నుంచి జనసమీకరణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. దేశంలో మరెక్కడా లేనంత ఎత్తులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా స్మృతివనంలో అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే విగ్రహాలు, చిత్రాలు, ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. స్వరాజ్ మైదానంలో రెండు దశలుగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం పనులను తొలి దశలో రూ.268.46 కోట్లతోనూ, మలి దశలో రూ.106.64 కోట్లతోనూ చేపట్టారన్నారు. సుమారుగా రూ.400 కోట్లతో స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. విగ్రహ నిర్మాణం ఇది వరకే పూర్తి కాగా దీనికి సంబంధించిన లైటింగ్, పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయని, మినీ థియేటర్, మ్యూజియం, స్కైలైటింగ్, ఫౌంటెన్లు, విగ్రహం ముందు, వెనుక భాగాల్లో ఉద్యానవనాలతో సుందరీకరణ, భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణం, లిఫ్టులు, వెహికల్ పార్కింగ్, ఫుడ్ కోర్ట్ తదితర ప్రధానమైన పనులన్నీ దాదాపుగా పూరనతయిపోయామని తెలిపారు. సందర్శకులకు అంబేద్కర్ చరిత్ర పూర్తిగా అవగతం కావడంతో పాటుగా ఒక అనిర్వచనీయంవైన అనుభూతిని కలిగించేలా అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని తెలిపారు. ఈ నెల 19న జరిగే అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి దళితులు, దళిత సంఘాల నేతలతో పాటుగా అంబేద్కర్ భావ జాలాన్ని అభిమానించే వారందరూ హాజరు కావాలని నాగార్జున పిలుపునిచ్చారు. ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి అంచనాలకు మించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని నాగార్జున అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన రీతిలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి ప్రస్తుతం చేస్తున్న ఏర్పాట్లను గురించి మంత్రికి వివరించారు. ప్రస్తుత నిర్ణీత కార్యాక్రమాల్లో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సాంఘీక సంక్షేమశాక ప్రిన్సిపల్ సెక్రటరీ జి జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా జేసీ సంపత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్, సాంఘీక సంక్షేమ శాఖ అడిషన్ డైరెక్టర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌డిపిలో 11.97 శాతంతో అగ్రస్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో తెలంగాణ తన సత్తా చాటింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11.97 శాతం వృద్ధి రేటను నమోదు చేసింది. తద్వారా 3,08,732 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ అగ్ర స్థానంలో నిలిచింది. ఈ మేరకు వీటి వివరాలను తాజాగా విడుదల చేసింది. ఈ టాప్ 10 జాబితాలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉండగా, తర్వాత కర్నాటక, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ టాప్ 10లో 7వ స్థానంలో ఉంది. జీఎస్‌డీపీ టాప్ 10 జాబితాలో కర్నాటక రాష్ట్రం 3,01,673 కోట్ల రూపాయలతో రెండో స్థానంలోను, 2,96,685 కోట్ల రూపాయలతో మూడో స్థానంలో హర్యానా, 2,73,288 కోట్ల రూపాయలతో నాల్గవ స్థానంలో తమిళనాడు, 2,42,247 కోట్ల రూపాయలతో 5వ స్థానంలో మహారాష్ట్ర, 2,33,565 కోట్ల రూపాయలతో 6వ స్థానంలో ఉత్తరాఖండ్, 2,19,518 కోట్ల రూపాయలతో 7వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 1,73,873 కోట్ల రూపాయలతో 8వ స్థానంలో పంజాబ్, 1,56,149 కోట్ల రూపాయలతో రాజస్థాన్ 9వ స్థానంలో, 1,40,583 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో మధ్యప్రదేశ్ రాష్ట్రం 10వ స్థానంలో నిలిచింది.

# ఎపి పొగాకు రైతులకు కేంద్రం వడ్డీ లేని రుణాలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త** ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచే ఉద్దేశ్యంతో కేంద్రం కొత్త పథకాలను ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా తుపాను ప్రాభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నష్టపోయిన వర్జీనియా పొగాకు రైతులను ఆదుకునేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు ఎపిలోని పొగాకు రైతులకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. మాండోస్ తుపానుతో నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకునేందకు చర్యలు చేపట్టింది. అర్హులైన ప్రతీ పొగాకు రైతుకు 10 వేల రూపాయల మేర వడ్డీ లేని రుణాలను అందించనుంది. ఇందుకు 28.11 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీనికి అర్హులైన రైతులకు వడ్డీ రహిత రుణాన్ని పొగాకు బోర్డుచే నిర్వహించబడుతుందని కేంద్రం తెలిపింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లోని 10 జిల్లాల్లో ప్రధానంగా వాణిజ్య పంటగా రైతులు వర్జీనియా పొగాకును పండిస్తున్నారు. ఇది దాదాపు 1.66 లక్షల ఎకరాల్లో రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారు. తద్వారా ఏటా 121 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి జరుగుతుంది.

## దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో

# కేంద్ర ప్రభుత్వం సకలచర్యలు

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో డా.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బ్రెయిలీ 217వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** దేశంలో దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, దివ్యాంగులకు కేంద్రం ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలిచిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అంధుల అక్షర ప్రధాత డా.లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడులను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడు శాతం మంది దివ్యాంగులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రధాని మోడి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. మోడి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వికలాంగుల హక్కుల చట్టం 2016ను తీసుకుని వికలాంగుల రిజర్వేషన్ మూడు నుంచి నాలుగు శాతం పెంచామని తెలిపారు. దివ్యాంగుల వైఫల్యాలను ఏడు నుంచి 21 రకాలకు పెంచిన ఘనత ప్రధానిది అన్నారు. దేశంలో దివ్యాంగులకు కావాల్సిన సహాయపరికరాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యఒఉలు కొల్లి నాగేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, రామచందర్, పులిపాటి శ్రీనివాస్ పాండు, చంద్రప్పలు పాల్గొన్నారు.

# 'రైతుబంధు' సొమ్ములు జమ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయిన రైతు బంధు పథకం నిధులను రేవంత్‌రెడ్డి సర్కార్ తిరిగి రైతుల ఖాతాలకు జమ చేయడం ప్రారంభించింది. గురువారం నుండి ఒక ఎకరం నుండి రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం డబ్బులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మిగిలిన రైతులందరికీ ఒకటి లేదా రెండు రోజుల్లోగా వారి బ్యాంకు ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేయనున్నారు. కాగా తెలంగాణలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో రైతు బంధు నిధుల విడుదలకు బ్రేక్ పడింది. మూడు వారాల క్రితమే రైతు బంధు సొమ్ములు విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతు బంధు పెట్టుబడి సాయాన్ని రైతులకు చెల్లించాలని స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం తొలుత 10 గుంటల భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేసింది. తదుపరి ఎకరం ఉన్న వాళ్లకు అలా నిధులు జమ చేమ చేస్తూ వచ్చినా ఎన్నికల నేపథ్యంలో అని నిలిచిపోయింది. దీంతో నిలిచిపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేయడం ప్రారంభించింది. మరోపక్క కొత్తగా పట్టాదార్ పాసన పుస్తకాలు వచ్చిన రైతుల నుండి పంట పెట్టుబడి సాయం కోసం మొన్నటి వరకూ దరఖాస్తులను స్వీకరించారు.

అయితే రెండు రోజుల క్రితం సంబంధిత వెబ్ సైట్‌ను అధికారులు ఫ్రీజ్ చేసి దరఖాస్తుల స్వీకరణను నిలిపివేశారు.

అయితే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసాకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దీంతో వెబ్ సైట్‌ను తాత్కాలికంగా నిలిపి వేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ భవన్‌కు

# రెవెన్యూ శాఖ నోటీసులు

### వారంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ భవన్‌కు రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో వాణిజ్య కార్యకలాపాలు (టీవీ చానల్) జరుగుతున్నాయనీ, ఎప్పటి లోగా ఖాళీ చేస్తారో వారం లోపు వివరణ ఇవ్వాలని తెలంగాణ భవన్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డికి నోటీసులు అందజేసింది. పార్టీ వ్యవహారాలకు సంబంధించిన తెలంగాణ భవన్ కార్యాలయంలో 2011 నుంచి టీవీ చానల్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమి అనతంరం మరో భవనానికి షిఫ్ట్ చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాజాగా, రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేయడంతో ఆ ప్రక్రియను వేగవంతం చేసినట్లు సమాచారం.

# ఎస్‌సిఇఆర్‌టి ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలి

### టీచర్లు-విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు అవసరం

### సమీక్షలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(ఎస్‌సీఈఆర్‌టీ) ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. ఎస్‌టీఈఆర్‌టీపై ముఖ్యకార్యదర్శి గురువారం సమీక్షను నిర్వహించారు. సమీక్షలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఓపెన్ స్కూల్స్, పాఠశాల విద్య ఆర్‌జేడీ, గ్రంథాలయ శాఖ, ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు పాల్గొన్నారు. ఎస్‌సీఈఆర్‌టీలో సంస్కరణలు తీసుకురావాలని బుర్రా వెంకటేశం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌సీఈఆర్‌టీలో విద్యా శిక్షణ,

పరిశోధన సంస్థ ప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచే లా మంచి శిక్షణ, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు ఉండా లన్నారు.

### సెలూన్లు, లాండ్రీలు, దోబీఘాట్లకు

# ఉచిత విద్యుత్ కొనసాగింపు

### బిసి సంక్షేమ మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన సెలూన్లు, దోబీఘాట్లు, లాండ్రీలకు సంబం ధించి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వీటికి విద్యుత్ సరఫరాను నిలిపివేయవద్దని ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో రజకులైన లబ్దిదారులు 76,060 మందికి సంబంధించి 78.55 కోట్ల రూపాయలు, 36,526 మంది నాయి బ్రాహ్మణులకు గానఉ 12.34 కోట్ల రూపాయలు, ఈ నెల 3వ తేదీ నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల నఉండి ఈ బకాయిల సొమ్మును విడుదల చేయాల్సింది.

# రూ.1.62 కోట్ల విలువైన 650 కిలోల గంజాయి పట్టివేత

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న నిషేదిత 650 కేజీల గంజాయిని తరలిస్తున్న లారీని లక్ష్మీదేవిపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై తన సిబ్బందితో రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక టాటా లారీ బేరింగ్ నంబర్ ఆర్‌జే 21 జీబీ 5297 నంబర్ గల లారీ గంజాయి తీసుకొని పోతుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. రాజస్తాన్ రాష్ట్రం బికనీర్ జిల్లా నోఖా ప్రాంతానికి చెందిన ఏ1 ముద్దాయి ఓంప్రకాష్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏ4, ఏ5 నిందితులు పరారీలో ఉండగా, ఏ2 ముద్దాయిగా రాజస్తాన్ రాష్ట్రం నాగూర్ జిల్లా ఆలాయి గ్రామానికి చెందిన సుందర్‌రామ్ లారీ డ్రైవర్, ఓనర్, అదే ప్రాంతానికి చెందిన సురేష్ క్లీనర్‌లు పట్టుబడ్డారు. అయితే లారీ డ్రైవర్ సుందర్‌రాం, క్లీనర్ సురేష్‌లు ఇద్దరు కలిసి గత నెల 22వ తేదీన మూంగ్‌దాల్ లారీలో లోడ్ చేసుకొని నాగూర్ నుంచి రాజమండ్రికి బయలుదేరి 28వ తేదీన సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రాజమండ్రిలో మూంగ్‌దాల్ అన్‌లోడ్ చేసి తర్వాత ఓం ప్రకాష్ చెప్పిన విధంగా గంజాయి తీసుకొని వెళ్దామనుకొని డిసెంబర్ 31వ తేదీన రాజమండ్రి నుంచి చింతూరుకు బయల్దేరి రాత్రి 8 గంటల సమయంలో చింతూరుకు దగ్గరగా అటవీ ప్రాంతానికి వచ్చి ఓం ప్రకాష్‌కు ఫోన్ చేయగా గంజాయి రావడం కోసం రెండు రోజులు పడుతుంది, అక్కడే ఉండమని చెప్పారు. తాము రెండు రోజులుగా అక్కడే ఊరి చివరన మా లారీ పెట్టుకొని ఉన్నామని, అటవీ ప్రాంతం లోపలికి తీసుకొని వెళ్లి అక్కడ తమ లారీలోకిసుమారు 650 కేజీలు గంజాయిని రూ.8 లక్షలకు కొనుక్కొని లోడ్ చేసుకొని రాజస్తాన్‌కి 3వ తేదీ రాత్రి 11 గంటలకు బయల్దేరారు.

# యాసంగిలో వరి వద్దు

### ఆరుతడి పంటలపై దృష్టి పెట్టండి

### పలుచోట్ల రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సరిపడా లేనందున ప్రస్తుత యాసంగి సీజనులో వాటి ఆయకట్టు కింద భూముల్లో వరి పంటను సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వరికి బదులుగా ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని చెబుతున్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని శ్రీరాంసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టుల నుండి పుష్కలంగా నీరందడంతో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని దాదాపు 9 లక్షల ఎకరాలకు నీటి సరఫరా గతంలో జరిగింది. అయితే ప్రస్తుతం మారిన పరిస్థితుల్లో నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు రైతుల్లో వరి సాగుపై అవగాహనకు శ్రీకారం చుట్టారు.

# పాకశాస్త్ర ప్రావీణ్యానికి గుర్తింపుగా..



కొంతమంది మహిళలు ఇంటి కోసం కెరీర్‌ను త్యాగం చేస్తుంటారు. మరికొందరు వృత్తి ఉద్యోగాల్లో పడిపోయి ఇంటికి తగిన సమయం కేటాయించలేకపోతారు. అయితే ఈ రెండింట్లో దేన్నీ త్యాగం చేయడానికి ఇష్టపడని వారూ కొందరుంటారు. కెరీర్ దారి కెరీర్‌దే.. ఇల్లు-పిల్లల బాధ్యతా ముఖ్యమే అంటారు. కశ్మీర్ లోయకు చెందిన డాక్టర్ రుక్సార్ సాఖిబ్ ఖాద్రి కూడా ఇదే మాట చెబుతున్నారు. ఆసక్తితో, పిల్లలకూ తగిన సమయం కేటయించవచ్చున్న ఉద్దేశంతో ఉద్యోగానికి బదులు వ్యాపారానికి ప్రాధాన్యమిచ్చారామె. ఓ ఫుడ్ వెంచర్ ప్రారంభించి కశ్మీర్ రుచుల్ని సరికొత్తగా ఆహార ప్రియులకు చేరువ చేస్తూ అనతికాలంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న రుక్సార్. ఇప్పుడు 'మాస్టర్ చెఫ్ ఇండియా' రియాల్టీ షోలోనూ దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన తొలి కశ్మీరీ మహిళగా ఘనత సాధించిన ఆమె.. అమ్మగా, వ్యాపారవేతగా బిజీగా ఉన్న రుక్సార్ ప్రయాణం మాస్టర్ చెఫ్ దాకా ఎలా సాగిందో తెలుసుకుందాం రండి..

కశ్మీర్ పుల్వామాలోని పామ్‌పోర్ అనే ప్రాంతంలో పుట్టి పెరిగింది రుక్సార్. ఆహారంపై మక్కువతో తనను తాను ఫుడ్ లవర్‌గా పరిచయం చేసుకునే ఆమె.. ఇంట్లో ఖాళీ సమయాల్లో విభిన్న రకాల వంటకాలు తయారుచేసేది. అంతేకాదు. వివిధ రకాల వంటకాలు, వాటి తయారీ, ప్రిజర్వేటివ్స్ ఉపయోగించకుండా సహజసిద్ధంగానే వాటిని నిల్వ చేసే పద్ధతులు. తదితర విషయాల గురించి ఎక్కువగా తెలుసుకోవడానికి ఆసక్తి చూపేది. ఇలా ఆహారంపై ఆమెకున్న అమితాసక్తితోనే ఫుడ్ టెక్నాలజీలో పిహెచ్‌డి పూర్తి చేసింది రుక్సార్.

**రుచికే కాదు.. శుచికీ ప్రాధాన్యం....** శీతలీకరించిన ఆహార పదార్థాల్ని అందించే వేదిక ఇది. ఈ క్రమంలో మాంసాహారంతో చేసిన స్నాక్స్, బేకింగ్ పదార్థాలు.. ఇలా ప్రతిదీ విభిన్న రుచుల్లో ఆరోగ్యకరంగా మార్కెట్లోకి తీసుకొస్తున్నారు రుక్సార్. ఉద్యోగం చేస్తే నేనొక్కదాన్నే లాభపడతాను. అదే వ్యాపారం ప్రారంభిస్తే మరికొందరికి ఉపాధి కల్పించచ్చు. పైగా ఎదిగే పిల్లలకు తల్లి అవసరం చాలానే ఉంటుంది. కాబట్టి ఇటు బిజినెస్ పనులు చేసుకుంటూనే.. అటు పిల్లల్నీ చూసుకోవచ్చనిపించింది. అందుకే ప్రభుత్వోద్యోగం చేసే అవకాశం వచ్చినా దాన్ని వదులుకున్నా. ఇక మార్కెట్లో ఫ్రోజెన్ ఫుడ్స్ చాలానే ఉన్నాయి. అయితే వాటిలోనూ కృత్రిమ ప్రిజర్వేటివ్స్ కలిపినవి, కల్తీ ఉన్నవే ఎక్కువగా దొరుకుతున్నాయి. అందుకే వీటికి భిన్నంగా పూర్తి ఆరోగ్యకరంగా, సహజసిద్ధమైన ప్రిజర్వేటివ్స్ కలిపి తయారుచేసిన ఫ్రోజెన్ ఫుడ్స్‌నే మార్కెట్లోకి తీసుకొస్తున్నా. కశ్మీర్‌లో ప్రాచుర్యం పొందిన రుచులకు ప్రాధాన్యమిస్తున్నా. ప్రస్తుతం మా వద్ద.. చికెన్ కీమా సమోసా, కలరీ ఛీజ్ సమోసా, చికెన్ పాప్‌కార్న్, చికెన్ స్ట్రిప్స్, చికెన్ స్ప్రింగ్ రోల్స్.. ఇలా వెరైటీ మాంసాహార స్నాక్స్, శాకాహార స్నాక్స్, ఇతర బేకింగ్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయి. ఆయా పదార్థాల్ని బట్టి ఎన్ని రోజుల వరకు వాటిని ఉపయోగించచ్చో లేబుల్‌పై తినడానికి సిద్ధంగా ఉఆంక్షన్న ఇలాంటి పదార్థాలు స్కూలుకెళ్లే పిల్లలకు, ఉద్యోగాలు చేసే మహిళలకు.. ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. అందుకే మా ఉత్పత్తుల్ని చాలామంది మహిళలు/అమ్మలు ఆదరిస్తున్నారు. అంటున్నారీ ఫుడ్ లవర్.

**'మాస్టర్ చెఫ్' టైటిల్ వేటలో..** ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా తన ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న రుక్సార్. త్వరలోనే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికం పైకీ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. అయితే తన పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని మరింతమందికి చేరువ చేసే అరుదైన అవకాశాన్ని 'మాస్టర్ చెఫ్ ఇండియా' రియాల్టీ షో ఆమెకు అందించింది. ప్రముఖ రియాల్టీ షోకు ఎంపికైన తొలి కశ్మీరీ మహిళగా గుర్తింపు పొందిన ఆమె.. తాజాగా టాప్-12లో



చోటు దక్కించుకుంది.

ఆంక్షలు కట్టుబాట్ల కారణంగా మా ప్రాంతంలో చాలామంది



అమ్మాయిలు ఆసక్తి ఉన్నా ఇలాంటి కార్యక్రమాల్లో పోటీల్లో పాల్గొనలేకపోతున్నారు. ఈ మూసధోరణుల్ని బద్దలు కొడుతూ ధైర్యంగా అడుగు ముందుకు వేయాలి. అప్పుడే మన శక్తి సామర్థ్యాలేంటో బయటపడతాయి. ఇలాంటి ఔత్సాహిక యువతీ యువకుల్ని ప్రోత్సహించడానికే భవిష్యత్తులో ఓ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలనుకుంటున్నా. పాకశాస్త్రంతో ముందుకెళ్లగలుగుతారు. అంటూ తనలోని సామాజిక స్పృహ చాటుకుంది రుక్సార్. ఇలా తన పాకశాస్త్ర ప్రావీణ్యానికి గుర్తింపుగా పలు అవార్డులు-రివార్డులూ ఆమె సొంతమయ్యాయి. ❑

# 20వ పాశురం

**'ముప్పత్తుమూవర్ అమరర్కుమున్ శెన్ఱు,**
**కప్పమ్ తవిర్కుమ్ కలియే ! తుయిలెళాయ్,**
**శెప్పముడైయాయ్! తిఱలుడై యాయ్! శెత్తార్కు**
**వెప్పం కొడుక్కుమ్ విమలా! తుయిలెళాయ్**
**శెప్పన్న మెన్ములైచ్చెవ్వాయ్ చ్చిఱు మరుజ్గుల్**
**నప్పిన్నైనజ్గాయ్! తిరువే! తుయిలెళాయ్**
**ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై**
**ఇప్పోతే యెమ్మై నీరాట్టేలో రెమ్బవాయ్**

## తిరుప్పావై



**భావం:** ముప్పది మూడుకోట్ల దేవతలకు ఆపద వచ్చునేమోయని, వారి భయమును పోగొట్టు టకై శత్రువులను భయపెట్టువాడు, మనోవ క్కాయ కర్మలచేత ఆశ్రితశత్రువులకు భయ జ్వరము కలిగించువాడు. బలము గలవాడు అయిన ఓ కృష్ణా మేల్కొనుము' 'బంగారు చెండులవంటి మరియు సుకుమారమైన స్తనసౌందర్యముకల ఎర్రని పెదవులుకల సన్నని నడుము కల లక్ష్మీసంపన్నురాలా! నీలా! నిద్ర మేల్కొని నడిచిరావమ్మా! విసనకర్ర మరియు అద్దము ఇవ్వవా! నీ వల్లభుని మాతో స్నానమాడుటకు ఒప్పించవమ్మా!' అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

**ఫలం :** అన్యోన్యదాంపత్యం. ❑

# వెచ్చదనాన్నిచ్చే గింజలు !



చలి వల్ల మనకు చాలా బద్ధకంగా ఉంటుంది. ఏమీ తినాలనిపించదు. వెచ్చగా దుప్పటి కప్పుకొని అలా ఉండిపోతే చాలనిపిస్తుంది కదూ! ఇలాగైతే రోజూ గడవదు. అనారోగ్యాలూ పలకరిస్తాయి. ఈ గింజలు తినండి. వెచ్చదనంతోపాటు ఒంటికి చురుకుదనాన్నీ ఇస్తాయి.

**వాల్‌నట్స్ :** యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఒంట్లో చురుకుదనాన్ని పెంచడమే కాదు. చర్మానికి తగిన తేమ, మెరుపునీ ఇస్తాయి. మెదడు పని తీరునీ మెరుగు పరుస్తాయి.

**వేరు శనగ..** ప్రొటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు పుష్కలంగా ఉండి తక్షణ, దీర్ఘకాలిక శక్తినిచ్చి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయి. వీటిని రోజుకి ఒక గుప్పెడు, లేదా బెల్లంతో కలిపి తీసుకున్నా ఐరన్ లోపాన్ని నివారించవచ్చు. అమ్మాయిలకి ఈ కాలం నెలసరి సమయంలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. వీటిని దూరం చేయాలన్నా పల్లీలు మంచి పరిష్కారం.

**జీడిపప్పు..** గ్రేవీలు, స్వీట్లకు రుచి రావాలంటే ఇవి తప్పనిసరి కదూ! అధిక కొవ్వు అని చాలామంది పక్కన పడేస్తారు. కానీ వీటిల్లోని ఫ్యాటీ యాసిడ్లు చెడు కొవ్వులను తగ్గిస్తాయి.

**బాదం, గుమ్మడి ..** బాదంలో మెగ్నీషియం, విటమిన్ ఇ.. గుమ్మడిలో క్యాల్షియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధకతనుపెంచుతాయి. రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి శరీరానికి వెచ్చదనాన్నిస్తాయి.❑

# స్వెట్టర్ల జాగ్రత్తలు



చలికాలంలో మొదలైంది రాత్రి చల్లగా ఉంటుంది. చలికాలం కాకపోయినా వాతావరణం చలిగా అనిపిస్తే పిల్లలకు స్వెట్టర్లను వేస్తాం. జ్వరం, జలుబు వంటి అంటురోగాలకు దూరంగా ఉండేందుకు ముందుజాగ్రత్తల్ని పాటిస్తాం. ఇలా స్వెట్టర్లను వాడుతున్నప్పుడు ఒకటి ఉతికినపుడు మరొకటి వేయవచ్చు. మామూలు బట్టలు ఉతికినట్లు స్వెట్టర్లను ఉతికితే పనికిరాకుండా పోయే అవకాశం ఉంది. వాటినెలా ఉతకాలో, మరో సంవత్సరానికి ఎలా భద్రపరచుకోవాలో తెలుసుకుందాం.

◆ డిటర్జెంట్లు అసలు వాడకూడదు. గోరువెచ్చని నీటిలో కొంచెం సేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండే ఊలుకు ఏమాత్రం దెబ్బ తగలకుండా బ్రష్ చేయాలి. ◆ బాగా వేడినీటిని వాడకూడదు. సోపు పూర్తిగా పోయేవరకు నీటిలో జాడించాలే గానీ పిండకూడదు.



◆ ఉతికిన తర్వాత హేంగర్‌కు తగిలించి ఆర వేయాలి. అంతేగాని క్లిప్పులకు పెట్టి వేలాడ దీయ కూడదు. ◆ ఎక్కువ సమయం ఎండలో ఆరవేయ కూడదు. రంగుపోయే అవకాశం ఉంది.

◆ ఇస్త్రీ చేసేట ప్పుడు స్వెట్టర్‌పైన కాగితంగాని లేదా (వేరుచేసిన) వస్త్రంగాని ఇస్త్రీ చేసుకోవాలి. స్వెట్టర్లను రగ్గులను లాండ్రీకి వేయడం కంటే సొంతంగా ఇంట్లో ఉతుక్కోవడం స్వెటర్ల మన్నిక విషయంలో ఎంతైనా అవసరం. ❑

# టొమాటో ఉప్మా



**కావల్సినవి :** బొంబాయి రవ్వ - ఒక కప్పు, టొమాటో ముక్కలు - పావు కప్పు, క్యారట్ తరుగు-పావు కప్పు, ఉల్లిపా తరుగు-అరకప్పు, బఠాణీ-అరకప్పు (నానబెట్టుకోవాలి), పచ్చిమిర్చి-1, అల్లం తరుగు-కొద్దిగా, కరివేపాకు-ఒకరెబ్బ, కొత్తిమీర తరుగు -కొద్దిగా, జీడి పప్పు-గుప్పెడు (నేతిలో వేయించాలి), ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర-1 టీ స్పూన్ చొప్పున, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి -సరిపడా, నీళ్లు-3 కప్పులు.

**తయారీ విధానమిలా:** ముందుగా చిన్న సెగ మీద.. రవ్వను నేతిలో దోరగా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అనంతరం అదే కళాయిలో టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని.. తాలింపు సామాన్లు వేసుకుని ఆ వెనుకే ఉల్లిపాయ ముక్కలూ వేసి వేయించుకోవాలి. అనంతరం టొమాటో ముక్కలు, కార్యట్ తరుగు, ఆ తర్వాత బఠాణీలు వేసి మగ్గనివ్వాలి. కరివేపాకు వేసుకుని వేగిన తర్వాత పసుపు వేసుకుని మరోసారి గరిటెతో తిప్పాలి. క్యారట్ ముక్క 80 శాతం ఉడికిన తర్వాత నీళ్లు పోసుకుని.. ఎసరు మరగనివ్వాలి. అనంతరం రవ్వ వేసుకుంటూ ఉండలు కాకుండా గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గరపడే సమయంలో కొత్తిమీర తురుము, జీడిపప్పు, మిగిలిన నెయ్యి వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ❑

# మనసు విప్పి మాట్లాడండి..

**మనసు విప్పి మాట్లాడండి.. ఈ తరానికి ఓపిక తక్కువ. చాలామంది పెద్దవాళ్లు అనే మాటే ఇది. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఆలుమగలిద్దరూ పనిచేయక తప్పని పరిస్థితి.** ఆ ఒత్తిళ్లు, అసమానాలు ఇంటిడదాకా రావడం ఒకెత్తయితే. ఇద్దరి మధ్యా అన్యోన్యత తగ్గడం తో కారణం. కొనసాగిస్తే.. పిల్లలపైనా ప్రభావం పడదూ? అలా జరగొద్దంటే..

❖. ఎడతెరిపిలేని పనులతో ఒత్తిడి, ఆందోళన వేధిస్తున్నప్పుడు ఆత్మీయుల పలకరింపు చాలా బాగుంటుంది కదూ! పెదాలపై చిరునవ్వు పూయించడమే కాదు. మనసు భారాన్నీ తగ్గించేస్తుంది. ఆఫీసులో ఏమాత్రం విరామ దొరికినా భాగస్వామికి ఓ మెసేజ్ పెట్టండి. తిన్నావా అన్న ప్రశ్న. పోనీ ఒక స్మైలీ చిన్నదేకానీ. మనసుల్ని దగ్గర చేస్తుంది. ఎంతసేపూ నేనే పెట్టాలా అన్న పోటీ వద్దు. మీవంతుగా పెడుతూ వెళ్లండి. అటు నుంచీ పలకరింపు ప్రారంభమవుతుంది.

❖ శ్రీవారూ.. మీకు ఒక్క బాధ్యతే! దానికే తలనొప్పి వస్తోంటే.. ఇల్లు, పిల్లలు.. ఆఫీసు పనులనూ చూసుకుంటున్న ఇల్లాలి సంగతేంటి? చిన్న చిన్న పనులు అందుకోండి. తను ధరించిన దుస్తులు, వంట.. ఇలా ఏది బాగున్నా.. చిన్న మెచ్చుకోలు ఇవ్వండి. ఆ గుర్తింపు చాలరూ.. ఆమెకు మీపై ప్రేమ పొంగడానికి?

❖ ఇద్దరూ ఉద్యోగస్తులైతే వచ్చామా.. వేళకింత తిన్నామా అన్నదాంతోనే సరిపోతుంది. ఇక కబుర్లు చెప్పుకోవడానికి సమయమేది? ఇది కూడా దూరానికి కారణమే. రోజూ కలిసి భోజనం చేయడం.. వారంలో ఒకరోజు భాగస్వామికే అని పెట్టుకోవడం చేయండి. మరీఅత్యవసరం అయితే తప్ప నియమాలను విస్మరించొద్దు. అప్పుడు అన్యోన్యత పెరుగుతుంది.

❖ నేనే కష్టపడుతున్నా అనుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారి జీతం తక్కువనో సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయడమో చేస్తేనే ఇద్దరి మధ్యా దూరం తెలియకుండానే



పెరుగుతుంది. ఆందోళనతో ఉన్నప్పుడు సాయం చేయండి. నేనున్నా అంటూ భరోసా ఇవ్వండి. కోపంలో ఏమైనా అన్నా మీరూ తిరిగి అనాలనుకోవద్దు. ఆ క్షణం మౌనంగా ఉన్నా చాలు. తర్వాత వాళ్లే కారణం చెబుతారు. లేదంటే మీరే తెలుసుకొని తోచిన సలహాను ఇవ్వండి. ఇది వారికి మనో ధైర్యాన్నిస్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తనకంటూ ఒకరున్నారన్న ఆలోచన కొత్త శక్తినిస్తుంది. ఏ నిర్ణయమైనా ఉమ్మడిగా తీసుకుంటూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సాగండి చిన్న చిన్న అలకలే కానీ.. విభేదాలకు తావుండదు. ఇక అసహనాలు, కొట్లాటలకు ఆస్కారమేది? ❑

# మెడను మెరిపిద్దాం !

వాతావరణ కాలుష్యం, సరైన శ్రద్ధ చూపించకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలతో మెడ చుట్టూ నల్లగా మారుతుంది. దీనికి ఈ ఇంటి చిట్కాలు కొంతవరకూ పరిష్కారం చూపిస్తాయి.



మెడ చుట్టూ ఉండే చర్మాన్ని మెరిపించేందుకు బేకింగ్ సోడా వాడొచ్చు. ఇది స్కిన్ క్లెన్సర్‌గా పని చేస్తుంది. ఇందుకోసం మూడు చెంచాల బేకింగ్ సోడాలో కొన్ని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని మెడకు రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తే క్రమంగా సమస్య అదుపులోకి వస్తుంది.

◆ చర్మంలో పిహెచ్ స్థాయులు తక్కువగా ఉన్నా ఇలా నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు రెండు చెంచాల ఆపిల్ సిడార్ వెనిగర్‌కు కొన్ని నీళ్లు కలిపి మెడ చుట్టూ రాసుకోవాలి. ఆపై అరగంట ఆరనిచ్చి చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇది చర్మంపైనున్న మృతకణాలను, నలుపు ఛాయానూ దూరం చేసి సహజ కాంతిని తెచ్చిపెడుతుంది.

◆ పావుకప్పు బంగాళదుంప రసాన్ని సమస్య ఉన్న చోట రాసి ఆరనివ్వాలి. ఓ ఇరవై నిమిషాలు ఆగి గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఈ దుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అక్కడి నలుపు క్రమంగా పోతుంది. ❑

# ముత్యాల ముగ్గు



16 చుక్కలు
2 వరుసలు
ఇటు అటే వదిలి
2 వరకు

- సింధూషా
కె.ఆర్.ఆర్.హిల్స్
హైద్రాబాద్





11-6
మధ్య చుక్క

జాస్తి. భాగ్యలక్ష్మి
జయపురం
కృష్ణా జిల్లా



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com



# 92 ఏళ్ల రికార్డు బద్దలు..

## ఆసీస్‌తో రెండో టెస్టు విజయం సిరీస్ సమంచేసిన భారత్

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండోటెస్ట్‌లో టీమిండియా ఘనవి జయం సాధించింది. 79 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 12 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి సునాయాస విజయాన్ని అందుకుంది. ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మ్యాచ్ సరికొత్తరికార్డును నమోదుచేసింది. టెస్ట్‌క్రికెట్ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ఫలితం తేలిన మ్యాచ్‌గా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండోటెస్ట్‌లోనిలిచింది. 107 ఓవర్లలోనే ఈమ్యాచ్ ఫలితం తేలింది. అతి తక్కువ బంతులు బౌలింగ్‌చేసిన టెస్ట్‌మ్యాచ్‌గా చరిత్రకెకినకంది. ఈక్రమంలో 92 ఏళ్లరికార్డును ఈమ్యాచ్‌బ్రేక్‌చేసింది. 1932 మెల్‌బోర్న్ వేదికగా ఆసీస్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్ 656 బంతుల్లోనేముగిసింది.

ఇప్పటివరకూ అదే రికార్డుగా ఉంటే తాజాగా భారత్ వర్సెస్ ప్రొటీస్ మ్యాచ్ ఆరికార్డుబ్రేక్‌చేసింది. మ్యాచ్ ఫలితం 642 బంతుల్లోనే తేలింది. 1935లోఓ వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్‌బ్రిడ్జ్‌టౌన్‌లో 672 పరుగులతో మ్యాచ్ నడిచింది. 1888లో మాంచెస్టర్‌లోజరిగిన ఇంగ్లండ్‌వర్సెస్ ఆసీస్ మానయచ్ 788 బంతుల్లో ఫలితం తేలింది. 1888లోనే లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ 792 బంతుల్లో ఫలితం తేలింది.

ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మానయచ్‌లో టాస్ గెలిచి ముందు బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 23.2 ఓవర్లలో 55పరుగులకే కుప్పలకూలింది. మహనమద్‌సిరాజ్ ఆరువికెట్లు తీసాడు. జస్‌ప్రీత్‌బుమ్రా రెండు, ముకేష్‌కుమార్ రెండు చొప్పున వికెట్లు తీసారు. ఆతర్వాత టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులకు కుప్పకూలింది. ఒదశలో 153/4తో పటిష్టంగా కనిపించిన టీమిండియా ఆ తర్వాత 11 బంతుల వనయవధిలో ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరువికెట్లు నష్టపోయింది. భారత బ్యాటర్లలో విరాట్‌కోహ్లీ 59 బంతుల్లో ఆరుఫోర్లు సిక్స్‌తో 46, శుభ్‌మన్‌గిల్ 55 బంతుల్లో ఐదుఫోర్లతో 36, రోహిత్‌శర్మ 50 బంతుల్లో ఏడుఫోర్లతో 39 పరుగులుచేసి రాణించారు. సఫారీ బౌలర్లలో రబాడా 38 పరుగులిచ్చి మూడు, లుంగి ఎంగిడి 30 పరుగులిచ్చి మూడు, సంద్రే బర్గర్ 42 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించారు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లతో 36.5 ఓవర్లలో 176 పరుగులకు కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా 61 పరుగులిచ్చి ఆరువికెట్లుతో సఫారీ పతనం శాసించాడు. ఎయిడెన్ మార్‌క్రమ్ 103 బంతుల్లో 17 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 106 పరుగులుచేసాడు. మిగిలిన వారంతా దారుణంగా విఫలం అయ్యారు. భారత బౌలర్లలో బుమ్రాకు తోడుగా ముకేష్‌కుమార్ రెండు వికెట్లు తీస్తే సిరాజ్, ప్రసిద్‌కృష్ణ తలోవికెట్‌తీసారు. 98 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన దక్షిణాఫ్రికా మార్క్‌రమ్ సెంచరీతో 78 పరుగులుమాత్రమే అదనంగాచేసింది. దాంతో టీమిండియా ముందు 79 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదయింది. పూర్తిగా పేస్‌కు అనుకూలించేపిచ్‌ను రెడీచేసి దక్షిణాఫ్రికా మూల్యం చెల్లించుకుంది.



# టి20 ప్రపంచకప్‌లో మరోసారి ఉత్కంఠగా దాయాదుల పోరు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరో ఆరునెలల్లో ప్రారంభం అవుతోంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ పొట్టికప్‌లో దాదాపు 20 జట్లు తలపడేందుకు సిద్ధం అవుతున్నాయి. అయితే అందరి దృష్టిమరోసారి దాయాదులపోరుపై ఉండటం సహజమే. ఇంకా అధికారికంగా షెడ్యూలు ఖరారుకాలేదు. కానీ క్రికెట్‌వర్గాల ప్రకారం భారత్ పాకిస్థాన్ జట్లమధ్య జూన్ తొమ్మిది మ్యాచ్‌జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. గ్రూప్‌స్టేజ్‌లో టీమిండియా మ్యాచ్‌లు జూన్‌ఐదున ప్రారంభం అవుతాయి. మిగతా నాలుగు జట్లతో యుఎస్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఒకవేళ టీమిండియా సూపర్8 దశకు చేరుకున్నాక. జూన్ 20నుంచి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఈ స్టేజ్‌లోమాత్రం టీమిండియా మ్యాచ్‌లు వెస్టిండీస్‌లోనే జరుగుతాయని సమాచారం. జూన్ 29న ఫైనల్‌మ్యాచ్ బార్బడోస్ వేదికగాజరగనుందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. పొట్టికప్‌లో రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీకూడా ఆడతారనే ఊహాగానాలు వస్తున్నాయి. కానీ సుమారు సంవత్సరంనుంచి వీరిదనదరూ టి20ల్లో పాల్గొనలేదు. ఐపిఎల్‌లోప్రదర్శన ఆధారంగా టీమిండియా ఎంపిక ఉంటుందని బిసిసిఐ వర్గాలు చెప్పాయి. ఐర్లాండ్‌తోన్యూయార్క్‌వేదికగా జూన్ ఐదున పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే జూఐన్‌తొమినమదిన, యుఎస్‌ఎతో న్యూయార్క్‌వేదికగా జూన్12న, కెనడాతో ఫ్లోరిడా వేదికగా జూన్15న మ్యాచ్‌లు జరుగుతాయని అంచనాలు జోరుగా ఉన్నాయి.

# మరోసారి రూల్స్‌మార్చిన ఐసిసి

**దుబాయి:** క్రికెట్‌ను ఎప్పటికప్పుడు మరింత ఆసక్తిగా మార్చేందుకు ఐసిసి నిబంధనలను తరచూ సమీక్షిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ జట్లకు సమాన అవకాశాలు ఉండేలా అవసరమైతే రూల్స్ మారుస్తోంది. ఇపుడు మరోసారి అలాంటిరూల్ తెచినచంది. ఇప్పటికే అమలులోకి వచ్చినట్లు చెపుతున్న ఆరూల్‌ప్రకారం ఫీల్డింగ్ జట్టు స్టంపింగ్‌కోసం అప్పీలుచేసినపుడు స్టంప్‌ఔట్‌కోసం మాత్రమే చెక్‌చేసానతరు. గతంలో స్టంపౌట్‌కోసం ఫీల్‌నడ అంపైర్ థర్‌నడ అంపైర్‌కు రిఫర్‌చేసినపుడు స్టంపింగ్‌తోపాటు క్యాచ్‌నూ చెక్‌చేసి ఫలితంఇస్తారు. ఇలాచేయడం వల్ల డిఆర్‌ఎస్‌ను తీసుకోకుండా ఫీల్డింగ్‌జట్టు లబ్ధిపొందుతుందనే విమర్శలు వచానచయి. అందుకే ఐసిసి ఇపుడు కొత్తనిబంధనను తెచ్చింది. ఒకవేళ క్యాచ్‌మీతద ఏదైనా అనుమానం ఉంటే డిఆర్‌ఎస్ తీసుకోవాల్సి ఉంటుంది. కంకషన్ నిబందనలో కూడా మార్పులు తెచ్చింది. ఏ ఆటగాడి ప్లేస్‌లో అయినా కంకషన్ ప్లేయర్‌వసేనత నేరుగా బౌలింగ్ లేదా బ్యాటింగ్‌చేసే ఛాన్స్ ఉంది. ఇకపై కంకషన్‌కు గురయిన ఆటగాడు మ్యాచ్‌లో బౌలింగ్‌నుంచి నిషేధానికి గురైతే సబ్‌స్టిటూనయట్‌గా వచ్చే వ్యక్తికి బౌలింగ్‌చేసే ఛాన్స్ ఉండదు. ఇక ఫుట్‌బాల్‌నోబాల్‌ను థర్డ్ అంపైర్ ఇస్తున్నాడు. ఇకనుంచి దానితోపాటు అన్నిరకాల ఫుట్‌కు సంబంధించిన నోబాల్స్‌ను థర్డ్ అంపైర్‌చెక్‌చేసి ఇవ్వాలి. రిటర్న్‌క్రీజ్‌ను టచ్‌చేసి బౌలింగ్‌చేసినా దానిని నోబాల్‌గాప్రకటించాలి. మైదానంలో గాయపడిన ఆటగాడికి వెంటనే వైద్యసాయం అందిస్తారు. అయితే ఇకనుంచి టైమ్ లిమిట్ ఉంటుంది. వైద్యసాయమంకోసం నాలుగునిమిషాలవరకూ సమయం కేటాయిస్తూ ఐసిసి నిర్ణయం తీసుకుంది.



## ఈ విజయంలో పేసర్లదే క్రెడిట్: రోహిత్

**కేప్‌టౌన్:** రెండుటెస్ట్‌సిరీస్‌లను సమం చేయడంలో పేసర్లదేఆ క్రెడిట్ అని కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. రెండో టెస్ట్‌మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమంచేసిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌ల అసాధారణ తీరుతో విజయం సాధించామని ఈ విజయం గొప్ప అనుభూతినిచ్చిందని, సెంచూరియన్ టెస్ట్ ఓటమి అనంతరం తప్పిదాలనుంచి మేం పాఠాలు నేర్చుకున్నామని, ఈమ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనచేసామన్నాడు. పిచ్ బ్యాటింగ్‌కుప్రతికూలంగా ఉన్నా సరేన ప్రదేశంలో బంతులు వేయడం చాలాముఖ్యమని, మాప్రణాళికలకు తగ్గట్లు మాబౌలర్లు మంచి ఫలితం అందించారని, బ్యాటింగ్‌లోకూడా మంచి ప్రదర్శనచేసామన్నారు. 100 పరుగుల ఆధిక్యం సాధించాలన్న లక్ష్యంతోనే బ్యాటింగ్‌చేసామని, ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరు వికెట్లు కోల్పోవడం మాత్రం ఆమోదయోగ్యం కాదని అయితే ఈమ్యాచ్ త్వరగా ముగుస్తున్నదనికూడా మాకు ముందే తెలుసునన్నాడు. సిరాజ్ అసాధారణ తీరుచూపించాడని, అరుదుగా మాత్రమే ఇలాంటిప్రదర్శనలు ఉంటాయమని ఈగెలుపు క్రెడిట్ బుమ్రా, సిరాజ్, ముకేష్; ప్రసిద్‌కృష్ణలదేనని అన్నాడు.

# తొలి ఇన్నింగ్స్ చావుదెబ్బతీసింది

## సౌతాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గార్



**కేప్‌టౌన్:** తన కెరీర్‌లో చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడిన కెప్టెన్ డీన్ ఎల్గార్ మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తొలి ఇన్నింగ్స్‌లో చావుదెబ్బ తినడం మా విజయావకాశాలను దెబ్బతీసిందని మార్‌క్రమ్ చిరస్మరణీయ శతకంతో తిరిగి మమ్మల్ని మ్యాచ్‌లోకి తెచ్చాడన్నాడు. భారత పేసర్లు పరిస్థితులు సద్వినియోగంచేసుకుని అద్భుతంగా బౌలింగ్‌చేసారు. ఈ ఓటమిని జీర్ణించుకోవడం కాస్త కఠినమే. 2-0 తేడాతో సిరీస్‌ను గెలిచుంటే బాగుండేది. అయినా పర్లేదని గెలుపుకోసం మా వంతుపోరాటం చేసామన్నాడు.

మా కుర్రాళ్లప్రదర్శనపట్ల గర్వంగా ఉందని సిరీస్ ఆద్యంతం పేసర్లు బౌలింగ్‌చేసిన తీరు ఈమ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో మార్‌క్రమ్ బ్యాటింగ్ చేసిన తీరు అతత్యద్భుతమని అన్నాడు. ఈ పిచ్‌పై ఫలితం అందరి ఊహలకు విరుద్ధంగా వచినచందని, దురదృష్టవశాత్తూమేమే బాధితులమయ్యామని ఈ ఫలితం ఒగుణపాఠం లాంటిది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకోవడంపై స్పందిస్తూ రోహిత్‌శర్మ సైతం అదేపనిచేసేవాడన్నాడు. అంతిమంగా చూస్తే తొలిరోజు తొలిసెషనే మాకొంపముంచిందని ఎల్గర్ అన్నాడు.

# తొమ్మిది వికెట్ల తేడాతో అఫ్ఘాన్ ఓటమి

## జోహాన్స్‌బర్గ్‌లో చెలరేగిని అండర్19 టీమిండియా

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలోజరుగుతున్న అండర్19 ముక్కోణపు సిరీస్‌లో యువభారత జట్టు చెలరేగిపోయింది. ఈసిరీస్‌లో ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా జట్లను మట్టికరిపించిన భారత్ తాజాగా ఆఫ్ఘనిస్తాన్‌ను మరోసారి చిత్తుచేసింది. ఈరోజుజరిగిన మ్యాచ్‌లో భారత అండర్19 జట్టు ఆఫ్ఘనిస్తాన్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘన్ నమన్ తివారీ 7-1-11-4 ప్రియాన్షుమోలియా 5-0-15-2, ఆరాధ్యశుక్లా 6-120-2, ధనుశ్‌గౌడ 8-2-23-2 ధాటికి 33 ఓవర్లలో 88 పరుగులకే చాపచుట్టేసింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో ముగ్గురుడకౌట్లు కాగా నసీర్‌హస్సన్31, సోహిల్‌ఖాన్ 21, రహీముల్లాజుర్మతై 11మాత్రమే రెండంకెల స్కోర్లుచేసారు. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనకు దిగినభారత్ ఆదర్శ్‌సింగ్ 52 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అర్ధసెంచరీతోరాణించాడు. 12.1 ఓవర్ల లోనే వికెట్ కోల్పోయి టీమిండియా విజయాన్ని సాధించింది. మహాజన్ 12 పరుగులకు ఔట్‌కాగా ముషీర్‌ఖాన్ 14 పరుగులతో అజేయంగా నిలిచాడు. అల్లాఘున్సర్‌కు మహాజన్ వికెట్‌లభించింది. ఈ సిరీస్‌లో జనవరి ఆరోతేదీ జరిగే తదుపరిమ్యాచ్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. 8వ తేదీ దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, జనవరి 10న ఫైనల్ మ్యాచ్‌లు ఆడతాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 4:** దలాల్ స్ట్రీట్ మళ్లీ లాభాలతో కళకళలాడింది. గత రెండు సెషన్లలో వరుస నష్టాల నుంచి తేరుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయంగా ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీల అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. చివరికి సెన్సెక్స్ 490.07 పాయింట్లు లాభంతో 71,847.57 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 141.26 పాయింట్లు పెరిగి 21,658.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.22 వద్ద నిలిచింది. రంగాల వారీగా రియాల్టీ సూచి అత్యధికంగా



6.6శాతం మేర పెరిగింది. విద్యుత్ రంగ సూచి 2 శాతం పెరిగింది. బ్యాంకు, కేపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, చమురు, గ్యాస్ రంగ సూచీలు 0.5-1 శాతం మేర పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, ఒఎన్‌జిసి, టాటా కన్స్యూమర్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. భారత్ పెట్రోలియం, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్, హీరోమోటార్స్ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.

# ఇపిఎఫ్‌ఒ గడువు పొడిగింపు

**ముంబై, జనవరి 4:** అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ల ధ్రువీకరణకోసం ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) గడువును మరోసారి పొడిగించింది. పెన్షన్ కోసం ఉద్యోగులు సమర్పించిన లక్షలాది దరఖాస్తులు యాజమాన్యాల దగ్గర పెండింగ్ ఉండడంతో గడువు పొడిగించే ప్రతిపాదనను ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఆమోదించింది. అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ లేదా జాయింట్ ఆప్షన్ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి ఇపిఎఫ్ఒ గతంలో ఆన్‌లైన్ సదుపాయాన్ని



అందుబాటులోకి తెచ్చింది. 2022 నవంబర్ 4 నాటి సుప్రీం కోర్టు ఆర్డర్‌కు అనుగుణంగా అర్హులైన పెన్షనర్లు/ సభ్యుల కోసం 2023 ఫిబ్రవరి 26న ఈ సదుపాయాన్ని ప్రారంభించింది. 2023 మే 3 వరకు మాత్రమే ఇది అందుబాటులోఉండగా ఉద్యోగుల అభ్యర్థన మేరకు గడువును మరో నాలుగు నెలలు అంటే 2023 జూన్ 26 వరకు పొడిగించింది. ఆ తర్వాత 2023 జులై 11 వరకు 15 రోజుల అవకాశం ఇచ్చింది. 2023 జులై 11 నాటికి ఆప్షన్/జాయింట్ ఆప్షన్ల ధ్రువీకరణ కోసం పెన్షనర్ల నుంచి 17.49 లక్షల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారు పెన్షనర్ల వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి వ్యవధిని పొడిగించాలని ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి అభ్యర్థనలు రావడంతో యజమానులకు వేతన వివరాలను ఆన్‌లైన్‌లో ఆ తర్వాత కూడా ఆప్షన్ ధ్రువీకరణ కోసం 3.6 లక్షల కంటే ఎక్కువ దరఖాస్తులు ప్రాసెసింగ్ కోసం యజమాన్యాల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో ఈ మిగిలిన దరఖాస్తులను ప్రాసెస్ చేయడం కోసం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ మరోసారి సమయాన్ని పొడిగించే ప్రతిపాదనను ఆమోదించింది. 2024 మే 31లోపు యాజమాన్యాలు తమ ఉద్యోగుల వేతన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

# వాణిజ్యం

## సౌదీలో భారీగా బంగారం నిల్వలు..

**రియాద్, జనవరి 4:** ఇప్పటి వరకు క్రూడాయిల్ నిక్షేపాలతో ప్రపంచాన్ని శాసిస్తూ ధనిక దేశంగా మారింది సౌదీ అరేబియా. అయితే ఇప్పుడు ఆ దేశానికి భారీ ఆదాయాన్ని అందించే గోల్డ్ నిక్షేపాలు ఇటీవల బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే, సౌదీఅరేబియా ఇటీవల భారీగా బంగారు వనరులను కనుగొన్నట్లు ప్రకటించింది. దీంతో సౌదీ అరేబియా ముడి చమురు నిల్వలకు అదనపు బలంచేకూరింది. సౌదీలోని మక్కా ప్రాంతంలోని అల్ ఖుర్మా గవర్నరేట్‌లో ప్రస్తుతం ఉన్న మన్సూరా మస్సరా బంగారు గనికి దక్షిణంగా



100 కి.మీ విస్తీర్ణంలో నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ఇదే విషయాన్ని సౌదీ అరేబియా మైనింగ్ కంపెనీ ధృవీకరించింది. 2022లో స్థాపించబడిన కంపెనీ మంచి ఫలితాలను సూచిస్తోంది. డ్రిల్ ఫలితాలు మన్సూరా నిక్షేపానికి భౌగోళిక సారూప్యతలను ప్రదర్శించాయి. వివిధ సైట్‌ల నుంచి నమూనాను పరిశీలించగా, ఒక చోట టన్నుకు 10.4 గ్రాముల బంగారం, మరొక చోట 20.6 గ్రాముల హై గ్రేడ్ గోల్డ్ నిక్షేపాలను డ్రిల్లింగ్ ప్రక్రియలో గుర్తించబడ్డాయి. తాజా అన్వేషణలు ఫలవంతం కావడంతో మాడెన్‌సంస్థ 2024లో మన్సూరా చుట్టూ డ్రిల్లింగ్ కార్యకలాపాలను తీవ్రతరం చేయాలని చూస్తోంది. 2023 చివరి నాటికి మన్సూరా బంగారు గని సుమారు 7 మిలియన్ ఔన్సుల బంగారు ఖనిజాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. ఇది సంవత్సరానికి 2,50,000 ఔన్సుల బంగారాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. కంపెనీ 2022లో 11,982.84 ఔన్సుల బంగారం ఉత్పత్తి చేసింది. ప్రస్తుతం కనుగొన్న కొత్త గోల్డ్ నిక్షేపాలు ప్రపంచంలోని తదుపరి గోల్డ్ రష్‌కు కేంద్ర బిందువుగా మారుతుందని మాడెన్ సిఇఒ రాబర్ట్ విల్ పేర్కొన్నారు.

# ఇంధన ఛార్జీలను తొలగించిన ఇండిగో


**ముంబై, జనవరి 4:** విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల నుంచి టిక్కెట్లపై వసూలు చేసే ఇంధన ఛార్జీలను తొలగించినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇది తక్షణం జనవరి 4 నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలు పెరిగిన నేపథ్యంలో అక్టోబర్ 2023లో ఇంధన ఛార్జీలను విధించింది.



అయితే ఇటీవల ప్రభుత్వం ఎటిఎఫ్ ధరలను తగ్గించడంతో 'ఇంధన ఛార్జీ'ని తొలగించినట్లు తెలిపింది. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఇండిగో అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నటువంటి విమానయాన సంస్థ నిర్వహణ వ్యయంలో 40శాతం వరకు ఉండే ఎటిఎఫ్ ధరలు పెరగడంతో నిర్వహణ మరింత భారం అవడంతో ఇంధన ఛార్జీలను తీసుకొచ్చింది. అయితే ఇంధన ధరలను ప్రభుత్వం తగ్గించడం వల్ల ఎయిర్‌లైన్స్‌కు ఉపశమనం లభించినట్లయింది.

# పెట్రోడీజిల్‌పై ఆయిల్ కంపెనీలకు లాభాలు : ఖర్గే

**న్యూఢిల్లీ, జనవరి 4:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పట్లో తగ్గించేది లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం విదితమే. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ దోపిడీపై మాత్రం నియంత్రణ లేదని దుయ్యబట్టారు. కొంతకాలంగా ముడిచమురు ధరలు తగ్గినట్లు వచ్చిన వార్తా కథనాన్ని ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యం 'ఎక్స్'లో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నాయి. కానీ, కేంద్ర ప్రభుత్వ దోపిడీ మాత్రం ఆగడంలేదు. ధరలుతగ్గించే విషయంపై ఆయిల్ కంపెనీలతో చర్చలు జరపలేదని కేంద్రమంత్రులే చెబుతున్నారు. ఆయిల్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.8 నుంచి రూ.10, డీజిల్‌పై రూ.3 నుంచి రూ.4లాభం పొందుతున్నాయి' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. 19 నెలల్లో క్రూడాయిల్ ధర 39 శాతం తగ్గిందని కూడా కొన్ని కథనాలు వెలువడ్డాయి.



ఇదిలా ఉండగా, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని, చమురు ధరల్లో స్థిరత్వం వచ్చే వరకూ ధరల తగ్గింపు అవకాశం లేదని కేంద్రపెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తేల్చిచెప్పిన విషయంవిదితమే. ఈ విషయంపై దేశీయఆయిల్ మార్కెటింగ్ సంస్థలతో ఎటువంటి చర్చలు జరగలేదని చెప్పిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈవిధంగా స్పందించారు.

# 'జిరాక్స్' నుంచి 3వేల మంది ఔట్!

**ముంబై, జనవరి 4:** సంవత్సరం మారినా టెక్ ఉద్యోగుల ఆందోళనలు మాత్రం తగ్గడం లేదు. రోజులు గడిచే కొద్దీ మరిన్న కంపెనీలు తమ ఉద్యోగులను తగ్గించే పనిని ముమ్మరం చేస్తున్నాయి. దీంతో 2024లో టెక్ లేఆఫ్స్ మళ్లీ మొదలయ్యాయి. ప్రపంచ దిగ్గజమైన డిజిటల్ ప్రింటింగ్ అండ్ డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీస్ సంస్థ జిరాక్స్ తాజాగా ఉద్యోగుల లేఆఫ్స్ గురించి కీలక ప్రకటన చేసింది. ఈ యేడాది దాదాపు 15శాతం అంటే 3వేల మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. కొత్త సంస్థాగత నిర్మాణం, ఆపరేటింగ్ మోడల్‌ను పరిచయం చేసే ప్రణాళికలో భాగంగా తాజా తొలగింపులు వస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త ఎగ్జిక్యూటివ్ నాయకత్వ జాబితాను కూడా కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి గత యేడాది చివరి నాటికి కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 20,500 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ప్రకటించిన ఉద్యోగుల తొలగింపులు ఈ త్రైమాసికంలో పూర్తిచేయాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ చేసిన తాజా ప్రకటనతో షేర్ ధర 12 శాతానికిపైగా పడిపోయాయి. ప్రపంచ వ్యాపార సేవలలో సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఐటి, ఇతర డిజిటల్ సేవలపై కంపెనీ దృష్టిని పెంచడం వంటివి ఉన్నాయి. జిరాక్స్ రీఇన్వెన్షన్ పరిణామం కంపెనీలోని మానవ వనరులను మూడు కీలక రంగాల్లో సమలేఖనం చేస్తుందని సిఇఒ స్టీవెన్ బాండ్రోక్జాక్ పేర్కొన్నారు. కంపెనీ ప్రాధాన్యత తమ ప్రింటింగ్ వ్యాపారాన్ని మెరుగుపరిచి స్థిరీకరించడంతో పాటు, కొత్త గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఏర్పాటు ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం అని పేర్కొన్నారు.

# మస్క్ కొనుగోలు తర్వాత 'ఎక్స్' విలువ 71% పతనం!

**వాషింగ్టన్, జనవరి 4:** సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్' విలువ గణనీయంగా పడిపోయినట్లు ప్రముఖ పెట్టుబడుల సంస్థ నివేదిక వెల్లడించింది. యూజర్ల సంఖ్య తగ్గడం, వాణిజ్య ప్రకటనల ఆదాయంలో కుంగుబాటు, కంటెంట్‌పై ఆందోళనలు వ్యక్తమవడం వంటివి దీనికి కారణమని పేర్కొంది. 'ఎక్స్'ను బిలియనీర్ ఎలాన్ మస్క్ 2022 అక్టోబర్‌లో 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. ఈ మొత్తంతో పోలిస్తే కంపెనీ విలువ 2023 డిసెంబరు 30 నాటికి 12.5 బిలియన్ డాలర్లకు పతనమైనట్లు కూడా వెల్లడించింది. అంటే 71.5 శాతం కంపెనీ విలువ ఆవిరైంది. మస్క్ దాన్ని సొంతం చేసుకున్న కొన్ని నెలల్లోనే యూజర్ల సంఖ్య 15శాతం తగ్గినట్లు తెలిపింది. ట్విట్టర్ పేరును 'ఎక్స్'గా మార్చడం సహా మస్క్ హయాంలో ఈ సామాజిక మాధ్యమంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 50శాతం మంది ఉద్యోగులను తొలగించారు. కంటెంట్ నియంత్రణ విషయంలో ఉదార విధానాలను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో తప్పుడు సమాచారం 'ఎక్స్'లో ఎక్కువవుతోందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇతర దిగ్గజ సామాజిక మాధ్యమాలతో పోలిస్తే ఎక్స్‌లోనే తప్పుడు సమాచారం అధికమని గత సెప్టెంబర్‌లో ఐరోపా సమాఖ్య హెచ్చరించింది. ఎక్స్‌లో వచ్చిన మార్పులు, సమాచార నియంత్రణా విధానాలను నిరసిస్తూ పలు సంస్థలు వాణిజ్య ప్రకటనలను నిలిపివేశాయి. యూదు వ్యతిరేక పోస్టులకు మస్క్ మద్దతు తెలపడాన్ని ఆక్షేపిస్తూ డిస్నీ, ఆపిల్, కోకా కోలా వంటి సంస్థలు దూరమయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.